www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru

ఒంగోలు

7నుంచి టీచర్ల సర్వీసు క్రమబద్ధీకరణ

ఒంగోలు (విద్య), మే 4 : జిల్లాలో ఉపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధీకరణ ప్రక్రియ ఈనెల 7 నుంచి 10వతేదీ వరకూ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి వారి సేవా పుస్తకాలను పరిశీలించేందుకు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో ఒక హెచ్‌ఎం, ఒక స్కూల్ అసిస్టెంట్, డీఈవో కార్యాలయ సిబ్బంది ఒకరు ఉంటారు. డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఎంపికై ఇప్పటి వరకూ సర్వీసు రెగ్యులరైజేషన్ కాని వారి కోసం ఈప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఇంటెలిజెన్సీ విభాగం నుంచి నివేదికలు వచ్చిన వారి సర్వీసును మాత్రమే రెగ్యులర్ చేస్తారు. ఈనేపథ్యంలో టీచర్ల సర్వీసు రిజిస్టర్లను సంబంధిత ఉప విద్యాధికారులు, ఎంఈవోలు, హైస్కూల్ హెచ్‌ఎంలు పరిశీలనకు ఒంగోలుకు తీసుకురావాలని డీఈవో సుభద్ర ఆదేశించారు.



పోరెత్తిన ప్రజాగళం

దర్శిలో బాబు సభ సూపర్ సక్సెస్

ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్శిలో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్న ప్రజాగళం ప్రచార సభ సూపర్ సక్సెస్ అయ్యింది. నియోజకవర్గం నలుమూలల నుంచి శ్రేణులు వేలాది మంది ఉత్సాహంగా తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళలు, చిన్నారులు, వృద్ధులు అధికసంఖ్యలో స్వచ్ఛందంగా సభకు హాజరయ్యారు. దీంతో కేడర్‌లో ఉత్సాహం ఉప్పొంగింది. అధినేత చంద్రబాబు ప్రసంగాన్ని ఆసక్తిగా వినడంతోపాటు విక్టరీ చూపుతూ కేరింతలు కొట్టారు. ఆయన వైసీపీ పాలకులను విమర్శించినప్పుడు, సీఎం జగన్ అవినీతి అక్రమాల గురించి ప్రస్తావించినప్పుడు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది. బాబు ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ అవునా? కాదా? అంటూ ప్రజల నుంచే సమాధానాలు రాబట్టారు. టీడీపీ సభ విజయవంతం కావడంతో ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని శ్రేణులు భావిస్తున్నాయి.



దర్శి సభకు హాజరైన అశేష జనం

దర్శి సభలో మాట్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు



ప్రజలకు అభివాదం చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు, పక్కన ఎంపీ అభ్యర్థి మాగుంట, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ లక్ష్మి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

మన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి నిజాయితీకి మారుపేరు. వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒక స్మగ్లర్. వీరిలో ఎవరు కావాలో మీరే నిర్ణయించుకోండి. దర్శి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తండ్రి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆమె బాబాయి గొట్టిపాటి రవి సమర్థవంతమైన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో పురిటి నొప్పులతో ఉన్న మహిళకు శస్త్ర చికిత్స చేసి తల్లీబిడ్డను కాపాడిన లక్ష్మి నిజమైన హీరో. ఆమెను గెలిపించండి.

జగన్ ఐదేళ్ల పరదాలు కట్టుకొని తిరిగాడు. చెట్లు నరికాడు. ఎన్నికల ముందు ప్రజల దగ్గరకు వచ్చి మళ్లీ తలపై చేయి వేసి, బుగ్గలు నిమిరి ఇంకోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. ప్రజలు ఆ మాయలో పడొద్దు.

టీడీపీ అధికారంలోకి వస్తే ప్రస్తుతం నిలిచిపోయిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ శిక్షణ, పరిశోధన కేంద్రం నిర్మాణం పూర్తి చేస్తాం. దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. మొగిలిగుండాల రిజర్వాయర్‌ను నిర్మిస్తాం.

సూపర్ సిక్స్ పథకాలతోపాటు అద్భుతమైన మేనిఫెస్టోను తెచ్చాం. మన మేనిఫెస్టో ప్రజల్లో విపరీతమైన ఆదరణ పొంది గలగలలాడుతుంటే.. జగన్ మేనిఫెస్టో వెలవెలబోతోంది. వృద్ధుల పింఛన్‌ను రూ.200 నుంచి రూ.2 వేలకు పెంచింది ఎవరనే విషయాన్ని ప్రజలకు వివరించి సైకోకు గూబ తగిలేటట్టు సమాధానం చెప్పండి.

- దర్శి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

- పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కరువు
- పీవోలు, ఏపీవోలు ఇక్కట్లు
- అధికారులపై కలెక్టర్ ఆగ్రహం
- ఒంగోలులో మూడు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్

ఒంగోలు (కలెక్టరేట్), మే 4 : జిల్లావ్యాప్తంగా శనివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తొలిరోజు ఎన్నికల విధులకు నియమితులైన పీవోలు, ఏపీవోలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఆది, సోమవారాల్లో ఇతర పోలింగ్ అధికారుల (ఓపీవోల)కు ఓటింగ్ జరుగుతుంది. మరోవైపు 80 ఏళ్లపైబడిన వృద్ధులు, 40శాతానికిపైన వైకల్యం ఉన్న దివ్యాంగులకు హోం ఓటింగ్ కొనసాగుతోంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం సంతనూతలపాడుకు సంబంధించిన ఫెసిలిటేషన్ సెంటర్ (పోలింగ్ కేంద్రం)ను చీమకుర్తిలో, మిగిలిన ఏడు అసెంబ్లీ స్థానాలకు ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేశారు.

ఆలస్యంగా ప్రారంభమైన ఓటింగ్

జిల్లావ్యాప్తంగా శనివారం ఉదయం 7గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ ప్రక్రియ కొన్ని ప్రాంతాల్లో 9గంటలకు మొదలైంది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో 10 గంటల తర్వాత ప్రారంభమైంది. ఓటింగ్‌కు అవసరమైన బ్యాలెట్ పత్రాల పంపిణీలో జాప్యం కారణంగా ఈపరిస్థితి ఏర్పడింది. ఉదయం 11 గంటల ప్రాంతంలో నగరంలోని డీఆర్‌ఆర్‌ఎం హైస్కూల్‌లో జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. అక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడాన్ని గుర్తించిన ఆయన సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్వో సుబ్బారెడ్డి, మునిసిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు తదితరులు ఉన్నారు.

కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కరువు

ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్లు వేసేందుకు వచ్చే ఉద్యోగులకు కనీస సౌకర్యాలు కల్పించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నా మంచినీటితోపాటు, ఉద్యోగులకు నీడ కోసం కనీసం టెంట్లు కూడా వేయలేదు. దీంతో ఉదయం 7 గంటలకు కేంద్రాలకు చేరుకున్న పీవోలు, ఏపీవోలు ఇబ్బంది పడ్డారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

దర్శి, మే 4 : దర్శి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని టీడీపీ అధినేత చంద్రబాబు భరోసా ఇచ్చారు. దర్శిలో శనివారం మధ్యాహ్నం జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నిలిచిపోయిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ శిక్షణ పరిశోధన కేంద్రం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. జాబు రావాలంటే బాబు రావాలి.. గంజాయి వద్దు జాబు ముద్దు అని ప్రజల చేతనే చెప్పించారు. గోదావరి నీళ్లను నాగార్జునసాగర్‌లో కలిపి సాగు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. తాళ్లూరులో మొగిలిగుండాల రిజర్వాయర్‌కు టీడీపీ హయాంలో శంకుస్థాపన చేసినప్పటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రిజర్వాయర్ నిర్మాణం చేస్తామన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేసి హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు దర్శి ప్రాంత ప్రజలు సులభంగా వెళ్లేలా రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ముసి నదిపై పెదఉయ్యాలవాడ వద్ద బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. చందవరం వద్ద ఓవర్ బ్రిడ్జికి అప్రోచ్‌రోడ్డు లేకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాము అధికారంలోకి రాగానే అప్రోచ్‌రోడ్డు వేస్తామన్నారు. దర్శికి మహర్దశ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.



- వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు
- మండుటెండలోనూ కిక్కిరిసిన పట్టణ వీధులు
- ఉత్సాహంతో కేరింతలు కొట్టిన యువత
- దర్శిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా
- రాలిపోతున్న నవరత్నాలు
- జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు
- టీడీపీ అధినేత చంద్రబాబు

కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఒంగోలుకు మంచి ఎంపీ, బ్రాండ్ అంబాసిడర్, అజాతశత్రువు, నిజాయితీకి మారుపేరైన మాగుంట శ్రీనివాసరెడ్డి కావాలా, ఎర్రచందనం స్మగ్లర్ వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కావాలా అని ప్రశ్నించారు. సుదీర్ఘ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వైద్య వృత్తిలోనే కాక ప్రజా జీవితంలో కూడా హీరోగా సేవలందిస్తారని చెప్పారు. గొట్టిపాటి లక్ష్మి తండ్రి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేశారని, ఆమె బాబాయి గొట్టిపాటి రవి సమర్థవంత నాయకుడిగా కొనసాగుతున్నారని చెప్పారు. ఎన్నికల క్యాంపెయిన్‌లో ఉండి కూడా గర్భిణీ పురిటినొప్పులతో ఉన్న సమాచారం తెలియడంతో ఆపరేషన్ చేసి తల్లీబిడ్డను కాపాడిన గొట్టిపాటి లక్ష్మి సమర్థవంతమైన డాక్టరే కాక ప్రజా నాయకురాలని ప్రశంసించారు.

తెలుగు జాతిని నెంబర్-1గా ఉంచాలన్నదే మా సంకల్పం

జనసేనాని పవన్‌కల్యాణ్ ఒక పవర్‌స్టార్, ప్రజా జీవితంలో నిజమైన హీరో అని చంద్రబాబు అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా సైకోను ఇంటికి పంపాలనేది లక్ష్యంగా ఆయన కృషిచేస్తున్నారని ప్రశంసించారు. దేశాన్ని 2047కు నెంబర్-1గా చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారన్నారు. తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్-1 గా ఉంచాలనేదే మాసంకల్పమన్నారు. 'ఐదేళ్ల జగన్ పరదాలు కట్టుకొని తిరిగారు.. చెట్లు నరికాడు.. ఎన్నికల ముందు ప్రజల దగ్గరకు వచ్చి మళ్లీ తలపై చేయి వేసి, బుగ్గలు నిమిరి మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రజలు ఆ మోసాల మాయలో పడొద్దు' అని బాబు సూచించారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే కూటమిని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.



చంద్రబాబును చూసి విక్టరీ గుర్తును చూపిస్తున్న మహిళలు

చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలో ఉత్సాహంగా విజిల్స్ వేస్తున్న మహిళలు

సూపర్ సిక్స్‌తో అద్భుతమైన మేనిఫెస్టో తెచ్చాం

సూపర్ సిక్స్ పథకాలతోపాటు అద్భుతమైన మేనిఫెస్టోను తెచ్చామని చంద్రబాబు చెప్పారు. కేంద్రంలో మోదీ గ్యారెంటీతోపాటు కూటమి మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు. వృద్ధులకు పింఛన్ రూ.200 నుంచి రూ.2 వేలకు పెంచింది ఎవరనే విషయాన్ని ప్రజలకు వివరించి సైకోకు గూబ తగిలేటట్టు సమాధానం చెప్పాలని కోరారు. ప్రజలకు సేవ చేయాల్సిన వలంటీర్లను రాజకీయ ఏజెంట్లుగా వాడుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు పింఛన్ రూ.4వేలకు పెంచి జూన్ నెలలో పంపిణీ చేస్తామన్నారు. ఓట్ల కోసం ముసలి వాళ్లతో సీఎం వైఎస్ జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజలను అన్నిరకాలుగా ముంచిన జగన్‌కు ఓటు అడిగే హక్కులేదని చెప్పారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై సీఎం బొమ్మలు ఎందుకని ప్రశ్నించారు. సభలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ దర్శి ఇన్‌చార్జ్ గోరంట్ల రవికుమార్, జనసేన దర్శి ఇన్‌చార్జ్ గరికపాటి వెంకట్ పాల్గొన్నారు.

డబ్బుతో ఎర.. ఉద్యోగి ససేమిరా!

- ఆరంభంలోనే వైసీపీకి చేదు అనుభవం
- ఓటు రూ.3వేల నుంచి 5వేలతో కొనుగోలుకు ప్రయత్నం
- ప్రలోభాలకు లొంగబోమని తేల్చిచెప్పిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు



చీమకుర్తిలో ఓటు వేసేందుకు బారులు తీరిన పీవోలు, ఏపీవోలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

వైసీపీ ప్రభుత్వంపై ప్రభుత్వ ఉద్యోగుల్లో నెలకొన్న వ్యతిరేకత ఆరంభంలోనే బయటపడింది. వారి ఓట్ల కోసం సామ, దాన,భేద దండోపాయాలు ఉపయోగించిన వైసీపీ చివరికి డబ్బుతో కొనుగోలుకు విఫలయత్నం చేసింది. అయినా అధికశాతం ఉద్యోగులు ప్రలోభాలకు తాము లొంగమని పలుచోట్ల బహిరంగంగా వ్యాఖ్యానించడం కనిపించింది. గతం కన్నా ఈ పర్యాయం ఒక్కో బ్యాలెట్ ఓటుకు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు ఆయా ప్రాంతాలను బట్టి కొనుగోళ్లకు ప్రయత్నించారు. అయితే గతం కన్నా భిన్నంగా ఎక్కువశాతం మంది ఉద్యోగులు వైసీపీ నేతలు ఇచ్చే డబ్బులను తిరస్కరించారు. మొత్తంగా జిల్లాలో శనివారం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్ సందర్భంగా ఉద్యోగ వర్గాలలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత బహిరంగంగానే కనిపించింది.

పోలింగ్ విధానం మార్పుతో..

గత పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని మార్చి ఉద్యోగులు నేరుగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి అక్కడే ఓటు వేసి వెళ్లాలని ఈ పర్యాయం ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. గతంలో ఉద్యోగులు ఇంటి వద్ద ఓటువేసి దాన్ని సంబంధిత అధికారులకు నేరుగా కానీ, పోస్టల్‌లో కానీ ఇతరత్రా ద్వారా కానీ పంపించే అవకాశం ఉండేది. ఈ పర్యాయం కేటాయించిన పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లి బ్యాలెట్ పేపరు తీసుకుని అక్కడే ఓటు వేసి బాక్సులో వేయాల్సి ఉంది. దీంతో శనివారం నుంచి నాలుగురోజులపాటు ముందుగా ఓటు వేసుకోవాలనుకున్న ఉద్యోగులకు ఈ అవకాశాన్ని కల్పించారు.

ఒంగోలులోనే అత్యధికం

విభజిత అనంతర జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు 24,631 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అత్యధికంగా ఒంగోలు అసెంబ్లీలో 5,884 మంది, గిద్దలూరులో 3,772 మంది, కనిగిరిలో 3,003 మంది, మార్కాపురంలో 3,100 మంది ఉన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ 2వేలకుపైబడి ఈ ఉద్యోగులు ఉన్నారు. ఆయా కేంద్రాలలో శనివారం వారికి ఓటు వేసుకునే అవకాశం కల్పించటంతో వారి ఓట్ల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు తీవ్రంగా పోటీపడ్డాయి. ఉద్యోగుల్లో ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను గుర్తించి కాబోలు వైసీపీ తరఫున ప్రలోభాలపర్వం భారీగా పెంచారు. ఒంగోలు, దర్శిలాంటి నియోజకవర్గాల్లో ఒక్కొక్కరికి రూ.5వేల ప్రకారం ఇచ్చేందుకు వైసీపీ మద్దతుదారులు ప్రయత్నించారు. మిగిలినచోట్ల 3వేల ప్రకారం పంపిణీ చేసే ప్రయత్నం చేశారు. అయితే వైసీపీ నాయకులు ఆశించిన రీతిలో ఉద్యోగులు ముందుకొచ్చి డబ్బులు తీసుకోలేదు. ఒంగోలులో వైసీపీకి మద్దతుగా ప్రతి ఎన్నికల్లో రమారమి 150 మంది ఉద్యోగుల బ్యాలెట్ పత్రాలను సేకరించే ఒకరు ఈసారి విశ్వప్రయత్నం చేసినా 15మందే వైసీపీ తరఫు నుంచి డబ్బులు తీసుకునేందుకు సిద్ధపడినట్లు సమాచారం. దాదాపు అన్నిచోట్లా ఇదే పరిస్థితి కనిపించింది. మార్కాపురంలోనూ ఒక పోలింగ్ కేంద్రానికి ఆమడదూరంలో డబ్బు పంపిణీకి ప్రయత్నించిన కొందరికి చేదు అనుభవం ఎదురైంది. అక్కడ పరిస్థితిని గమనిస్తే 60శాతం మంది మేము డబ్బులు తీసుకోం, ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకున్నామంటూ బహిరంగంగానే చెప్పటం విశేషం.

ఆ డబ్బు అనాథ శరణాలయానికి ఇస్తా

గిద్దలూరులో ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఉద్యోగి 'మా మనోభావాలను ఈ ప్రభుత్వం దెబ్బతీసింది. డబ్బుకన్నా ఆత్మగౌరవం ముఖ్యం.' అని భావోద్వేగంతో వ్యాఖ్యానించడం గమనార్హం. దర్శిలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద డబ్బు తీసుకున్న ఒక ఉద్యోగిని 'డబ్బు సరే, ఓటు ఎవరికి వేస్తున్నారు' అని ప్రశ్నించగా 'అది మా ఇష్టం.. పాలనా తీరుకు అనుగుణంగా ఎవరికి ఓటు వేయాలనేది నిర్ణయించుకుంటాం. డబ్బు తీసుకోవడం తప్పే. ఈ పర్యాయం ఈ డబ్బును ఓ అనాథ శరణాలయానికి పంపిస్తా' అని బహిరంగంగానే చెప్పారు. మొత్తం పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తే గత ఎన్నికల సమయంలో వలే ఉద్యోగులు డబ్బులు తీసుకునేందుకు ఆరాటపడిన దాఖలాలు కనిపించలేదు. ప్రత్యేకించి వైసీపీ నుంచి డబ్బులు తీసుకునేందుకు వెనుకడుగు వేశారు. తొలిరోజు ఎదురైన ఈ అనుభవంతో రానున్న నాలుగురోజుల్లో ఉద్యోగుల ఓట్లకోసం అధికారపార్టీ అభ్యర్థులు ఎన్ని కుయుక్తులు పన్నుతారో వేచిచూడాల్సి ఉంది.

బ్యాంకుల వద్దే పడిగాపులు !

- సగం మంది కూడా చేతికందని పింఛన్ సొమ్ము
- సచివాలయాలకు, బ్యాంకులకు క్యూ కడుతున్న వృద్ధులు
- వడదెబ్బకు గురవుతున్న పండుటాకులు
- వైసీపీ ప్రభుత్వం తీరుపై ఆవేదన

ఒంగోలు నగరం, మే 4: మండే ఎండలు.. వడగాలుల సెగలు.. పింఛన్ సొమ్ము చేతికందుతుందో లేదో అన్న ఆందోళన.. ఏ బ్యాంకులో జమ చేశారో.. బ్యాంకు నుంచి తీసుకునేందుకు వీలవుతుందా అనే మానసిక ఆవేదన.. తమ పింఛన్ ఎక్కడ నుంచి తీసుకోవాలో తెలియక అయోమయంతో పండుటాకులు గత మూడు రోజులుగా అల్లాడుతున్నారు. ఇటు సచివాలయాలకు అటు బ్యాంకులకు పరుగులు పెడుతున్నారు.

తమకు జీవనాధారమైన పింఛన్ సొమ్మును తీసుకునేందుకు వృద్ధులు, వితంతువులు, చర్మకారులు, కల్లుగీత కార్మికులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఈ నెల 2వ తేదీ నుంచి పింఛన్లు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించటంతో అప్పటి నుంచి మండుతున్న ఎండల్లో వృద్ధులు తిరుగుతూనే ఉన్నారు. జిల్లాలోని బ్యాంకు శాఖల్లో ఒకరు కాదు ఇద్దరు కాదు వందల సంఖ్యలో గుమిగూడుతున్నారు. జిల్లాలోని పెద్ద గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లోనే బ్యాంకు శాఖలు ఉన్నాయి. ప్రభుత్వం పింఛన్ సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేయటంతో వాటిని తీసుకునేందుకు గ్రామాల నుంచి 10 నుంచి 25 కిలోమీటర్ల దూరం వరకు వెళుతున్నారు. తీరా బ్యాంకు చేరుకుంటే అక్కడ వందల సంఖ్యలో పింఛన్ కోసం బారులు తీరి ఉంటున్నారు. ఈ మూడు నాలుగు రోజులు బ్యాంకులన్నీ పింఛనుదారులతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి. అయితే బ్యాంకుల వద్ద వారికి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండటం లేదు. నిలబడటానికి నీడ, తాగేందుకు నీరు లేక వృద్ధులు నీరసించి పడిపోతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. బ్యాంకుల్లో వేసేశాం. మాకేం సంబంధం లేదు అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అసలు తమ పింఛన్ సొమ్ము ఏ బ్యాంకులో వేశారో.. ఎక్కడకు వెళ్ళి తీసుకోవాలో కూడా అర్థం కాక వేల మంది వృద్ధులు, వితంతువులు శనివారం కూడా సచివాలయాల వద్దకు పరుగులు పెడుతున్నారు. మీరే బ్యాంకు వద్దకు వెళ్ళివాకబు చేసుకోవాలని సచివాలయం సిబ్బంది సమాధానం చెబుతున్నారు. దీంతో బ్యాంకులకు పరుగులు పెడుతున్నారు.

సగం మందికి కూడా చేతికందలేదు..

జిల్లాలో మొత్తం 2,92,525 మంది పింఛన్‌దారులు ఉన్నారు. వీరిలో బ్యాంకు ఖాతాలు లేని వారు, నడవ లేని వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు 72,690 మంది ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దీంతో వీరికి నగదును ఇంటికే పంపిణీ చేయాలని ప్రభుత్వం సచివాలయం సిబ్బందిని ఆదేశించింది. వీరికి కూడా ఇప్పటి వరకు సచివాలయం సిబ్బంది పూర్తి స్థాయిలో ఇంటి వద్దకు పింఛన్ సొమ్మును పంపిణీ చేయలేదు. వీరు పోను మిగిలిన 2,19,835 మంది పింఛన్లను ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లుగా చెబుతోంది. వీరి బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం అయ్యిందని, దీంతో వారి సొమ్ము వారి ఖాతాలకే జమ చేశామని ప్రభుత్వం చెబుతోంది. వారి ఖాతాలకు డబ్బులు జమ అయితే ప్రభుత్వం వారికి పింఛను చెల్లించినట్లేనని ప్రభుత్వ వాదనగా ఉంది. అయితే వృద్ధులు మాత్రం నెలంతా గడపాలంటే సొమ్ము చేతికి రావాలి కదా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఖాతాలో జమ అయ్యిందో లేదో కూడా తెలుసుకునేందుకు రోజు సరిపోవటం లేదు. బ్యాంకుల వద్ద వందల సంఖ్యలో వృద్ధులు క్యూల్లో నిలబడుతున్నారు. అరకొరగా ఉన్న బ్యాంకు సిబ్బంది అంతమందికి ఒకేసారి సేవలు అందించలేకపోతున్నారు. వందల మంది బ్యాంకు ఖాతాలు పనిచేయటం లేదు. అలాంటి ఖాతాల నుంచి డబ్బులు డ్రా చేసుకోవటం వీలు పడటం లేదు. ఆ ఖాతాలను యాక్టివేట్ చేయటం అంటే రెండు మూడు రోజుల వేచి చూడాలని బ్యాంకు అధికారులు అంటున్నారు. దీంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఒంగోలులోని ఓ బ్యాంకులో వేచివున్న వృద్ధులు

ఉద్దేశ్యపూర్వకంగానే ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం..

రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యంపూర్వకంగానే బ్యాంకు ఖాతాలకు పింఛన్ సొమ్మును జమ చేసిందని వృద్ధులు ఆరోపిస్తున్నారు. గత నెలలో సచివాలయాల ద్వారా పింఛన్ సొమ్మును అందజేసిన ప్రభుత్వం నెలలో బ్యాంకు ఖాతాలకు ఎందుకు జమ చేసిందని వారు ప్రశ్నిస్తున్నారు. ఇంటి వద్దకే పింఛన్ సొమ్ము అందజేయాలని చంద్రబాబు నాయుడు పలుమార్లు డిమాండ్ చేసినా ప్రభుత్వం తమను ఇబ్బంది పెట్టటమే లక్ష్యంగా బ్యాంకు ఖాతాలకు సొమ్మును జమ చేసిందని వారు విమర్శిస్తున్నారు.

చెరువుకొమ్ముపాలెంలో వైసీపీకి షాక్

- సీనియర్ నేత జడ సుధాకర్ టీడీపీలోకి..



మాట్లాడుతున్న దామచర్ల, పక్కన సుధాకర్

ఒంగోలు (కార్పొరేషన్), మే 4 : మేయర్ గంగాడ సుజాత డివిజన్‌లో వైసీపీకి భారీ షాక్ తగిలింది. డివిజన్ పరిధిలోని చెరువుకొమ్ముపాలెంకు చెందిన వైసీపీ దళిత నాయకుడు జడ సుధాకర్ శనివారం టీడీపీలో చేరారు. గత ముప్పైఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్, వైసీపీలో కీలకనేతగా ఉన్న సుధాకర్ ఇప్పటి వరకు ఆ పార్టీల గెలుపుకోసం కృషి చేశారు. అయితే వైసీపీ అరాచకాలు, రెడ్డి సామాజికవర్గం పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు దామచర్ల జనార్దన్‌ను కలిసి టీడీపీలో చేరారు. కాగా ఇందుకు సంబంధించి ఆదివారం సాయంత్రం ఆ గ్రామంలో భారీ సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల ముఖ్యఅతిథిగా హాజరు కానుండగా, ఆ కార్యక్రమంలో దళిత సామాజిక వర్గం ప్రజలు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. దీంతో ఇప్పటి వరకు వైసీసీకి కీలకంగా, ముఖ్యనేతగా వ్యవహరించిన సుధాకర్ పార్టీలో చేరడంతో వైసీపీకి ఊహించని షాక్ తగిలినట్లయింది.

టీడీపీ విజయం కోసం పొలంబాట



కూలీలతో మాట్లాడుతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

చీమకుర్తి, మే 4 : ఏసీ గదుల్లో కూర్చొని ప్రశాంతంగా ఉద్యోగం చేసుకుంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రచండ ఎండలో టీడీపీ విజయం కోసం తీవ్ర కృషి చేస్తున్నారు. తమ ఉద్యోగాలకు సెలవు పెట్టుకొని మరీ టీడీపీ కూటమి అభ్యర్థుల కోసం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు పొలంబాట బట్టారు. నేకునంబాదు, పల్లామల్లి గ్రామాల్లో మిరపతోటలో పని చేస్తున్న కూలీలు, ఉపాధి పనులు చేస్తున్న వారికి కలిసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మన్నం రామ్మృష్ణ, నల్లూరి వెంకటేశ్వర్లు, గోగినేని సుబ్బయ్య, బొడపాటి మురళి, అవినాష్, యశ్వంత్‌రామ్, వినోద్, కిరణ్, వెంకయ్య, వసంత్, బ్రహ్మతేజ, బాబు, శ్రీధర్, వీరాస్వామి పాల్గొన్నారు.

పోస్టల్‌బ్యాలెట్ పోలింగ్‌లో ప్రణాళికా లోపం

- మూడుగంటల ఆలస్యంగా ప్రారంభం

చీమకుర్తి, మే4 : ఎన్నికల డ్యూటీ పడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే నిమిత్తం సంతనూతలపాడు నియోజకవర్గంకు ఫెసిలిటేషన్ సెంటర్‌ను చీమకుర్తి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేశారు. 4నుంచి 7వ తేదీ వరకూ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇచ్చిన షెడ్యూల్‌లో స్పష్టత లేకపోవటంతో శనివారం పీవో, ఓపీవో డ్యూటీ పడిన వారు మాత్రమే ఓటింగ్‌కు హాజరయ్యారు. వాస్తవంగా నాలుగురోజుల సమయంలో డ్యూటీ పడినవారు ఎవరైనా ఏరోజైనా ఓటుహక్కును వినియోగించుకోవచ్చు. దీంతో తమ ఓటుహక్కును వినియోగించుకోవటానికి ఉదయం ఏడుగంటలకే ఉద్యోగులు పోలింగ్‌కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడ అధికారులు ఎవరూ లేకపోవటం, అసలు పోలింగ్ జరుగుతుందా లేదా అని సమాధానం చెప్పేవారే కరవయ్యారు. తాపీగా అధికారులు వచ్చినా 10గంటల వరకూ పోలింగ్ ప్రారంభం కాకపోవటం అధికారుల ప్రణాళికా లోపం స్పష్టంగా కనపడింది. మొత్తం మీద తొలిరోజు 409 ఓట్లు పోలయ్యాయి. ఆర్వో గోపాలకృష్ణ పోలింగ్ తీరును పర్యవేక్షించారు. మిగిలిన మూడురోజులు పోలింగ్ 7గంటలకే ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కొత్తపట్నం(ఒంగోలునగరం,) మే 4: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కొత్తపట్నం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను శనివారం జిల్లా పోలీసు పరిశీలకులు హసిబ్ ఉర్‌రెహమాన్ పరిశీలించారు. కొత్తపట్నం, రెడ్డిపాలెం, కె.పల్లెపాలెం, ఈతవుక్కల గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి వాటి వద్ద భద్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను తన ఫోన్ నంబర్ 9281034495కు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

అభివృద్ధి వైపు అందరి అడుగులు

టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల • ఎంపీ మాగుంట, దేవినేనితో కలిసి ప్రచారం • చెరువుకొమ్ముపాలెం, ఆటోనగర్ నుంచి చేరికలు



దామచర్ల, దేవినేని ఉమకు హారతి ఇస్తున్న మహిళ



అభివాదం చేస్తున్న జనార్దన్, మాగుంట



జనసందోహం మధ్యలో దామచర్ల, ఉమ

ఒంగోలు (కార్పొరేషన్), మే 4 : వైసీపీ పాలకుల అరాచకాలు భరించలేక, అభివృద్ధి వైపు అందరి అడుగులు పడటం శుభపరిణామమని, ఆ పార్టీ నుంచి వరుసగా టీడీపీలోకి చేరడం కూటమి గెలుపునకు నాంది అని ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ తెలిపారు. టీడీపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. శనివారం సాయంత్రం 46, 47, 48, 49 డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. 2014లో ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని, ఆ రుణం తీర్చుకున్నానని తెలిపారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబం ప్రజా సేవకే అంకితమన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు శాశ్వతంగా గుణపాఠం చెప్పాలన్నారు. 13న జరిగే ఎన్నికల్లో దామచర్ల జనార్దన్, మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ నాయకులు యోగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చేరికలు జోరు : నగర పరిధిలోని చెరువుకొమ్ముపాలెం నుంచి వైసీపీ ఎస్సీ నాయకుడు సుధాకర్ ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే ఆటోనగర్‌లోని పలువురు కార్మికులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, వారి వెంట మరో వంద మందికి పైగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే మండువవారిపాలెం డ్రీమ్ వ్యాలీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో దామచర్లకు మద్దతుగా పలువురు నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనతో విసుగు చెందిన వందలాది మంది కార్మికులు టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. దోచుకున్న సొమ్ముతో ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలకు గురి కావద్దని కోరారు. ఈ సందర్భంగా ఒక్క రోజుల్లోనే వివిధ ప్రాంతల నుంచి సుమారుగా 250 మందికి పైగా వైసీపీ వీడి టీడీపీలో చేరడం విశేషం. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, బీజేపీ కన్వీనర్ యోగయ్యయాదవ్, నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమితోనే బంగారు భవిష్యత్తు

తెలుగుదేశం అభ్యర్థి విజయ్‌కుమార్ • చీమలమర్రిలో డ్రోన్ మీదపడి బీఎస్ చేతికి గాయం • పార్టీలో పులికొండవాసుల చేరిక



హిమగిరికాలనీలో బీఎస్‌కు స్వాగతం పలుకుతున్న అభిమానులు

బీఎస్ చేతికి కట్టుకడుతున్న వైద్యుడు



పులికొండలో పార్టీలోకి చేరిన వారితో విజయ్‌కుమార్

చీమకుర్తి, మే4 : బడుగుల బంగారు భవిష్యత్తు టీడీపీ కూటమితోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని చీమలమర్రి, చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని హిమగిరికాలనీ, గంగకాలనీ, ఆర్‌ఎల్.పురంలో శనివారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. చీమలమర్రిలో ప్రచారం నిర్వహిస్తుండగా డ్రోన్ కెమెరా పడి విజయ్‌కుమార్ చేతివేళ్లకు గాయం కాగా స్థానిక వైద్యుడు కట్టుకట్టి ప్రాథమికచికిత్స అందించారు. అనంతరం ప్రచారంలో పాల్గొన్న బీఎస్ త్వరలో జరిగే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పట్టణంలోని హిమగిరి, గంగాకాలనీలో ప్రచారం జరిపారు. అక్కడ నివాసం ఉంటున్న గిరిజనుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఆర్‌ఎల్‌పురంలో జరిగిన ప్రచారానికి ప్రజలనుంచి విశేషస్పందన లభించింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామినిబాల, మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, యడ్లపల్లి రామబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, అత్యాల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

భారీగా చేరికలు : పులికొండ గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలో భారీగా పలువురు చేరారు. వారికి బీఎస్.విజయ్‌కుమార్ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని కోరారు.

ఏడుగుండ్లపాడులో..

మద్దిపాడు: తెలుగుదేశం పార్టీతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని టీడీపీ కూటమి సంతనూతలపాడు బీఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఏడుగుండ్లపాడులో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, సర్పంచ్ దాసరి శిల్ప సౌందర్య, దాసరి రమేష్, పాటిబండ్ల అజయ్‌బాబు, దుగ్గినేని నరసింహారావు, ముప్పా రవి, ఎంపీటీసీ మన్నం కృష్ణకిషోర్, రెబ్బవరపు ప్రభాకర్‌రావు, గోరంట్ల చిరంజీవి, దార్ల రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్.విజయ్‌కుమార్‌కు గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్

బాలినేని చెప్పేవన్నీ అబద్ధాలు..చేసేవి అక్రమాలు !

- పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న సూర్యప్రకాష్‌రెడ్డి

ఒంగోలు(కార్పొరేషన్), మే 4: ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పేవి అన్నీ అబద్ధాలని, ఆయన చేసేవన్నీ అక్రమాలే అని టీడీపీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బాలినేనిపై విమర్శలు చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు మంత్రి అయినా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. అక్రమాలు, భూకబ్జాలు, దందాలు, వసూళ్లు చేసిన నేత ప్రజలను పట్టాల పేరుతో మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్ళు అయినా పట్టించుకోని పట్టాల పంపిణీ, ఎన్నికల వచ్చాక గుర్తు వచ్చాయా అని ధ్వజమెత్తారు. 25వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వకుంటే రాజకీయ సన్యాసం చేస్తానని మీడియా సాక్షిగా చెప్పిన బాలినేని పట్టాలు ఇవ్వలేకపోయారన్నారు. మరి రాజకీయ సన్యాసం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తనకు పదవి లేదని తెలిసి కూడా అలిగి వెళ్ళిన ఆయన ఇప్పుడు పేదల కోసం పదవిని వదులుకోవడానికి సిద్ధమని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఎద్దు శశికాంత్ భూషణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన నేత, ప్రజలకు మేలు చేస్తారా అని ప్రశ్నించారు. ఇళ్ళ పట్టాలు అంతా డ్రామా అని, ఇలాంటి బాలినేని శాశ్వతంగా రాజకీయాలకు దూరం అయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. పట్టాల పంపిణీ పేరుతో నానా హడావుడి చేసిన ఆయన పట్టాలపై ఏమి మాట్లాడకపోవడం దారుణమన్నారు. బాలినేని నాటకాలు, మోసాలు, అబద్ధాలు ప్రజల నమ్మవద్దని ఆయన కోరారు.

సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా



మాట్లాడుతున్న బొమ్మాజీ అనిల్

నాగులుప్పలపాడు, మే 4 : చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఆర్థికభరోసా కలుగుతుందని టీడీపీ కూటమి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్ సోదరుడు బొమ్మాజీ అనిల్ సూచించారు. రాపర్ల ఎస్సీకాలనీలో గ్రామ అధ్యక్షులు ఉండ్రాళ్ళ వెంకటేశ్వర్లు, మండే బాబురావు ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి బీఎస్.విజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా, ఐపీఎస్ అధికారి తేనేటి కృష్ణప్రసాద్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్ నాయకులు పీకా బైరాగి, మెట్టు సుబ్బయ్యనాయుడు, తెలగతోటి జాన్సన్, గంగి రమణారెడ్డి, ఢాకా శ్రీనివాసరెడ్డి, పూలకొండయ్య, కోటు రాఘవరెడ్డి, నున్న ఉమామహేశ్వరరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.299

సంతనూతలపాడు, మే 4: పేర్నమిట్ట సమీపంలో ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.299 పలికింది. సంతనూతలపాడు నుంచి 1197 పొగాకు బేళ్లు రాగా 1051 బేళ్లు అమ్ముడయ్యాయి. 146 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. కనిష్ఠ ధర రూ.205, సరాసరి ధర రూ.255.43 వచ్చినట్లు పేర్కొన్నారు.

నేడు మాగుంట రాఘవరెడ్డి పర్యటన

ఒంగోలు(కలెక్టరేట్), మే 4: టీడీపీ కూటమి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి ఆదివారం కొండపి, ఒంగోలు, మార్కాపురం నియోజకవర్గాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు టంగుటూరులో జరిగే ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి హాజరవుతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు ఒంగోలులోని ఆస్టోనా ఫంక్షన్ హాలులో ఒంగోలు మండల తెలుగుదేశం పార్టీముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్‌తో కలిసి పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు మార్కాపురంలో జరిగే ఎన్నికల ప్రచారంలో రాఘవరెడ్డి పాల్గొంటారు.

క్విస్‌లో అవగాహన సదస్సు

ఒంగోలు(విద్య), మే 4: ఒంగోలులోని క్విస్ ఫార్మసీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నిడమానూరి సూర్యకళ్యాణ్‌చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.గాయత్రి తెలిపారు. మహిళా సంరక్షణలో భారతీయ చట్టాలు, కార్యనిర్వాహకులు జ్యోతిసుప్రియ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పిల్లల రక్షణపై కరపత్రాలను ప్రిన్సిపాల్ దక్షిణామూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ధనమూర్తి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఏపీడీ వెంకటస్వామి

సంతనూతలపాడు, మే 4: గుర్వారెడ్డిపాలెంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఏపీడీ పి.వెంకటస్వామి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు పనికి తగ్గవేతనం కొలతల ప్రకారం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎండలు తీవ్రత దృష్ట్యా పని ప్రదేశాల్లో టెంట్లు వేయాలని, పనులను త్వరగా ప్రారంభించి ముగించేలా చర్యలు తీసుకుని కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

రేపటి నుంచి సంగీత శిక్షణ

ఒంగోలు(కల్చరల్), మే 4: శ్రీశారద సంగీత శిక్షణాలయం ఆధ్వర్యంలో సోమవారం నుంచి వేసవి సంగీత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సంగీత శిక్షకురాలు ఎన్.సౌమ్యలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని కోర్టు సెంటర్‌లోని త్యాగరాజ మందిరంలో ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు నిర్వహించే ఈ తరగతులలో శాస్త్రీయ సంగీతం, అన్నమాచార్య కీర్తనలలో శిక్షణ ఇస్తామన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుదని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు 9491234935 సెల్ నెంబరులో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, శిక్షణలో పాల్గొనే వారికి వయసుతో సంబంధం లేదని తెలిపారు.

పేలప్రోలు ట్రస్ట్ చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామకృష్ణ పరమహంస

ఒంగోలు(కల్చరల్), మే 4: పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా) ప్రారంభించారు. స్థానిక కర్నూల్‌రోడ్డు బ్రహ్మంగారి మఠం వద్ద ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా దాహార్తి తీరుస్తుందని దీనిని రెండు నెలలపాటు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కర్నూల్ రోడ్ షాపు ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటుచేయటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హరిబాబు, గట్టినేని అయ్యన్న, బుజ్జి, కొమ్మి కృష్ణయ్య, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

ఒంగోలు(కల్చరల్), మే 4: చదువుకోవాలని పట్టుదల ఉన్నవారికి పేదరికం అడ్డుకాకూడదని, అందుకోసం స్వచ్ఛంద సంస్థలు, దాతలు వారికి అండగా నిలవాలని నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు పేర్కొన్నారు. ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న ఎరువు పరిమళ కాలేజీ ఫీజు నిమిత్తం సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్ట్ ఏర్పాటు చేసిన రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్‌బాషాతో కలిసి ఆయన అందజేశారు. పరిమళ తండ్రి గుండె సంబంధ వ్యాధితో ఏ పనిచేయలేని స్థితిలో ఉన్నాడని, అందువల్ల ట్రస్ట్ చొరవతో బొద్దులూరి సుమంత్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సర్దార్‌బాషా మాట్లాడుతూ పరిమళ చదువుకు అయ్యే ఖర్చును తామే భరించి అండగా ఉంటామన్నారు.

మహోన్నత రచయిత వెంకటాచలం



చలంకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఒంగోలు(కల్చరల్), మే 4: స్త్రీ, పురుషుల సమానత్వం కోరుకున్న మహోన్నత రచయిత గుడిపాటి వెంకటాచలం అని కేవీపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్లూరి రాఘవులు పేర్కొన్నారు. గుడిపాటి వెంకటాచలం వర్ధంతిని శనివారం ఒంగోలు నగరం శాంతినగర్‌లోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత విద్యా శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు. చలం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జానుడి డైరక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాఘవులు ప్రసంగించారు. న్యాయవాది ఆడే రామసుబ్బారావు మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులకు ఉచిత విద్యా శిక్షణా తరగతులు నిర్వహించటం అభినందనీయమని, అదేవిధంగా చలం సిద్ధాంతాన్ని ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో కె.అనురాధ, కళ్యాణ్, లోకతోటి రామారావు, డోలా బుజ్జి, కంకణాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఒంగోలు(కల్చరల్), మే 4: మనం పనిచేసే సంస్థలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదేవిధంగా పుస్తకాలను ఒక క్రమపద్ధతిలో ఏర్పాటుచేసి పాఠకులు సులభంగా తీసుకునేలా అమర్చుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని జిల్లా గ్రంథాలయంలో మనం-మన గ్రంథాలయం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది గ్రంథాలయంలోని పత్రికా విభాగం, పుస్తక విభాగం, కార్యాలయం మొదలైన అన్ని గదులను శుభ్రం చేశారు. అదేవిధంగా పాఠకులకు అందుబాటులో పుస్తకాలను ర్యాకులలో ఒక క్రమపద్ధతిలో అమర్చారు. కార్యక్రమంలో ఎం.శివకుమారి, ఎస్.అనిల్‌బాబు, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన స్వరఝరి



ఘంటసాల చిత్రపటం వద్ద గాయకుల నివాళి

ఒంగోలు(కల్చరల్), మే 4: స్వరఝరి సంస్థ ఆధ్వర్యంలో శని వారం సాయంత్రం నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది. స్థానిక సీవీఎన్ రీడింగ్ రూము ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షురాలు, గాయని తాళ్లూరి శ్రీదేవి నిర్వహించగా, ఉపాధ్యక్షులు ఎస్‌కే.అంజిబాబు సహకారాన్ని అందజేశారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొనసాగిన సంగీత విభావరిలో గాయకులు డి.కోటేశ్వరరావు, అంజుస్వామి, టి.రవిబాబు, టి.శ్రీనివాస్, పూర్ణచంద్ర, టి.శిరీషా, రాంబాబు, తన్నీరు బాలాజీ, కె.కోటేశ్వర రావు, కనిగిరి రామయ్య తదితరులు నలె చిత్రగీతాలను రసరమ్యంగా ఆలపించారు. అనంతరం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో చల్లా నాగేశ్వరమ్మ, షేక్ సిద్దాంబి, స్వర్ణలత, పి.సాయి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

భూములను దోచేయటానికి జగన్‌రెడ్డి కుట్ర.!

అందుకే ల్యాండ్ టైటిల్ యాక్టు తీసుకొచ్చారు

ఎమ్మెల్యే స్వామి విమర్శ

పాతసింగరాయకొండ, సోమరాజుపల్లిలో విస్తృతంగా పర్యటన

కంట్లో బాణసంచా నిప్పురవ్వలు పడి ఇబ్బంది పడ్డ డోలా

సింగరాయకొండ, మే 4 : రాష్ట్రంలో భూములను దోచేయటానికి జగన్‌రెడ్డి కుట్రపన్నారని, అందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విమర్శించారు. మండలంలోని పాతసింగరాయకొండ, సోమరాజుపల్లి పంచాయతీల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వంశపారపర్యంగా తాతముత్తాతలు ఇచ్చిన ఆస్తుల తాలుకా పాస్ పుస్తకాలపై జగన్‌రెడ్డి బొమ్మ వేయించుకోని ఆస్తి పత్రాలను జిరాక్స్ కాపీలుగా మార్చడం దుర్మార్గమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో రైతులకు ఎలాంటి రక్షణ ఉండదని తెలిపారు. ఈసారి జగన్ గెలిస్తే ప్రభుత్వ ఆస్తులను, సచివాలయాన్ని తనఖాపెట్టినట్లు రైతుల భూములను కూడా తాకట్టు పెడతారని తెలిపారు. మీకు తెలియకుండానే మీ భూములను అమ్మేస్తారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో సంతకం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దుపై పెట్టి రైతులకు చంద్రబాబు ఉపశమనం కల్పిస్తారని హామీ ఇచ్చారు. బీజేపీతో పొత్తు వలన ముస్లింలకు అన్యాయం జరుగుతుందని టీడీపీకి ఓట్లేయరని వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2014-19 బీజేపీతో పొత్తులో ఉన్న సమయంలోనే టీడీపీ ముస్లింలకు దుల్హాన్ , రంజాన్‌తోఫా, ఇమాం, మౌజమ్‌లకు గౌరవేతనం, ఈద్గాల అభివృద్ధికి నిధులు ఇచ్చామని గుర్తుచేశారు. ముస్లింల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా కల్పించారు. మోసగాళ్లయిన వైసీపీ నేతల మాయ మాటలు నమ్మొద్దని హితవు పలికారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ముస్లిం విద్యార్థులకు ఉర్దూగురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ హయాంలో పూర్తిగా సీసీ రోడ్లు వేస్తె కనీసం వాటి పక్కన ఒక సైడుకాలువను కూడా నిర్మించలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీదన్నారు. అనంతరం సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. వాటి వలన కలిగే లబ్ధిని క్షుణ్ణంగా ఓటర్లకు వివరించారు. గ్రామాలలో ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగించాలంటే ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంటను గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి

బహ్మారథం పట్టిన ప్రజలు

పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని అయ్యప్పనగర్, బాలిరెడ్డినగర్, నరసింహనగర్, మెయిన్ విలేజ్, ఎస్సీ కాలనీలు, సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలో ఫకీర్‌పాలెం, మెయిన్ విలేజ్ ఎస్సీకాలనీ, ఆవులవారిపాలెం, నర్రావారిపాలెం ఎమ్మెల్యే స్వామి విస్తృతంగా పర్యటించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రతిచోట యువత, మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పూలమాలలు వేసి హారతులు పట్టి తప్పెట్లు, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి కూడా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. గ్రామాలలో ప్రజలు చెప్పిన సమస్యలను ఓపిగ్గా విని సమాధానాలు చెప్పారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రతి సమసనూ పరిష్కారిస్తామని హామీ ఇస్తూ ముందుకు కదిలారు.

ప్రచారంలో అపశ్రుతి

సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో షాట్స్ పేలుస్తుండగా పైనుంచి నిప్పురవ్వలు ఆయన కంటిలో పడ్డాయి. దీంతో ఆయన తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. సముదాయించుకొని అక్కడికి భారీగా వచ్చిన ప్రజలతో మాట్లాడానికి ప్రయత్నించారు. కానీ కంటికి తీవ్ర గాయం కావడంతో కన్ను తెరవనీయలేదు. దీంతో ప్రచారాన్ని నిలిపివేసి హుటాహుటిన ప్రచారాన్ని నిలిపివేసి ఒంగోలు ఆసుపత్రికి వెళ్లారు. వైద్యం చేయించుకొని తూర్పునాయుడుపాలెంలో స్వగృహానికి చేరుకున్నారు. ప్రమాద విషయాన్ని తెలుసుకొని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఏమీలేదని చెప్పడంతో టీడీపీ కేడర్ కుదుటపడింది.



పోలింగ్ కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

తొలిరోజు పోలింగ్ ఆలస్యం

- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

కొండపి, మే4: పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో కొండపి జీహెచ్ఎస్‌లో తొలిరోజు ఆలస్యం జరిగింది. పది గంటల వరకు సమయం పట్టింది. పదిగంటలనుంచి పోలింగ్ ప్రారంభమైంది. పోలీసులు డీవో ఆర్డర్లు చూసి ఉద్యోగులను పోలింగ్ కేంద్రం లోనికి పంపించారు. మొత్తం 1,515మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉండగా, తొలిరోజు పీవోలు, ఏపీవోలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదివారం ఓపీవోలు ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. మండలాల వారీగా ఆరు పోలింగ్ కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు.

కలెక్టర్ పరిశీలన...

కొండపి జీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉన్నందున తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సదుపాయాలు, నీడ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ వెంట ఏఆర్వోలు బి. కిరణ్‌కుమార్, సుధాకర్, నోడల్ అధికారి జెట్టి రవికుమార్ పాల్గొన్నారు.

నేడు టంగుటూరులో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

టంగుటూరు, మే 4 కొండపి నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 5న టంగుటూరులో జరుగుతుందని ఆర్యవైశ్య ఆహ్వాన కమిటీ శనివారం తెలిపింది. టంగుటూరులోని కొండపి రోడ్డులో కామని రామయ్య, శేషారత్నం కల్యాణ మండపంలో ఉదయం 9గంటలకు సమ్మేళనం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, దూండి రాకేష్, తాతా ప్రసాద్ పాల్గొంటారని ఆహ్వాన కమిటీ తెలిపింది.

పొగాకు గరిష్ఠ ధర కేజీ రూ. 297

టంగుటూరు, మే 4 : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో గరిష్ఠ ధర రూ. 297 రైతులకు దక్కింది. కనిష్ఠ ధర రూ. 210 ఉంది. వేలం కేంద్రానికి కారుమంచి రైతులకు సంబంధించి 803 పొగాకు బేళ్లకు అనుమతించారు. వీటిలో 770 బేళ్లు కొనుగోలు కాగా, మిగిలిన 33 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ. 297 కాగా కనిష్ఠ ధర రూ.210, సరాసరి ధర రూ. 249.76 పలికింది. వేలంలో మొత్తం 17 వ్యాపార కంపెనీల బయ్యర్లు పాల్గొన్నారు.



టంగుటూరు కేంద్రంలో సాగుతున్న వేలం

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

కొండపి, మే4: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఒంగోలు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం కొండపిలోని బస్టాండ్ సెంటర్‌లో, కామేపల్లి రోడ్డు కూడలిలో ప్రచార రథంపై నుంచి ఆయన మాట్లాడారు.



ఎంపీడీవో నగేష్‌కుమారికి రాజీనామాలు అందజేస్తున్న వలంటీర్లు

వలంటీర్ల రాజీనామాల పరంపర

- ఎంపీడీవోకి 88 మంది సమర్పణ

సింగరాయకొండ, మే 4 : సింగరాయకొండ మండలంలో వైసీపీ నేతల ఒత్తిడితో వలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతోంది. శనివారం పలు గ్రామాలకు చెందిన 88 మంది వలంటీర్లు ఎంపీడీవో నగేష్‌కుమారికి రాజీనామా పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు మండలంలో 148 మంది వలంటీర్ల రాజీనామాలు అందాయని ఎంపీడీవో తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వాడుకోవడానికి వైసీపీ నేతలు వలంటీర్లను ప్రలోభపెట్టి, బెదిరింపులకు గురిచేసి వారిచేత రాజీనామాలను చేయిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా చివరకు ప్రజాక్షేత్రంలో వైసీపీకి భంగపాటు తప్పదని హెచ్చరిస్తున్నారు.

కొండపిలో మాగుంట కోడలు, బంధువుల ప్రచారం

కొండపి, మే 4: ఎన్‌డీఏ కూటమి బలపరుస్తున్న టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, కొండపి అసెంబ్లీకి పోటీచేసిన ఎన్‌డీఏ బలపరుస్తున్న టీడీపీ అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విజయం కోరుతూ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి భార్య చందనారెడ్డి, మనుమరాలు జాహ్నవిరెడ్డి, మేనకోడలు ప్రణతిరెడ్డి, బంధువు శ్రీహరిరెడ్డి శనివారం కొండపిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండపిలోని ఎస్సీ కాలనీలు, వైశ్య బజార్, కమ్మబజార్లు, కామేపల్లి రోడ్డు, జెండాచెట్టు సెంటర్‌లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తమ మాగుంట చారిటబుల్ ట్రస్టు తరుపున కొండపిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఈప్రాంత విద్యార్థులకు సేవలు అందిస్తున్న విషయాన్ని ఈసందర్భంగా చందనారెడ్డి గుర్తు చేశారు. ఎంపీగా తన మామను గెలిపిస్తే కొండపి ప్రజలకు మరింత సేవ చేస్తామని అన్నారు. చారిటబుల్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు బూదవాటి సోమయ్య, నన్నూరి సుబ్బరామయ్య కందిమళ్ల రమేష్, తెలుగు మహిళా నాయకురాళ్లు రావిపాటి సీతమ్మ, దేపూరి రత్తమ్మ, పద్మ, ఈదర ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న మాగుంట కోడలు చందనారెడ్డి



ఎన్నికల ప్రచారంలో వెంకట్రావు, గుణ ఇతర టీడీపీ నాయకులు

అన్ని వర్గాల ప్రయోజనాలకే సూపర్ సిక్స్ పథకాలు

టంగుటూరు : అన్ని వర్గాల ప్రయోజనాల కోసమే టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెడుతుందని టీడీపీ నాయకుడు మక్కెన వెంకట్రావు అన్నారు. శనివారం మండలంలోని జమ్ములపాలెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు ఆయా పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు(గుణ)పలువురు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్

పొరుగు మద్యాన్ని అరికట్టాలి

- ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు

సింగరాయకొండ, మే 5 : ఎన్నికల నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల మద్యాన్ని పూర్తిగా అరికట్టాలని ఎస్ఈబీ అధికారులకు ఆశాఖ నెల్లూరు జోనల్ డిప్యూటీ కమిషనర్ కె. హేమంత్ నాగరాజు సూచించారు. శనివారం సింగరాయకొండలోని ఎస్ఈబీ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం డంప్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నమ్మదగిన సమాచారాన్ని సేకరించి దాడులు నిర్వహించాలన్నారు. మద్యం అక్రమ రవాణా చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ ఆర్. నరహరి, ఎస్సై దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీతోనే 'సంక్షేమం'

- కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి
- వైసీపీని వీడిన 87 కుటుంబాలు

కనిగిరి, మే 4: టీడీపీతోనే సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి భారీగా వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో నియోజకవర్గంలోని కనిగిరి, పామూరు, సీఎస్‌పురం మండలాల నుంచి ఒకేరోజు 87 కుటుంబాలు వైసీపీని వీడి శనివారం డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పార్టీలో నూతనంగా చేరినవారు కూటమి మేనిఫెస్టోపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతోనే ప్రజాసంక్షేమం సాధ్యమన్నారు. ప్రజాసంక్షేమం కాంక్షించిన చంద్రబాబు అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా పథకాలు మేనిఫెస్టోలో రూపొందించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలో 50ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరికీ పింఛన్ అందిస్తామన్నారు. దివ్యాంగులకు రూ6వేలు పింఛన్ అందించి వారికి అండగా నిలుస్తారన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు పొందే వరకు నిరుద్యోగ భృతి కల్పించి వారిలో మనోధైర్యాన్ని నింపనున్నట్టు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా టీడీపీని ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీ కల్పించాలన్నారు.

కనిగిరి పట్టణంలోని దేవాంగనగర్ 11వ వార్డుకు చెందిన 27 కుటుంబాలు, మంగలిమాన్యంకు చెందిన 21 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే, పామూరు మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన 8 కుటుంబాలు, వెలిగండ్ల మండలానికి చెందిన పది కుటుంబాలు మాజీ సర్పంచ్ చౌడారెడ్డి, పుల్లారెడ్డి, సింగలరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య తదితరులు టీడీపీలో చేరారు. సీఎస్‌పురం మండలంలోని వెంగనగుంట సర్పంచ్ మద్దిశెట్టి నరసింహంతోపాటు వాకా సత్యనారాయణ, పిడుగు బాబూరావు ఆధ్వర్యంలో 21 కుటుంబాలు చేరారు. పార్టీలో చేరిన వారికి డాక్టర్ ఉగ్ర తాను చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను వివరించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఎన్నికలు అతి చేరువలో ఉన్నాయని, ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. కనిగిరిలో అత్యధిక మెజార్టీ సాధిస్తే కనిగిరి ప్రాంతాభివృద్ధికి అత్యధికంగా నిదులు పార్టీ అధినేత చంద్రబాబు నుంచి కోరవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన కనిగిరి దేవాంగనగర్ వాసులు



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

పోలీస్ బలగాల ఫ్లాగ్‌మార్చ్

సింగరాయకొండ, మే 4 : సింగరాయకొండలో శనివారం సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టి. శ్రీరామ్ బీఎస్ఎఫ్, సీఏపీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కును వినిమోగించుకోవాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లఘించిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఎన్నికల ప్రచారంలో టీడీపీ శ్రేణులు

నాగులుప్పలపాడు, మే 4 : ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో టీడీపీ శ్రేణులు గ్రామాలలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బి.నిడమానూరు యాదవకాలనీలో నాయకులు మారెళ్ళ శ్రీనివాసరావు, నలమలపు అంకిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి బీఎస్.విజయ్‌కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాలే వెంకటరామిరెడ్డి, భీమవరపు శ్రీనివాసరావు ఎస్.మణికంఠ, కోనంకి మోహనరావు, దేవరపల్లి రామసురేష్, కట్టా వెంకటేశ్వర్లు, లక్కినబోయిన విజయ్, ఇసిక శ్రీనివాసరెడ్డి, గారపాటి శ్రీను పాల్గొన్నారు. అలాగే ఈదుమూడి, పోతవరం గ్రామాలలో మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కృష్ణప్రసాద్‌ను, ఎమ్మెల్యేగా బీఎస్.విజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు చాట్ల నారాయణ, మండల అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పీకా భైరాగి, కొలకలూరి నాగార్జున, మండల కార్యదర్శి కాకార్ల లక్ష్మీవరప్రసాద్, దివి పున్నారావు, శరత్ పాల్గొన్నారు.



బి.నిడమానూరులో కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియ పరిశీలన

ఒంగోలు(కలెక్టరేట్), మే 4 : ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల్లో ఉపయోగించే అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను శనివారం జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్‌కుమార్ పరిశీలించారు. స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోడౌన్‌ను దినేష్‌కుమార్ సందర్శించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొత్తం 2,408 బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీని రాత్రికి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి అధికారులు తెచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఈవీఎంల కమిషనింగ్ పూర్తి అవుతున్నందన సోమవారం నుంచి లోక్‌సభ ఎన్నికలలో వినియోగించే ఈవీఎంల కమిషనింగ్‌చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో కమిషనింగ్‌ను దినేష్‌కుమార్ పరిశీలించి పలు సూచనలు చేశారు.

నేత్రపర్వంగా వసంతోత్సవం



వసంతోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఒంగోలు(కల్చరల్), మే 4: ఒంగోలు నగరం శ్రీగిరిలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి నిర్వహించిన స్వామి వారి వసంతోత్సవం నేత్రపర్వంగా జరిగింది. అర్చకులు స్వామి వారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, విశేష స్నపన తిరుమంజనం, ఊంజల్ సేవ మొదలైన కార్యక్రమాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శోభాయమానంగా నిర్వహించారు. బొల్లాపల్లి ఫణిదీప్తి సంగీత కచేరి భక్తులను ఆకట్టుకుంది. ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, అర్జిత సేవల ధర్మకర్త జ్వాలా రామారావు, ధర్మకర్తలు లక్ష్మీకుమారి, వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

అధికారుల వైఫల్యం

- పత్రాలపై స్టాంప్ వేయని గజిటెడ్ అధికారి
- ఒక ఓటరు ప్రశ్నించడంతో మరొకరి నియామకం

ఒంగోలు(కలెక్టరేట్), మే 4 :ఒంగోలులోని డీఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో సకాలంలో పోలింగ్ ప్రారంభించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఉదయం 7గంటలకే కొందరు అక్కడికి వచ్చారు. అయితే అప్పటికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలు చేరకపోవడంతో గంటల తరబడి ఎదురు చూడాల్సి వచ్చింది. ఎట్టకేలకు ఉదయం 10 గంటల తర్వాత పోలింగ్ ప్రారంభించారు. మునిసిపల్ హైస్కూల్‌లో మొత్తం ఎనిమిది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక కేంద్రంలోని గజిటెడ్ అధికారి బ్యాలెట్ పత్రాలపై సంతకం చేసి స్టాంప్ వేయడం మరిచారు. దీంతో తమ ఓట్లు చెల్లుతాయో లేదోనని పీవోలు, ఏపీవోలు ఆందోళన చెందుతున్నారు. స్టాంప్ వేయకపోవడాన్ని ఒక ఓటరు గుర్తించి ప్రశ్నించడంతో ఆ గజిటెడ్ అధికారిని మార్చి మరొకరిని అక్కడ ఏర్పాటు చేశారు.

నూరుశాతం సర్వే నిర్వహించాలి

ఒంగోలు(కలెక్టరేట్), మే 4 : జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో లార్వాపై సర్వేను నూరుశాతం చేసేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక మలేరియాఅధికారి కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎన్‌ఎంలు, ఆశాలు, వలంటీర్లు సెక్రటేరియల్ సిబ్బంది నూరుశాతం హాజరు కావాలన్నారు. గ్రామ, పట్టణాల్లో ప్రతిగృహంలో సర్వే చేసి ఏమైనా లార్వాలను గుర్తిస్తే వాటినింటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగుకాలువల్లో ఉన్న చెత్తను తొలగింపుతో పాటు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులలు ల్యాబ్ దగ్గరకు మర్యాదపూర్వకంగా సిబ్బంది నడుచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మానస, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సురేష్‌కుమార్

నేడు సంగీత స్వరమాల

ఒంగోలు(కల్చరల్), మే 4: పీఎం. సాంస్కృతిక సేవాసంస్థ కొప్పోలు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సంగీత స్వరమాల నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ సీహెచ్.మల్లికార్జున రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూము ఆవరణలో జరిగే కార్యక్రమంలో సంగీతాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



వైసీపీఎన్నికల ప్రచారర్యాలీలో ప్రభుత్వ వైన్‌షాప్‌సూపర్ వైజర్ మందా శ్యామేల్

వైసీపీ ప్రచారంలో ప్రభుత్వ వైన్‌షాప్ సూపర్‌వైజర్

తాళ్లూరు, మే 4 : ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు ఉద్యోగులే కాదు.. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం తీసుకుంటున్న ఎవరైనా దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలను మండలంలోని పలువురు బేఖాతర్ చేస్తున్నారు. బొద్దికూరపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి దర్శి వైసీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ఆ గ్రామానికి చెందిన ప్రభుత్వ వైన్‌షాప్ సూపర్‌వైజర్ మందా శ్యామేల్ ప్రచారంలో పాల్గొన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.



కలెక్టర్ బంగ్లా ఎదురుగానే వైసీపీ హోర్డింగ్

అధికారం మాదే., మమ్మల్ని అడిగేది ఎవరు అన్నట్లు వైసీపీ నేతలు బరితెగించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా అనుమతి లేకుండా రాజకీయ పార్టీల హోర్డింగ్‌లు ఉండకూడదన్న నిబంధనలు ఉల్లంఘించారు. ఏకంగా ఒంగోలులోని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బంగ్లా ఎదురుగానే జగన్ బొమ్మతో ఉన్న వైసీపీ సిద్ధం హోర్డింగ్‌ను ఏర్పాటు చేశారు. వాస్తవానికి నగరంలో 19 ప్రాంతాల్లో ఒక్కో హోర్డింగ్‌కు అనుమతులు తీసుకున్నారు. అనధికారకంగా అంతకుమించి ఏర్పాటు చేశారు. అయితే అధికారులు మాత్రం వాటిజోలికెళ్లకపోవడం విమర్శలకు తావిస్తుంది - ఒంగోలు (కార్పొరేషన్)



పోస్టల్ బ్యాలెట్‌కు వచ్చిన ఉద్యోగులు

అధికారుల అలక్ష్యం.. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఆలస్యం

మార్కాపురం, మే 4 : స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజైన శనివారం సిబ్బంది అవగాహన లోపంతో ఉద్యోగులు వచ్చే సమయానికి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు పూర్తికాలేదు. గంటన్నర ఆలస్యంగా ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైంది. ఎండదెబ్బకు పలువురు వెనుదిరిగారు. విషయం తెలుసుకున్న టీడీపీ అభ్యర్థి నారాయణరెడ్డి వచ్చి త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్వో రాహుల్ మీనాను కోరారు. తొలిరోజు 603 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇప్పటికీ 23 శాతం ఓట్లు నమోదయ్యాయి.



బ్రోచర్ విడుదల చేస్తున్న కందుల నారాయణరెడ్డి

ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలు

యువతకు ఎన్నారై టీడీపీ విభాగం వాగ్దానం : మాజీ ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, మే 4: రానున్న ఐదేళ్లలో లక్ష మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎన్నారై టీడీపీ విభాగం పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని కందుల నివాసంలో ఎన్నారై టీడీపీకి సంబంధించిన బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూడాలంటే భయపడే పరిస్థితి నెలకొందని చెప్పారు. ఎన్నారై టీడీపీ ప్రతినిధి జలసాని కిశోర్‌బాబు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు స్ఫూర్తితో యూరప్‌లోని ఎన్నారైలు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చారన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధిలేదని చెప్పారు. టీడీపీ సైకిల్‌కు ఒక చక్రం అభివృద్ధి, రెండో చక్రం సంక్షేమమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాపారాలన్నీ కుంటుపడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో యువత వలసబాట పడుతోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎన్నారై టీడీపీ కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో 24 గంటలూ సేవలందించనున్నట్లు తెలిపారు. యువతకు మార్గదర్శకత్వం, శిక్షణ, సమాచార నైపుణాలు మెరుగుపడేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.బాదం రవిరెడ్డి, అశోక్‌రెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.



స్వతంత్ర అభ్యర్థి వినూత్న ప్రచారం

అద్దంకి, మే 4 : అద్దంకి అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మందా శ్రీనివాసరావు వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన మందా శ్రీనివాసరావు బీటెక్ పూర్తి చేసి కొంతకాలం ఉద్యోగం చేశారు. ప్రస్తుతం నిరుద్యోగిగా ఉన్న శ్రీనివాసరావు అద్దంకి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. కేటాయించిన గుర్తు విజిల్‌ను ఊదుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా తన ఎన్నికల హామీలను అట్టలపై సొంత రాతతో రాసుకొని ఒంటిపై రెండు వైపులా తగిలించుకొని ప్రచారం చేస్తున్నారు. వినూత్న ప్రచారం ఆకట్టుకుంటుంది.


కట్టప్పలు, కోవర్టుల గుబులు..!

చీరాల, మే 4 : ఎన్నికల వేళ రాజకీయ కట్టప్పలు, కోవర్టులు ఎవరనే అంశంపై మూడు ప్రధాన పార్టీల్లో చర్చ జరుగుతోంది. ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉంటారో అర్థం కాకుండా పలువురు ద్వితీయశ్రేణి నాయకులు వ్యవహారం ఉండటం అందుకు కారణం. కొత్తగా పార్టీలో చేరిన వారికి ఏ బాధ్యతలు అప్పగించాలి.. ముందు నుంచీ ఉన్నవారికి ఏ బాధ్యతలు అప్పగించాలనే అంశాలపై మల్లగుల్లాలు పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం చీరాల నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీల పరిస్థితి ఇలానే ఉంది. ఎన్నికల వేళ రాజకీయ నిరుద్యోగులందరికీ ఉపాధి దొరుకుతోంది. అలాంటి వారి పక్కచూపులు, వారి అడుగులపై ఆయా పార్టీల అభ్యర్థులు దృష్టి సారించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే రాజకీయ కట్టప్పలు, కోవర్టులుగా వ్యవహరించే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. లేదంటే పుట్టి మునుగుతామని ముఖ్య నాయకుల అంతరంగిక సమావేశాల్లో చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. మొత్తమ్మీద రాజకీయ కట్టప్పలకు, కోవర్టులకు గిరాకీ పెరిగిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిణామాలు ఎవరికి లాభిస్తాయి, ఎవరికి నష్టం కలిగిస్తాయనే అంశం ఎన్నికల ఫలితాల తరువాత కాని తేలదంటున్నారు.

జన కేతనం



ట్రాక్టర్లపై వస్తున్న అభిమానం



దర్శిలో ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు

మన గెలుపును ఆపలేరు..

మీ భరోసానే మాకు రక్ష

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

ఆ సత్తా చంద్రబాబుకే ఉంది

దర్శి ప్రజాగళం సభలో

టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట

దర్శి, మే 4 : జిల్లాలో ఉన్న వెలిగొండ, పాలేరు తదితర పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే సత్తా టీడీపీ అధినేత చంద్రబాబుకే ఉందని ఒంగోలు టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి చెప్పారు. దర్శిలో శనివారం జరిగిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దొనకొండలో పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. అన్ని వసతులు పూర్తి చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసే సమయానికి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో దానిని పట్టించుకోకుండా మూలనపడేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే చంద్రబాబు సారథ్యంలో ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటై యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైను నిర్మాణం కూడా 2014లో చంద్రబాబు చొరవతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైల్వే నిర్మాణం పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు రైల్వే రవాణా సౌకర్యం కల్పించాలని బాబుకు విజ్ఞప్తి చేశారు.



చంద్రబాబు సభలో మాట్లాడుతున్న మాగుంట, పక్కన లక్ష్మి, బాలాజీ,రాఘవరెడ్డి

నిస్వార్థ సేవలందిస్తా

దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ లక్ష్మి

దర్శి అసెంబ్లీ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తానని చెప్పారు. వైద్య వృత్తిలో ఉన్న తనకు అసెంబ్లీ సీటు ఇచ్చి దర్శి ప్రాంతానికి ప్రజాసేవ చేసే అదృష్టం కల్పించిన బాబుకు ధన్యవాదాలు తెలిపారు. మా తాత దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు, మా తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే నర్సయ్య, మా బాబాయి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారసురాలిగా వారి ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు ప్రోత్సాహంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తాగు, సాగునీటి సమస్యతో ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఉన్నత విద్య చదువుకునే అవకాశాలు లేక యువత ఇబ్బంది పడుతోందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఎమ్మెల్యే రవికుమార్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బాలాజీ, నారపుశెట్టి పాపారావు, ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాగుంట రాఘవరెడ్డి, జనసేన ఇన్‌చార్జి వెంకట్, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ పిచ్చయ్య, చిట్టే వెంకటేశ్వర్లు, పి. నెమలయ్య, నాగులపాటి శివకోటేశ్వరరావు, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



యువతే కొండంత అండగా...



అడుగో చంద్రన్న



నే విజిలేస్తే...



చంద్రన్నా...



మీరే మా భవిష్యత్తు



జె బ్రాండ్‌ను రద్దు చేయండి

టీడీపీ గెలుపు కోరుతూ ఇంటింటా విస్తృత ప్రచారం

చంద్రబాబు సీఎం అయితేనే అందరి భవిష్యత్తుకు భద్రత

ఓటర్లను కలిసి వివరిస్తున్న మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు

ఒంగోలు(కలెక్టరేట్), మే 4 : టీడీపీ కూటమి అభ్యర్థులు గెలుపు కోసం మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ గెలుపు అవసరాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రంతో పాటు ప్రజల భవిష్యత్తుకు భద్రత ఉంటుందని నొక్కిచెబుతున్నారు. ఒంగోలు టీడీపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, దామచర్ల జనార్దన్ గెలుపు కోసం మాగుంట కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శనివారం 9వ డివిజన్ పరిధిలో ఈ ప్రచారాన్ని నిర్వహించారు. మాగుంట మరదలు సహనారెడ్డి, చెల్లెలు సుధ, సంధ్య, మరదళ్లు జ్యోత్స్న, కీర్తి, దామచర్ల జనార్దన్ సోదరి మాధవి, కుమార్తె అనిషా లక్ష్మి, మరదలు డాక్టర్ హిమబిందులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌లో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్‌లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికీ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.



9వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాగుంట కుటుంబ సభ్యులు

పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్

ఒంగోలు(విద్య), మే 4 : సాధారణ ఎన్నికల విధులకు నియమితులైన అధికారులు, ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనేందుకు ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్(ప్రత్యేక సాధారణ సెలవు) మంజూరు చేస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగుల ఇళ్లకు పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్లను పంపించేవారు. ఈసారి ఆ విధానం మార్చారు. దీంతో వారు ఇబ్బందులు పడకుండా వారికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేశారు. సంబంధిత అధికారులు ఎన్నికల విధులకు నియమితులైన వారికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.



మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం

● టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ● కొనకనమిట్ల మండలంలో ఎన్నికల ప్రచారం


మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

కొనకనమిట్ల, మే 4 : టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి తీరుతామని ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని సిద్ధవరం, చినారికట్ల, పెదారికట్ల, గ్రామాల్లో శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వెలుగొండ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రచారం ప్రారంభించారు. పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని చెప్పారు. మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసి తీరుతామన్నారు. దీంతో ఈ ప్రాంత వ్యాపారులు రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. యువతకు ఉద్యోగాలు విరివిగా వచ్చే అవకాశం ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల పెట్టుబడి నిధికింద ఏడాదికి రూ.20వేలు, మహిళకు నెలకు రూ.1500, సంవత్సరానికి మూడు గ్యాస్‌సిలెండర్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ రక్షణ చట్టంలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఉమ్మడి పార్టీ అమలు చేయనున్నట్లు తెలిపారు. కనుక ఉమ్మడి అభ్యర్థులు కందుల నారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాసరెడ్డిలకు రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా వాగుమడుగు గ్రామంలో ఇంటింటికి ప్రజాగళం కార్యక్రమాన్ని కందుల కుమార్తె నందినిరెడ్డి నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొనకనమిట్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు టీడీపీలో చేరిక

మండలంలోని సిద్ధవరం గ్రామంలో వైసీపీ నుంచి 30 కుటుంబాలు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో శనివారం టీడీపీలో చేరాయి. గ్రామంలోని ఎంపీటీసీ మాజీ సభ్యుడు బారా ఇమామ్ ఆయన అనుచరులు నలమూరి మోహన్‌రావు, మరో 12 కుటుంబాల వారు, పద్మశాలిలు 15 కుటుంబాలు, విశ్వబ్రహ్మణులు రెండు కుటుంబాలు, టీడీపీలో చేరాయి. టీడీపీకి మద్దతుగా నిలువనున్నట్లు వారు తెలిపారు.

పొదిలి : మండలంలోని జువ్వలేరు గ్రామంలో ఇంటింటికి మన కందుల కార్యక్రమాన్ని కందుల తనయుడు విఘ్నేష్‌రెడ్డి నిర్వహించారు. అదేవిధంగా పొదిలి పట్టణంలో 11వ వార్డులో కందుల సోదరి లక్ష్మీ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యకర్తలందరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. జనసేన, బీజేపీలు బలపరిచిన ఉమ్మడి మార్కాపురం టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిలు పోటి చేస్తున్నారని తెలిపారు. కనుక వారిని సైకిల్ గుర్తపై మీపవిత్రమైన ఓటును వేసి వేయించేందుకు ప్రతి ఒక్కరు అలుపెరుగని కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రజలు, యువత జీవితాలు బాగుండాలంటే టీడీపి గెలుపుతోపాటు చంద్రబాబునాయుడు పాలన రావాలన్నారు. ప్రస్తుతం వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలో ఉందన్నారు. అభివృద్ధి కనుచూపు మేరలో కనబడటం లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధితోపాటు సూపర్‌సిక్స్ పథకాలను చంద్రబాబునాయుడు ప్రజలకు అందించనున్నట్లు చెప్పారు. కనుక రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబునాయుడి పాలన రావాలని ఆయన కోరారు. చంద్రబాబుతోనే రాష్ట్రానికి, యువతకు భరోసా ఉంటుందన్నారు. కనుక ఒంగోలు ఎంపీ అభ్యర్థిని, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జువ్వలేరు గ్రామం నుండి 20 వైసీపీ కుటుంబాలు విఘ్నేష్‌రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ గెలుపుకు కృషిచేయాలని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిదంగా కొష్టాలపల్లి గ్రామం నుండి కందుల సమక్షంలో 5 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని పార్టీ కండువాలు వేసి కందుల నారాయణరెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జువ్వలేరు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన జువ్వలేరు గ్రామస్థులు


విద్యాకమిటీ చైర్మన్ నరసింహారావును పార్టీలోకి ఆహ్వానిస్తన్న నారాయణరెడ్డి

పొదిలి, మే 4 : మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన విద్యాకమిటీ చైర్మన్ రెడ్డెబోయిన నరసింహారావు తన అనుచరులతో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. శనివారం మార్కాపురం ఉమ్మడి టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరినవారు రెడ్డెబోయిన శ్రీనివాస్‌యాదవ్, యరముడి చిన్నసుబ్బారావు, యరముడి సుబ్బయ్యలతోపాటు మరికొంత మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని కందుల నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ గెలుపుకోసం పట్టుదలతో కృషి చేయాలని ఆయన సూచించారు. వీరితోపాటు టీడీపీ గ్రామ నాయకులు వెంకట్రావ్ యాదవ్, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డిలు ఉన్నారు.

అవీ..ఇవీ..

గంటవానిపల్లెలో ఉచిత వైద్య శిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

పెద్ద దోర్నాల, మే 4: మండలంలోని గంటవానిపల్లె గ్రామంలో ముత్తూట్ ఎం జార్జి ఫౌండేషన్ సహకారంతో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో లివర్, కిడ్నీలు, షుగర్, బీపీ, హార్ట్ సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది రేణుకాదేవి, తిరుమలయ్య, రాణి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్యలో ప్రవేశాలకు ఆహ్వానం

పెద్ద దోర్నాల, మే 4: దోర్నాల ఏకలవ్య గురుకుల ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పీ శ్యామూల్ జోబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ విధానంలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈపీ గ్రూపుల్లో మిగిలిన సీట్ల భర్తీకి 2024లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 18వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఏకలవ్య కళాశాలలో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు.

అభివృద్ధిని మరచిన వైసీపీ: కాంగ్రెస్

గిద్దలూరు, మే 4 : ఒక్కసారి అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని మరచిందని, దోచుకోవడం, దాచుకోవడం చేసిందని కాంగ్రెస్ అభ్యర్థి పగడాల పెద్దరంగస్వామి విమర్శించారు. మండలంలోని నరవ, పొదలకొండపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం బటన్ నొక్కుడుకు ప్రాధాన్యత ఇవ్వడం మినహా గ్రామాలలో నెలకొన్న చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. ఇసుక, మద్యం, ఖనిజాల కుంభకోణాల్లో వైసీపీ మునిగిపోయిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కుతుందని, తద్వారా పరిశ్రమలు వచ్చి ఉపాది అవకాశాలు మెరుగుపడతాయని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా టిప్పు సుల్తాన్ వర్ధంతి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

మార్కాపురం వన్ టౌన్, మే 4: మైసూర్ పులి టిప్పుసుల్తాన్ 225వ వర్ధంతి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో యునైటెడ్ ఫోరం ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చరిత్రకారులు నసీర్ అహమ్మద్ రచించిన టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పుసుల్తాన్ పుస్తకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అష్రఫ్ అలీ, నన్నె సాహెబ్, న్యాయవాది మతీన్ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన


పనులను పరిశీలిస్తున్న డీపీవో సుభద్ర

పొదిలి, మే 4 : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను డీపీవో సుభద్ర శనివారం పరిశీలించారు. కట్టుబడిలో నాణ్యతను, పనుల వేగవంతంగా జరుగుతున్నాయా..? లేదా..? అనే విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పనులు ఆలస్యం కావడానికి కారణాలను అడిగారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు.

చంద్రబాబుతోనే ముస్లింల అభ్యున్నతి

● టీడీపీ పట్టణ అధ్యక్షుడు మౌలాలీ


ప్రచారం నిర్వహిస్తున్న మాజీకౌన్సిలర్ మర్రి ఝాన్సీ

మార్కాపురం, మే 4: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే ముస్లిం అభ్యున్నతి సాధ్యమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలీ అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో మహిళలు, ముస్లింలు 32వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ ముస్లింల కోసం చంద్రబాబునాయుడు అమలు చేసిన దుల్హన్, రంజాన్ తోఫా పథకాలను సైకో జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ముస్లింలకు అన్నిరంగాలలో చేయూత నిస్తున్న నారా చంద్రబాబునాయుడిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మాజీ కౌన్సిలర్ మర్రి ఝాన్సీరాణి మాట్లాడుతూ మహిళల రక్షణకు, ఆర్థిక స్వావలంబనకు టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు షేక్ గులాబ్, పఠాన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో 100 కుటుంబాలు చేరిక

● పాల్గొన్న టీడీపీ ,జనసేన నాయకులు


మాట్లాడుతున్న మాగుంట శ్రీనివాసులరెడ్డి

పుల్లలచెరువు, మే 4: మండలంలోని వైసీపీ నుంచి జనసేనలోకి భారీ చేరికలు జరిగాయి. శనివారం మండలంలోని మర్రివేముల లో వైసీపీపై విరక్తి చెంది జనసేనపై చేరిన 100 కుంటుంబాలకు జనసేన, టీడీపీ నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పుల్లలచెరువు ఎస్సీ పాలెం నుంచి 30 కుటుంబాలు వైసీపీని విడి టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా ,ఒంగోలు జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం గ్రామంలో అభివృద్ధి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో వ్యవస్థలు నాశనం అయ్యాయని అన్నారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పవన్‌కల్యాణ్ లాంటి మంచి నాయకుడు ఉండటం మనకు అదృష్టం అని అన్నారు. కార్యక్రమంలో డాక్టరు మన్నె రవీంద్ర, జనసేన రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, ఇమ్మడి కాశినాథ్, టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, టీడీపీ మండల నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, జనసేన అధ్యక్షుడు కోటారి అచ్చయ్య, నాయకులు కాకర్ల కోటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

గిద్దలూరు, మే 4 : మండలంలోని పెద్దచెరువు గ్రామంలో షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. వై.చెంచయ్య అనే వ్యక్తి ఇళ్లు షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి కాలిపోగా ఇంట్లో దాచిన రూ.65వేల నగదుతోపాటు ఇంటి బయట పార్కుచేసిన మోటార్‌సైకిల్, ఇంట్లో సామాగ్రి కాలిపోయాయి. మంటలు చెలరేగిన సమయంలో ఇంట్లో ఐదునెలల చిన్నారి నిద్రిస్తుండగా వెంటనే ఆ చిన్నారిని బయటకు తేవడంతో ప్రాణనష్టం తప్పింది.

వైసీపీకి ప్రజలు బుద్ధిచెప్పాలి

● టీడీపీ కూటమి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు


రంగన్నపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న టీడీపీ కూటమి నేతలు

పుల్లలచెరువు, మే 4 : ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించి వైసీపీకి బుద్ధి చెప్పాలని ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు అన్నారు.శనివారం పుల్లలచెరువు మండలం రంగనపాలెం, కుందంపల్లిలో ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చంటి బిడ్డలాంటి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాలని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని అన్నారు.వెలిగొండ తీగలేరు 5 కు పుల్లలచెరువు చిన్న కండ్లేరు అనుసంధానం చేస్తామన్న హామీ ఎమైందని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వెలిగొండను పూర్తి చేసి ప్రతి గ్రామానికి తాగు నీరు, సాగు నీరు అందిస్తామని అన్నారు.వెలిగొండ పూర్తి చేయని వైసీపీకి ఓటు అడిగే హక్కులేదని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వృద్ధులకు నెలకు 4వేల ఫించను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాసు సిలిండర్లు, నిరుద్యోగులకు రూ.3 వేల భృతి, 18 నుంచి 60 ఏళ్ల లోపు ప్రతి మహిళకు రూ.1500 అందజేస్తారని అన్నారు. ఎన్నికల్లో టీడీపీకి మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జేడ్పీ ఉపాధ్యాక్షుడు డాక్టరు మన్నె రవీంద్ర, టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, టీడీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, శనగా నారాయణరెడ్డి,సర్పంచి కోల్లిపాటి శ్రీనివాస్, భైపునేని చిన్న వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలోకి 30 కుటుంబాలు చేరిక


టీడీపీలో చేరిన నేతలు

త్రిపురాంతకం, మే 4: మండల కేంద్రం త్రిపురాంతకం లోని 30 బీసీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. ఎర్రగొండపాలెం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరినవారికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మేనిఫెస్టో చూసిన ప్రజలు, ఆయనపై నమ్మకంతో టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయండి

టీడీపీ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి


టీడీపీలోకి కార్యకర్తలను ఆహ్వానిస్తున్న అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, మే 4 : రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి అభివృద్ధికి ఓటువేయాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు. శనివారం టీడీపీ కార్యాలయంలో వెల్లంపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, సచివాలయ కన్వీనర్ వీరంరెడ్డి హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరికి ముత్తుముల అశోక్‌రెడ్డి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వైసీపీ పాలనలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, ఫించన్‌దారులు అవమానాలు ఎదుర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మీరు ఎక్కడైతే అవమానాన్ని ఎదుర్కొన్నారో అక్కడే గౌరవం దక్కేలా చేస్తాం అని గిద్దలూరు టీడీపీ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. టీడీపీ హయాంలోనే ఉద్యోగ, ఉపాధ్యాయ, ఫించనర్లకు 1వ తేదీనే వేతనాలు, ఫించన్లు అందేవన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నెలదాటి రోజులు గడుస్తున్నా అందే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి మాగుంట పరిశీలకులు శైలేష్ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గర్రె శ్రీనాథ్, కో-ఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్దన్‌లు ఉన్నారు.

అశోక్‌రెడ్డిని గెలిపించుకుందాం

సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించాలని అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల, సోదరి గీత లు పిలుపునిచ్చారు. శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గిద్దలూరు మండలం ముండ్లపాడు పంచాయతీలోని బురుజుపల్లె గ్రామంలో పుష్పలీల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె గ్రామంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మానిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ముత్తుముల అశోక్‌రెడ్డికి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట పట్టణ కౌన్సిలర్ పాలుగుళ్ల శ్రీదేవి, స్థానిక టీడీపీ నాయకులు ఉన్నారు.

రాచర్ల మండలం గౌతవరం గ్రామంలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరి గీత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి అశోక్‌రెడ్డి శాసనసభ్యునిగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తన సోదరుడు స్థానికంగా ఉంటూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని గీత ఓటర్లకు వివరించారు. ప్రచారంలో టీడీపీ మండల అధ్యక్షుడు కటికె యోగానంద్, జీవనేశ్వర్‌రెడ్డి ఉన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ముత్తుముల పుష్పలీల, గౌతవరంలో అశోక్‌రెడ్డి సోదరి గీత ప్రచారం

807 ఓట్లు పోలింగ్

గిద్దలూరు, మే 4 : నియోజకవర్గంలో తొలిరోజు 807 పోస్టల్ ఓట్లు పోలయ్యాయి. దీంతో 21.6శాతం ఓట్లు పోలైనట్లయింది. హోం ఓటింగ్ 295 ఉండగా 88 మంది వృద్ధులు, దివ్యాంగులు తొలిరోజు తమ ఇళ్ల వద్దనే పోలింగ్‌లో పాల్గొన్నారు. 3083 మంది ఉద్యోగులకు పోస్టల్ బాలెట్లు ఉండగా గిద్దలూరు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులో తొలిరోజు 705 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యవసర విభాగాలకు చెందిన ఉద్యోగులు 394 మంది ఉండగా కేవలం 14 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 3772 మంది ఓట్లకు అన్ని విభాగాలు కలిపి 807 ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి తెలిపారు. ఎన్నికల ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ ఆఫీసర్ మయూర్ కె మెహత బాలికోన్నత పాఠశాలలో జరిగిన పోస్టల్ ఓటింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.


ఎన్నికలను పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్

తెరలేచిన ప్రలోభాలు

● నిన్నటి వరకు గిఫ్టులు, ముఖ్య నాయకులకు ముడుపులు
● ప్రస్తుతం విందులతో ఓట్లకు ఎరవేస్తున్న వైనం



'మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే ఓట్లు వేసి మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి' ఇవీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి సభలో చెబుతున్న మాటలు. మరోవైపు 'ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాం' ఇలా అధికార పార్టీ నాయకులు ఉదరగొడుతున్నారు.

మార్కాపురం మే 4: క్షేత్రస్థాయిలో వాస్తవం పరిశీలిస్తే వైసీపీ ప్రభుత్వ పాలనతో మా గ్రామాలు, నియోజకవర్గం ఏం అభివృద్ధి చెందాయంటూ అధికార పార్టీ అభ్యర్థులను ప్రచారంలో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మీకు మద్దతిచ్చేదిలేదంటూ తెగేసి చెబుతున్నారు. దీంతో బరిలో నిలిచిన అభ్యర్థులు దిక్కుతోచక ఎలాగైనా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రలోభాల పర్వానికి తెరలేపుతున్నారు. ముఖ్యంగా పశ్చిమ ప్రకాశంలోని ఓ కీలక నియోజకవర్గంలో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టి చురుగ్గా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పలు రంగాలకు చెందిన వారిని, సామాజిక వర్గాలు, ఎన్నికల్లో ముఖ్యపాత్ర పోషించే పలువురిని ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ముందు కానుకలతో ఎరవేస్తున్నారు. కుదరకుంటే విందులతో ఉర్రూతలూగిస్తున్నారు. అయినా లొంగకుంటే నోట్ల కట్టలతో కట్టిపడేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలా ఒకటేమిటి అధికార పార్టీ అభ్యర్థి చేయని ప్రయత్నమే లేదంటే అతిశయోక్తికాదు.

ముఖ్యులకు ముడుపులతో ప్రారంభం

నియోజకవర్గానికి కొత్తగా వచ్చిన ఆ అభ్యర్థికి ఆదిలోనే హంసపాదులా ఇక్కడి కేడర్ నుంచి మద్దతు కరువైంది. విషయం గ్రహించిన ఆ నాయకుడు పట్టణం, మండలం, గ్రామస్థాయిల్లో ప్రజా ప్రతినిధులు, ముఖ్య భూమిక పోషించేవాళ్లకు వారిస్థాయికి అనుగుణంగా ప్యాకేజీలు ప్రకటించారు. ముందుగా కొంతమొత్తం ముట్టజెప్పారు. వాయిదాల పద్ధతిలో వారికి మిగిలిన పైకం అందజేస్తున్నారు. ఈ విధంగా నియోజకవర్గ అభ్యర్థి వారిని ప్రసన్నం చేసుకోగలిగారు. కానీ గ్రామాల్లోకి వెళ్లిన తర్వాత అసలుసిసలైన ప్రతిబంధకాలు ఎదురయ్యాయి. మీరు మా వార్డులకు, గ్రామాలకు ప్రచారానికి వస్తే మేము ఖర్చుపెట్టం అదేదో మీరు భరించాలి అని తెగేసి చెప్పారు. దీంతో ప్రచారానికి అయ్యే మొత్తం ఖర్చును ఆయా వార్డులు, గ్రామాల నాయకులకు ముందుగానే పంపించి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. గతంలో ఇలాంటి రాజకీయాలు ఎన్నడూ చూడలేదంటూ పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.

పలు రంగాల వారికి కానుకలు

నియోజకవర్గ పరిధిలోని పలు కీలక రంగాలకు చెందిన వారిని ప్రసన్నం చేసుకునేందుకు బరిలో నిలిచిన అభ్యర్థి తాయిలాల రూపంలో కానుకల పంపిణీకి తెరలేపాడు. వారి స్థాయికి తగిన విధంగా దుస్తులు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను అందిస్తున్నాడు. కొన్ని ప్రాంతాలో కొందరికే కానుకలు ఇవ్వడం ఏంటి మేమేం తక్కువ తిన్నామా..? అని అడ్డం తిరిగారు. దీంతో కక్కలేక మింగలేక మూడో కంటికి తెలియకుండా ప్రశ్నించిన వారికి కూడా అందజేసి వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు.

ఆత్మీయ సమావేశాల మాటున విందులు

కొద్దిరోజులుగా కొన్ని సామాజిక వర్గాల్లో పట్టుకోల్పోతున్నామని భావించిన సదరు అభ్యర్థి పట్టణంలోని రెండు లాడ్జీలను ఎంపికచేసుకుని రాత్రి వేళల్లో విందులు ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ కొద్దిసేపు ప్రసంగాలు చేసిన తర్వాత వచ్చిన వారికి ఫూటుగా మద్యం పట్టిస్తున్నారు. అనంతరం అన్ని రకాల పసందైన విందు భోజనం వారికి ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాక వారిని ఇళ్లవద్దకు చేర్చేందుకు వాహనాలను కూడా ఏర్పాటు చేయడం గమనార్హం.

చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు నాలుగు మాత్రమే చిన్నపాటి కేసులు మాత్రమే నమోదయ్యాయి. అంతకు మినహా ఇలాంటి ప్రలోభాలకు చెక్ పెట్టేందుకు కనీస చర్యలు తీసుకున్న పాపానపోలేదు. దీంతో అధికార పార్టీ అభ్యర్థి యథేచ్ఛగా డబ్బులు వెదజల్లుతూ ఓట్ల వేట కొనసాగిస్తున్నారు. పశ్చిమ ప్రకాశంలోని సదరు కీలక నియోజకవర్గంలో పోలీసులు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ మొద్దు నిద్ర వీడి జరుగుతున్న తంతును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకుంటే మరింతగా రెచ్చిపోయే ప్రమాదం లేకపోలేదు.

చంద్రబాబు సభ సూపర్ సక్సెస్

» వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

» కిక్కిరిసిన దర్శి పట్టణ వీధులు

» ఉత్సాహంతో కేరింతలు కొట్టిన యువత

దర్శి, మే 4 : ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం దర్శిలో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్న ప్రజాగళం ప్రచార యాత్ర సభ సూపర్ సక్సెస్ అయింది. నియోజకవర్గ నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు వేలాదిమంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మండుటెండను సహితం లెక్క చేయకుండా మహిళలు, చిన్నారులు, వృద్ధులు అధిక సంఖ్యలో సభకు హాజరుకావటం విశేషం. అన్నీ మండలాల నుంచి స్వచ్ఛందంగా వేలాదిమంది చంద్రబాబు సభకు హాజరుకావటంతో క్యాడర్‌లో ఉత్సాహం ఉప్పొంగింది. అధినేత చంద్రబాబు ప్రసంగాన్ని ఆసక్తిగా వినటంతో పాటు కొన్ని సందర్భాల్లో విక్టరీ చూపుతూ కేరింతలు కొట్టారు. వైసీపీ పాలకులను విమర్శించినప్పుడు, సీఎం జగన్ అవినీతి అక్రమాల గుర్చి ప్రస్తావించినప్పుడు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది. చంద్రబాబు ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ అవునా, కాదా అంటూ ప్రజల నుంచే సమాదానాలు రాబట్టారు. మండుటెండలో సహితం చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. టీడీపీ సభ విజయవంతం కావటంతో వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించటం ఖాయమని క్యాడర్ బావిస్తున్నారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న దర్శి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పక్కన డాక్టర్ లలిత్‌సాగర్, ఎంపీ అభ్యర్థి మాగుంట



సభలో కేరింతలు కొడుతున్న యువకులు

పర్యటన సాగింది ఇలా..

టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో బాగంగా హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12.10 నిమిషాలకు హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయ్యారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో వాహనంలో దర్శి పట్టణంలోని సభావేధిక వద్దకు 3 కిలోమీటర్లు ప్రత్యేక వాహనంలో వచ్చారు. మధ్యాహ్నం 12.30 గంట లకు సభ ప్రారంభమైంది. ముందుగా దర్శి అసెంబ్లీ టీ డీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, అనంతరం ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ప్రసం గించారు ఆతర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు 40 నిమి షాలు ప్రసంగించారు. 1.30 గంటలకు సభ ముగిసింది. అనంతరం హెలిప్యాడ్ వద్దకు వెళ్లి అక్కడ ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులో బస చేశారు.

అనంతరం ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, దర్శి అసెంబ్లీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి అశోక్‌రెడ్డి తదితరులతో కొద్దిసేపు మాట్లాడారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో చివరి దశలో ముమ్మర ప్రచారం, పోలింగ్ తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిసింది అనంతరం 3.10 నిమిషాలకు హెలికాప్టర్‌లో నూజివీడు బయలుదేరి వెళ్లారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు

బాబు సభకు భారీగా తరలిన తెలుగుతమ్ముళ్లు

కురిచేడు, మే 4: దర్శిలో ఏర్పాటుచేసిన చంద్రబాబు సభకు కురిచేడు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివెళ్లారు. ట్రాక్టర్లు, లారీలు, ఆటోలలో నాలుగు వేలమంది వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు దర్శికి వెళ్లారు. చంద్రబాబు సభ అనంతరం కార్యకర్తల్లో జోష్ కనపడింది. ఈసారి మహిళలు సహితం పెద్దసంఖ్యలో తరలివెళ్లారు.

తాళ్లూరు: చంద్రబాబు దర్శిలో పాల్గొన్న ప్రజాగళం కార్యక్రమానికి తాళ్లూరు మండలం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాలనుంచి వాహనాలు, మోటార్ సైకిళ్లపై వెళ్లారు. మహిళలు అధిక సంఖ్యలో ట్రాక్టర్లలో సభకు తరలి వెళ్లారు.

ముండ్లమూరు: దర్శి పట్టణంలో చంద్రబాబు సభకు ముండ్లమూరు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిశెల్లారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి చంద్రబాబు సభకు అన్నివర్గాలకు చెందిన ప్రజలు వెళ్లారు. సభకు అనూహ్య స్పందన రావడంతో టీడీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.



టీడీపీ అధినేత చంద్రబాబుకు వినతి ప్రతం అందజేస్తున్న రాష్ట్ర పాస్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు కలతోటి బాబురావు

పాస్టర్ల సమస్యలను పరిష్కరించాలి

దర్శి మే 4: దర్శి పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర పాస్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు కలతోటి బాబూరావు టీడీపీ అధినేత చంద్రబాబును కోరారు. శనివారం దర్శిలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ క్రిస్టియన్, మైనారిటీ కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్లు కేటాయించి అన్నివిధాలుగా వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం అందజేస్తున్న గౌరవవేతనం రూ.5వేలను అలాగే కొనసాగిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. చంద్రబాబు పూర్తి భరోసా ఇవ్వటం పట్ల బాబూరావు ధన్యవాదాలు తలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు కంకణాల వెంకట్రావు, మిరియం మనోహర్, కలతోటి ఉదయదాస్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని తరిమికొట్టాలి

పామూరు, మే 4: ఓటు అనే ఆయుధంతో వైసీపీని తరిమికొట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కొత్తపల్లి, రఘునాధపురం గ్రామస్థులతో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి పాలన చేస్తున్నారన్నారు. ఈఎన్నికల్లో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా ఉగ్రను, ఎంపీగా మాగుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న డాక్టర్ మన్నె రవీంద్ర

దొనకొండ, మే 4: దర్శి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో సైనికుల్లా పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ మన్నె రవీంద్ర పిలుపునిచ్చారు. తన స్నేహితుడైన దివంగత షేక్ అబ్దుల్‌ఖాదర్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు శనివారం ఆయన దొనకొండలోని వారి ఇంటికి విచ్చేశారు. ఖాదర్ భార్య ఆసియా, కుమారుడు హబీబ్‌లను పరామర్శించారు. ఈసందర్భంగా డాక్టర్ రవీంద్రను కలిసిన మాజీ జడ్పీటీసీ పులిమి రమణాయాదవ్, టీడీపీ, జనసేన నాయకులు పులిమి శ్రీరాములు, పఠాన్ షఫీఉల్లాఖాన్(బాజీ), బండారు వెంకట్, టైలర్ల సంఘం ప్రతినిధులు మరికొందరు ఆయన్ను కలవగా అనేక విషయాలు చర్చించారు. వారిని ఉద్దేశించి డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును గుర్తించి ప్రతిఒక్కరూ టీడీపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని డాక్టర్ రవీంద్ర కోరారు.

టీడీపీలో కొనసాగుతున్న వలసలు

పామూరు, మే 4: పామూరు, సీఎస్‌పురం, మండలాల్లో టీడీపీలోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. అధికార వైసీపీని వీడి ఉగ్రపై నమ్మకంతో టీడీపీలో చేరుతున్న వారిసంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. మండలంలోని తూర్పుకట్టకిందపల్లి గ్రామంలో మండల మాజీవైస్ ఎంపీపీ నీరుకట్టు హరిప్రసాద్ టీడీపీలో చేరారు. టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జి.దశరథరామయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు సమక్షంలో పార్టీలో చేరారు, హరిప్రసాద్‌తో పాటు ఉపసర్పంచ్ యర్రంశెట్టి సంపూర్ణ, వార్డు సభ్యులు, గ్రామానికి చెందిన సుమారు 80 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.

మహిళా ఓట్లపై దృష్టి సారించాలి



పామూరు తెలుగు మహిళలతో టీడీపీ అభ్యర్థి ఉగ్ర దంపతులు

పామూరు, మే 4: చంద్రబాబు ప్రవేశపెట్టిన మహిళాశక్తి, సూపర్‌సిక్స్ పథకాలు టీడీపీ విజయానికి ఎంతగానో ఉపమోగపడుతాయని కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, డాక్టర్ కవిత సూచించారు. మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దైవ దర్శనానికి వెళుతు పామూరులోని శ్రీమహలక్ష్మీ మిల్క్ ప్రొడక్ట్ పాల డెయిరీ వద్ద ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో తిరుగుతున్న తెలుగు మహిళలను కలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వారం రోజులు ఎంతో కీలకమని చెప్పారు. పోలింగ్ రోజున తెలుగు మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళా ఓట్లపై దృష్టి సారించి పోలింగ్ ఎక్కువగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్ర దంపతులను కలిసినవారిలో మాజీ జడ్పీటీసీ బొల్లా మహాలక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ రాయవరపు ఝాన్సీలక్ష్మి, దేవరపు రమణ మ్మ, పువ్వాడి సుజాత, నాగమణి, ఇర్రి రమణమ్మ, బొల్లా మున్ని, తదితరులు ఉన్నారు.

శునకాల దాడిలో 33 గొర్రె పిల్లలు మృతి



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రె పిల్లలు

ముండ్లమూరు, మే 4: మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామంలో శనివారం మధ్యాహ్నం కుక్కల దాడిలో ఇండ్ల మల్లయ్యకు చెందిన 33 గొర్రె పిల్లలు మృతి చెందాయి. గొర్రె పిల్లలను మల్లయ్య దొడ్లో తోలి మేత కోసం పొలం వెళ్లాడు. భార్య బంధువులు చనిపోతే చూడటానికి వెళ్లింది. సాయంత్రం భార్య ఇంటికి వచ్చి గొర్రెల వద్దకు వెళ్ళి చూడగా 33 గొర్రె పిల్లలు చనిపోయి ఉన్నాయి. దీంతో ఒక్కసారిగా ఆమె కుప్ప కూలి పోయింది. అప్పు తెచ్చుకొని గొర్రెలను కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్న నిరు పేద కుటుంబంలో కుక్కలు జొరబడి గొర్రె పిల్లలను చంపటంతో భోరున విలపించారు. వీటి విలువ రూ. 2 లక్షలకు పైగా ఉంటుంది.

టీడీపీలోనే ముస్లింల సంక్షేమం

కనిగిరి, మే 4: టీడీపీలోనే ముస్లింలకు సంక్షేమం సాధ్యమతుందని ఆపార్టీ మైనార్టీ నాయకుడు గుడిపాటి ఖాదర్ అన్నారు. స్థానిక 13 వార్డులో శనివారం రాత్రి టీడీపీ కూటమి అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సీఎంగా చంద్రబాబు అయితే రాష్ట్రంలో ముస్లింలకు మేలు జరుగుతుందన్నారు. కనిగిరి ప్రాంతంలో ముస్లింలకు అండగా డాక్టర్ ఉగ్ర ఉంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో డాక్టర్ ఉగ్రను గెలిపిస్తే ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేయిస్తారని చెప్పారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే యువతకు ఉద్యోగావకాశాలు

పామూరు, మే 4 : వైసీపీ పాలనలో ఉద్యోగావకాశాలు లేక నిర్వీర్యమైన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు టీడీపీలోనే కల్పించబడతాయని తెలుగుయువత మండల అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు అన్నారు. మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు గ్రామంలో బాబును మళ్లీ రప్పిద్దాం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో కేవీ రమణయ్య, దారపనేని మాధవరావు, టి.చంద్రశేఖర్, ముకుందరావు, గడ్డం శేషు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే 'సంక్షేమం'

» కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

» వైసీపీని వీడిన 87 కుటుంబాలు

కనిగిరి, మే 4: టీడీపీతోనే సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి భారీగా వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో నియోజకవర్గంలోని కనిగిరి, పామూరు, సీఎస్‌పురం మండలాల నుంచి ఒకేరోజు 87 కుటుంబాలు వైసీపీని వీడి శనివారం డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పార్టీలో నూతనంగా చేరినవారు కూటమి మేనిఫెస్టోపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతోనే ప్రజాసంక్షేమం సాధ్యమన్నారు.



పామూరు: బోడవాడలో ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ రామ్మోహన్, తదితరులు

ప్రజాసంక్షేమం కాంక్షించిన చంద్రబాబు అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా పథకాలు మేనిఫెస్టోలో రూపొందించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలో 50ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరికీ పింఛన్ అందిస్తామన్నారు. దివ్యాంగులకు రూ6వేలు పింఛన్ అందించి వారికి అండగా నిలుస్తారన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు పొందే వరకు నిరుద్యోగ భృతి కల్పించి వారిలో మనోధైర్యాన్ని నింపనున్నట్లు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా టీడీపీని ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీ కల్పించాలన్నారు.

కనిగిరి పట్టణంలోని దేవాంగనగర్ 11వ వార్డుకు చెందిన 27 కుటుంబాలు, మంగలిమాన్యంకు చెందిన 21 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే, పామూరు మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన 8 కుటుంబాలు, వెలిగండ్ల మండలానికి చెందిన పది కుటుంబాలు మాజీ సర్పంచ్ చౌడారెడ్డి, పుల్లారెడ్డి, సింగలరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య తదితరులు టీడీపీలో చేరారు. సీఎస్‌పురం మండలంలోని వెంగనగుంట సర్పంచ్ మద్దిశెట్టి నరసింహంతోపాటు వాకా సత్యనారాయణ, పిడుగు బాబూరావు ఆధ్వర్యంలో 21 కుటుంబాలు చేరారు. పార్టీలో చేరిన వారికి డాక్టర్ ఉగ్ర తాను చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను వివరించి ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. ఎన్నికలు అతి చేరువలో ఉన్నాయని, ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. కనిగిరిలో అత్యధిక మెజార్టీ సాధిస్తే కనిగిరి ప్రాంతాభివృద్ధికి అత్యధికంగా నిదులు పార్టీ అధినేత చంద్రబాబు నుంచి కోరవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపిని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడిపిలో చేరిన కనిగిరిలోని దేవాంగనగర్ వాసులు

టీడీపీలో చేరిన 25 కుటుంబాలు

పామూరు, మే 4: పామూరు మండలంలోని బోడవాడ గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్, ప్రముఖ న్యాయవాది విప్పగుంట రామ్మోహన్ రావు అధికార వైసీపీని వీడి ఉగ్ర సమక్షంలో శనివారం సాయంత్రం టీడీపీలో చేరారు. ఆయనతోపాటు 25 కుటుంబాలు వైసీపీని వీడారు. వారందరికి టీడీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి మాలకొండయ్య యాదవ్, దొడ్డా కోటిలింగం, రమణయ్య, దాసరి రత్తయ్య, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి

పామూరు, మే 4: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి బలపరిచిన ఎంపీ అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డిని గెలిపించాలని ఉగ్ర తనయుడు ముక్కు జయసింహారెడ్డి కోరారు. మండలంలోని కంభాలదిన్నె గ్రామంలో టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా శనివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు మన్నం రమణయ్య, గోళ్ల వీరబాబు, ఏలూరి నరసింహారావు, పిచ్చాల తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మాల్యాద్రినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా టీడీపీ



చంద్రబాబుకు బొకే ఇస్తున్న ఎంపీపీ తాటికొండ

తాళ్లూరు, మే 4 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరిన తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు కలిసి బొకే అందజేశారు. దర్శిలో శనివారం జరిగిన ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబును ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు కలిసి మాట్లాడారు. వైసీపీ పాలనలో దర్శి నియోజకవర్గంలో బీసీలకు ఆదరణలేదని అన్నారు. అక్కడ అవమానాలు భరించలేకే వైసీపీని వీడి బీసీ సామాజికవర్గానికి చెందిన తాను టీడీపీలో చేరినట్టు చంద్రబాబుకు తెలిపారు. బీసీలకు టీడీపీ అండగా ఉంటుందని బాబు భరోసా ఇచ్చారు.

టీడీపీలో ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు చేరిక



లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరిన చిన్నసుబ్బారావు

దర్శి, మే 4: ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు, దర్శి ఏఎంసీ మాజీ ఛైర్మన్ సూరె చిన్నసుబ్బారావు శనివారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. దర్శి అసెంబ్లీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆయనకు పార్టీ కండవా వేసి సాదరంగా ఆమ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో అన్నివర్గాలకు చెందిన నాయకులు, ప్రజలు వైసీపీని వీడి టీడీపీలో చేరటం శుభపరిణామమన్నారు. చంద్రబాబు మాత్రమే సుపరిపాలన అందిస్తారనే నమ్మకంతో ప్రజలు పార్టీవైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌సాగర్, బొట్ల కోటేశ్వరరావు, దేవతి మహనంద, బొగ్గవరపు సుబ్బారావు, అచ్చుత ప్రకాష్, గుదే వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ ఓటింగ్‌లో ప్రలోభాలకు పాల్పడితే కఠిన చర్యలు

» 500 మంది ఓటు హక్కు వినియోగం

» ఆర్వో జాన్‌ఇర్విన్

కనిగిరి మే 4: పోస్టల్ ఓటు హక్కు వినియోగంలో ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్వో జాన్‌ఇర్విన్ హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం నుంచి నాలుగు రోజులపాటు పోస్టల్ ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియ ప్రారంభమైంది. వివిధ ప్రభుత్వశాఖలకు సంబంధించిన సిబ్బంది, అధికారులు ఎన్నికల విధుల్లో పాలొంటున్న నేపథ్యంలో వారికి ఎన్నికల కమిషన్ పోస్టల్ ఓటింగ్ పద్ధతి ఏర్పాటు చేసినట్లు ఆర్వో తెలిపారు.

కనిగిరి నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది 2,671 మందికి పోస్టల్ ఓట్లు ఉన్నట్లు జాన్‌ఇర్విన్ పేర్కొన్నారు. తొలిరోజు శనివారం పీవో, ఏపీవోలు 444 మంది, ఇతరులు 56 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన చెప్పారు. 805 మంది పోస్టల్ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా కేవలం 500 మంది ఓటు వేశారు. దీంతో పోస్టల్ ఓటింగ్ మందకొడిగా సాగినట్లు తెలుస్తుందన్నారు. పోస్టల్ ఓటు వినియోగంలో ప్రలోభాలకు గురిచేసే వ్యక్తుల వివరాలు తెలియచేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. నేరుగా విజిల్‌యాప్ ద్వారా కూడా సమాచారం చేరవేయవచ్చన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆర్వో సూచించారు.



దర్శిలో పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకుంటున్న ఎన్నికల అధికారులు

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఎన్నికల అధికారులు

దర్శి మే 4: దర్శి నియోజకవర్గంలోని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైండింగ్ అధికారులు శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గంలో 265 మంది అధికారులు ఉండగా, 256 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు.

వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం అధోగతి

» టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దారంవారిపాలెంలో ప్రచారం చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు, మే 4: వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దెబ్బతిందని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధిలో నిలపాలంటే మాజీ సీఎం చంద్రబాబుకే సాధ్యమని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం దారంవారిపాలెం, మన్నేపల్లి, తురకపాలెం గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ఐటీకి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. పేద వర్గాలు ఐటీ విద్య చదివినందునే వారి కుటుంబాలు ఉన్నతస్థితిలో ఉన్నాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో వ్యాపార సంస్థలు పెట్టుబడులు పెట్టలేదని, దీని వల్ల నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొందలేక పోయారన్నారు. ఇటీవల చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టో ప్రజారంజకంగా ఉందని చెప్పారు. తాళ్లూరు ప్రాంతంలో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ కష్టా ల్లో ఉన్నా రైతులను ఆదుకుంటామన్నారు. మీ ఆడ బిడ్డగా.. గొట్టిపాటి వారసురాలిగా ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శి అసెంబ్లీ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, గుమ్మడి సాయి, మన్నేపల్లి సమర సుధాకర్‌రెడ్డి, గిరి, కుమ్మిత సుబ్బారెడ్డి, చంద్రగిరి గుర్వారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచు ప్రచారం

దర్శి మే 4: టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డు బాలాజీ వెంచర్‌లో శనివారం రాత్రి ఆమె ఆడపడుచు కడియాల హిమజ ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. వచ్చేఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుదే వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.


నాగంబొట్లపాలెం వైసీపీ నేత టీడీపీలోచేరిక

తాళ్లూరు, మే 4 : మండలంలోని నాగంబొట్లపాలెం వైసీపీ సీనియర్ నేత దారం వెంకటరెడ్డి దర్శిలోని టీడీపీ కార్యాలయంలో మాగుంట రాఘవరెడ్డి, డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. ఆయనకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో నష్టపోయిన ఏపీని టీడీపీ కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని నమ్మి వైసీపీని వీడి పార్టీలో చేరుతున్నారన్నారు.

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
ఆదివారం | 5-5-2024
Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
బాపట్ల

భవనాసి చెరువు ఖాళీ

చేపల చెరువులకు మళ్లింపు



అద్దంకి, మే 4: వేసవిలో తాగు, సాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి. అయితే చేపల చెరువులే ముఖ్యమన్నట్లు, రైతులు, ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు అన్నట్లుగా వ్యవహరిస్తోన్నారు. శింగరకొండ వద్ద సుమారు వెయ్యి ఎకరాల్లోని భవనాసి చెరువును ఖాళీ చేసేశారు. సాగర్ జలాలను తాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేశారు. ఆయకట్టు పరిధిలో పంటలు ఇంకా ఉన్నాయి. వాటికి నీటి అవసరం ఉంది. ఎన్నో గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చాల్సి ఉంది. అయితే చెరువులో ఉన్న కొద్దిపాటి నీటిని ఆ సమీపంలోని చేపల చెరువులకు పంపింగ్ చేశారు. సాగునీటి అవసరాలతో పాటు సమీప గ్రామాల్లో బోరు బావులు అడుగంటే ప్రమాదం ఉందని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయినా చెరువు నీటిని ఖాళీ చేయడంపై అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. చెరువులో మిగిలి ఉన్న కొద్దిపాటి నీటిని పంపింగ్ చేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తీరం.. పేకాట కేంద్రం

- పర్యాటకంగా అభివృద్ధిని మరిచారు
- మడ అడవులను చెరపట్టేసిన ఘనులు
- కాల్వల్లో పూడిక తియ్యలేని దద్దమ్మ ప్రభుత్వం
- రేపల్లె వారాహి విజయభేరి యాత్రలో పవన్‌కల్యాణ్



రేపల్లె సభకు హాజరైన జన సందోహం



రేపల్లెలో పవన్ ర్యాలీ

కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ..



రేపల్లె, మే 4: సుదూర సముద్ర తీరం.. ఆహ్లాదకరమైన వాతావరణం.. పర్యాటకంగా అభివృద్ధి చెయాల్సిన ప్రాంతం. కానీ వైసీపీ నాయకులు తీరాన్ని పేకాట క్లబ్‌లకు కేరాఫ్‌గా మార్చారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడాన్ని జగన్ ప్రభుత్వం విస్మరించగా స్థానిక నాయకులు పేకాటకు కేంద్రంగా చేసేశారు. పేకాటను ఆదాయ వనరుగా మార్చుకున్నారు.. అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆరోపించారు. వారాహి విజయభేరి యాత్రలో భాగంగా పవన్‌కల్యాణ్ శనివారం రేపల్లెలో పర్యటించారు. కూటమి లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థులు తెన్నేటి కృష్ణప్రసాద్, అనగాని సత్యప్రసాద్‌ల తరఫున ప్రచారం చేశారు. తొలుత శనివారం మధ్యాహ్నం హెలికాప్టర్‌లో వచ్చిన పవన్ కల్యాణ్‌కు టీడీపీ, జనసేన నేతలు ఘనంగా స్వాగతం పలికారు. వారాహి బస్సులోనే భోజనం చేసిన అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు. వేల సంఖ్యలో జనసైనికు లు, టీడీపీ, బీజేపీ శ్రేణులు వెంట రాగా మహిళలు హారతుల మధ్య పవన్ రోడ్‌షో జరిగింది. పవన్ పర్యటనతో రేపల్లె వీధులు జనసంద్రాన్ని తలపించాయి. మార్గమధ్యలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని 13వవార్డు ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా జీతాలు లేవని అంగన్ వాడీలు పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజా ప్రభుత్వంలో సమ స్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఐదేళ్ల నుం చి సాగునీటి కాల్వల్లో కనీసం పూడిక తీయలేని దద్దమ్మ ప్రభుత్వం గా వైసీపీ నిలిచిందన్నారు. దీంతో లక్షల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థ కం మారినా పాలకులకు చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా రేపల్లె పరిధిలోనే లక్షన్నర ఎకరాలు సాగుకు నోచుకోకుండా పోయాయన్నారు. నిజాంపట్నం పోర్టు అభి వృద్ధి చేస్తే ఎంతోమందికి ఉపాధి దొరికేదని కానీ ప్రభుత్వం తాత్సా రం చేసిందన్నారు. సూర్యలంక తీరంలో 95 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి రక్షణగా ఉన్న మడ అడవులపై కన్నేసిన వైసీపీ నేతలు వాటిని కూడా చెరపట్టేశారన్నారు. జగన్‌కు చెట్లు అంటే గిట్టదని పచ్చని చెట్లు నరికేయడం వీరికి అలవాటేనన్నారు. ఇసుక, మట్టిని దోచేయడంలో ఇక్కడి ప్రజాప్రతినిధులు అన్ని హద్దులను చెరిపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆదర్శ నాయకుడితోనే బాగు : అంబటి రాయుడు

ఈ రాష్ట్రాన్ని బాగు చెయ్యాలంటే ఆదర్శనాయకుడు అవసరమని క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. క్రికెట్‌లో ఎమ్మెస్ ధోనీకి ఉన్నంత క్రేజ్ ఏపీలో పవన్‌కల్యాణ్ ఉందన్నారు. మంది బలాన్ని పవన్‌కు రాజకీయబలంగా మార్చాలన్నారు. రియల్ హీరో పవన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.

సైకోను తరిమికొట్టాలి : అనగాని సత్యప్రసాద్

రాష్ట్రంలో సైకో పాలనను తరిమి కొట్టాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఒక్క చాన్స్ అంటే అధికారం ఇస్తే ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజలను రక్షించేందుకు, భావితరాల భవిష్యత్ కోసం కూటమి ఏర్పడిందన్నారు. మరోమారు జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నిసర్వనాశనం చేస్తారనే ఉద్దేశంతో ఓట్లు చీలకుండా ఎన్డీయేని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చారన్నారు. రైతులకు సాగునీరు అందించకపోగా గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవన్నారు. ఇసుక, మట్టి, భూదందాలు, నాసిరకం మద్యంతో ప్రజలను దోచుకున్నారన్నారు. రాష్ట్రానికి గంజాయి హబ్‌గా మార్చేసిన ఘనత జగన్‌దేనన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు రూ.100 ఇచ్చి రూ.1000 దోచుకుతింటున్నారన్నారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి : తెన్నేటి కృష్ణప్రసాద్

రాష్ట్రాభివృద్ధి జరగాలంటే టీడీపీ కూటమితోనే సాధ్యమని టీడీపీ బాపట్ల లోక్‌సభ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందన్నారు. అభివృద్ధే ఊసే లేదన్నారు.పవన్ త్యాగం వృథా పోదని తెలిపారు. ప్రజలు కూటమిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



గులకరాయికే పెద్ద డ్రామా.. మరి బాలుడ్ని తగలపెట్టారుగా..

చిన్న గులకరాయి పడితేనే పెద్ద డ్రామా చేశావే.. అలాంటిది ముక్కుపచ్చలారని బాలుడిపై పెట్రోలు పోసి అమానుషంగా తగలబెట్టారే.. అది తలచుకుంటేనే బాధేస్తోంది. వైసీపీ మూకల నుంచి అక్కను కాపా డుకునేందుకు యత్నించిన రేపల్లె ప్రాంతా నికి చెందిన బాలుడు అమర్నాథ్ గౌడ్ బలయ్యాడు. నిండునూరేళ్లు బతకాల్సిన బిడ్డను చంపేశారు. దీనికి కారణం ఎవరు జగన్. లా అండ్ ఆర్డర్ వైఫల్యమే కదా. రేపల్లె రైల్వే స్టేషన్‌లో ఓ నిరుపేద మహిళపై అఘా యిత్యం జరిగినప్పుడు ఒకట్రెండు రేప్‌లు జరుగుతాయని హోంమంత్రి వనిత బాధ్యత లేకుండా మాట్లాడారు. అప్పుడే కఠిన చర్య లు తీసుకుని ఉంటే అమర్నాథ్‌గౌడ్ హత్య జరిగి ఉండేదా. బాలుడి ప్రాణానికి ఎంపీ రూ.10 లక్షలు ఖరీదు కట్టబోగా తల్లిదండ్రు లు ఛీకొట్టారు. పోలీసులను తొత్తులుగా మార్చుకుని ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్లే నేరస్తులకు భయం లేకుండా పోయింది.



ఉద్యోగుల ఓటుతో.. బంతాట

- ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా..
- కలెక్టర్‌లు చెప్పే తేదీ ఒకటి.. ఆర్డర్ కాపీలో మరోటి
- ఏ తేదీన ఎక్కడికివెళ్లాలో తెలియని సందిగ్ధంలో ఉద్యోగులు
- ఇతర జిల్లాల ఉద్యోగ ఓటర్లకు మరింత అయోమయం
- మా ఓట్లు గల్లంతు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయంటూ ఆరోపణ



ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఎక్కడ ఉంటుందో! చివరకు ఎక్కడికి చేరుతుందో? అంతా గందరగోళం. ఓటు వేయడానికి ఒక్కో జిల్లాలో ఒక్కో నిబంధన. కలెక్టర్‌లు చెప్పేది ఒకటైతే, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల ఆర్డర్ కాపీలో ఉంది మరోటి. దేనిని అనుసరించాలో! తెలియని అయోమయం. ఎన్నికల సంఘం ఒకే నిబంధన ఎందుకు తీసుకురాలేకపోయింది? ఒకవేళ ఎన్నికల సంఘం కచ్చితమైన ఆదేశాలున్నా అధికారులే పొరపాటు పడ్డారా? లేక కావాలనే గందరగోళాన్ని సృష్టించారా? ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నట్టు వారి వ్యతిరేక ఓటును పడనివ్వకుండా చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందా? దీనికి జిల్లా కేంద్రాల్లోని ఎన్నికల అధికారులు సహకరిస్తున్నారా? ఇవన్నీ ప్రస్తుతం ఎన్నికల విధులకు హాజరు కాబోయే ఉద్యోగులు వ్యక్తం చేస్తున్న సందేహాలు.

తెనాలి, గుంటూరు మే 4 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ బ్యాలెట్‌లో గందరగోళం మధ్య తమ ఓటుకు భద్రత లేకుండా పోతుందని పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం ఫారం-12ను పూర్తిచేసి పంపితే ఓటు పోస్టులో వచ్చేది. లేదా తనకు ఓటు ఉన్న నియోజకవర్గంలోని ఎన్నికల అధికారి దగ్గర తనకు వేసిన ఎన్నికల విధులకు సంబంధించిన ఆర్డర్ కాపీ, ఫారం - 12, ఓటర్, ఆధార్ కార్డు చూపి ఓటు వేసేవాళ్లు. కానీ ఇప్పుడు ఉద్యోగుల ఓటు విషయంలో ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా ఆదేశాలు అమలవుతుండటంతో ఉద్యోగులు అయోమయానికి గురవుతున్నారు. ఈ నెల 5న ఎన్నికల విధులకు వెళ్లే పీవోలు, ఏపీవోలకు శిక్షణా తరగతులు జరుగుతుండటంతో వారు తరగతులకు ఎక్కడ హాజరైతే అక్కడే వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని మొదట ఆదేశాలిచ్చారు. అయితే ఓపీఓలకు శిక్షణ ఉండదు కనుక వారికి అక్కడికి వెళ్లి ఓటు వేసే అవకాశం లేదు. దీంతో వారి ఓటు విషయంలో మరో గందగోళ పరిస్థితి ఏర్పడింది. ఇతర జిల్లాల్లో ఓటు ఉన్నవారి పరిస్థితి బంతాటగానే మిగిలింది. పోస్టల్ బ్యాలెట్ విషయంలో పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ఒక విధానం ఉంటే, బాపట్ల జిల్లాలో మరో విధానం, ప్రకాశం జిల్లాలో ఇంకో పద్ధతి ఉంది. ఒక ఉద్యోగి పనిచేస్తున్న జిల్లా, ఓటు ఉన్న జిల్లా రెండూ ఒకటే ఉన్న ఉద్యోగులు వారి ఓటు ఆ జిల్లాలోని ఏ నియోజకవర్గంలో ఉంటే ఆ నియోజకవర్గంలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే 5న వెయ్యాలని సూచన. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో పనిచేస్తూ, ఓటు ఇతర జిల్లాల్లో ఉంటే, వారు 6వ తేదీన హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అయితే వారు ఫారం - 12ను ఏ రిటర్నింగ్ అధికారి దగ్గర పూర్తిచేసి ఇచ్చారో, అక్కడే ఓటు వెయ్యాలి. అంటే ఒక ఉద్యోగి చిలకలూరిపేటలో పనిచేస్తూ, నరసరావుపేటలో నివాసం ఉంటే, ఆ ఓటు ప్రకాశం జిల్లాలో ఉందనుకుంటే, అతను ఫారం 12ను చిలకలూరిపేటలో ఇస్తే అక్కడ, నరసరావుపేటలోని ఆర్‌వోకు ఇస్తే ఆయన నరసరావుపేటలో, లేక ప్రకాశం జిల్లాలో ఇస్తే అక్కడే ఓటు వెయ్యాలనే నిబంధన పెట్టారు. అయితే వీరిలో కొందరికి వచ్చిన ఆర్డర్ కాపీల్లో మాత్రం 7న ఫలానా సెంటర్‌లో ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చి ఓటు వినియోగించుకోవాలని మరో సూచన చేశారు. మరోపక్క బాపట్ల జిల్లాలో పనిచేసే ఉద్యోగి, గుంటూరు జిల్లాలో నివాసం ఉంటూ, ఫారం 12ను నియోజకవర్గ కేంద్రంలోని ఆర్‌వోకు ఇస్తే, ఓటు మాత్రం కేవలం బాపట్ల జిల్లా కేంద్రానికి మాత్రమే వెళ్లి వెయ్యాల్సిన పరిస్థితి. ఇక్కడా ఓటుకు భద్రత లేకపోగా, ఉద్యోగులకు ఓటు వేయడం ఒక ప్రహసనమే. ఒకవేళ గుంటూరు జిల్లాలో ఓటు ఉంటే అక్కడే ఫారం 12ను ఇచ్చేస్తే బాపట్ల ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం బాపట్ల జిల్లా కేంద్రంలో వెయ్యాలో? లేక గుంటూరు జిల్లా అధికారి ఆదేశాల ప్రకారం ఓటు ఉన్న కేంద్రంలో వెయ్యాలో తెలియని గందరగోళం.

ఎందుకీ గందరగోళం..

ఇంతటి గందరగోళానికి ఎన్నికల అధికారులు ఎందుకు సిద్ధపడ్డారో అర్థంకావటం లేదనేది ఉద్యోగ సంఘాల ఆవేదన. ఎన్నికల సంఘం కూడా ఏదో ఒక ప్రామాణికాన్ని పరిగణనలోకి తీసుకుంటే బాగుండేదని, ఉద్యోగి పనిచేసే కేంద్రాన్ని కానీ, ఓటు ఉన్న కేంద్రాన్ని కానీ, పరిగణనలోకి తీసుకుని బ్యాలెట్ ఓటు విషయంలో ఆదేశాలు జారీచేసి ఉంటే ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదని, జిల్లాకో నిబంధన ఎప్పుడూ చూడలేదని, ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి ఈ గందరగోళానికి తెరదించాలని వారు కోరుతున్నారు. లేని పక్షంలో ఉద్యోగుల ఓట్లు చెల్లాచెదురవటం ఖాయమని, మా ఓటుకు విలువ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆ ఓట్లు పదిలమా! చెల్లాచెదురయ్యేనా?

బ్యాలెట్ ఓటు వినియోగం విషయంలో జిల్లాకో నిబంధన పెట్టటంతో అసలు ఓటు పదిలమేనా అంటూ ఉద్యోగులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు బాపట్ల జిల్లాలో ఇతర నియోజకవర్గాలు, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఎన్నికల విధుల్లో 100 మంది ఉన్నారనుకుందాం. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ ఇతర ప్రాంతాలవారు ఉన్నారనుకుంటే, వారు పోస్టల్ బ్యాలెట్ పాత పద్ధతి ప్రకారం వేస్తే, వారికి ఓటున్న నియోజకవర్గంలోనే వేసేవారు కనుక ఓటర్ల జాబితాలో వారి ఓటు దగ్గర పి.బి(పోస్టల్ బ్యాలెట్) అని గుర్తుపెట్టేవారు. దీనివల్ల వారి ఓటు హక్కును వినియోగించుకున్నారనే నిర్ధారణతోపాటు, వారి ఓటును మరొకరు దొంగ ఓటుగా వేసే అవకాశం కూడా ఉండదు. అయితే ఇప్పుడు బాపట్ల జిల్లాను ఉదాహరణగా తీసుకుంటే.. వేమూరు నియోజకవర్గంలో పనిచేసే ఉద్యోగి తన ఓటు పల్నాడు జిల్లాలో ఉందనుకుంటే, తన పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12ను వేమూరులో ఇచ్చి, ఓటు మాత్రం బాపట్లలో వెయ్యాలి. ఇక్కడి నుంచి వారి ఫారం బాపట్ల చేరడం, బాపట్లలో ఓటు ఉన్న నియోజకవర్గ కచ్చితమైన బ్యాలెట్ పేపర్ సిద్ధం చేయడం గందరగోళమే. అయితే, ఆ బ్యాలెట్ ఓటును మళ్లీ అతడి నియోజకవర్గ కేంద్రానికి పంపాలి. ఆ ఉద్యోగి పేరు, సీరియల్ నంబర్‌ను కచ్చితంగా పంపితేనే అక్కడి ఓటర్ లిస్టులో పి.బి అని నమోదు చేసుకోగలుగుతారు. అది జరగకపోతే, ఆ ఓటును మరొకరు వేసే ప్రమాదం ఉంది. లేక ఆ ఉద్యోగే అటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, ప్రత్యక్ష విధానంలో రెండుసార్లు ఓటు వేసే పరిస్థితి ఏర్పడవచ్చు. మరోపక్క ఒక ఆర్‌వో నుంచి మరో ఆర్‌వోకు దరఖాస్తు వెళ్లడం, అక్కడి నుంచి బ్యాలెట్ ఓటు కచ్చితంగా చేరుతుందన్న నమ్మకంలేదు. ఒకవేళ చేరినా, దానిని వినియోగించుకున్న ఉద్యోగి ఓటుగా పదిలంగా అదే నియోజకవర్గానికి చేరేలోపు ఈ మధ్యలో ఏ పొరపాటు జరిగినా ఆ ఓటు గల్లంతయినట్టే.

మా ఓటు గల్లంతవదని గ్యారెంటీ ఏదీ?

బ్యాలెట్ ఓటు విషయంలో కుట్ర జరుగుతోందని, ఉద్యోగులంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నామనే భావనతో మా ఓట్లను గల్లంతు చేసేందుకు కుట్రలు చేస్తున్నారనేది ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు చేస్తున్న ఆరోపణ. అధికారులు తీసుకున్న నిర్ణయాలూ ఉద్యోగులు చేస్తున్న ఆరోపణలను నిజమనుకునేందుకు ఆధారంగా నిలుస్తున్నాయి. ఒక ఉద్యోగి తన ఓటు హక్కు పొందటం కోసం ఫారం - 12 ను పూర్తిచేసి ఆర్ఓకు ఇవ్వాలి. వీరిలో సొంత జిల్లాల వారు ఉండవచ్చు, ఇతర జిల్లాల వారూ ఉండొచ్చు. కానీ బ్యాలెట్ ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నామనే ఆధారం మాత్ర ఏ ఉద్యోగి దగ్గరా లేదు. దీనికి కారణం.. ఫారం - 12 ఇచ్చిన వారికి ఎటువంటి రసీదు కానీ, మరే ఇతర ఆధారం చూపే పత్రం కానీ ఇవ్వలేదు. ఇంతటి సాంకేతిక ఉన్న రోజుల్లో కనీసం ఎస్.ఎం.ఎస్‌కూడా రాని పరిస్థితి. అంటే తాము ఫారం - 12 పూర్తిచేసి ఇచ్చాక బ్యాలెట్ ఓటు రాకపోతే ఎవరినీ అడిగేందుకు వారి దగ్గర ఆధారమే ఉండదు. ఒకవేళ బ్యాలెట్ ఓటు వచ్చినా దానిని ఆర్ఓకు తమ ఓటు హక్కును వినియోగించుకుని బ్యాలెట్‌ను అందించినా, రేపటి రోజున పొరపాటున తన ఓటు గల్లంతయితే అడిగేందుకూ అవకాశం లేదనేది వారు వ్యక్తం చేస్తున్న సందేహం. దీనిలో ఏది జరిగినా మా ఓటుకు విలువే లేని దారుణ పరిస్థితి ఉందని, ఇటువంటి నిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నారనేది అర్థంకాకుండా ఉందంటున్నారు ఉద్యోగులు.

అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యం

- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి
- సాంబన్నకే మా మద్దతంటున్న కారంచేడు, మార్టూరు బలహీనవర్గాలు

పర్చూరు, మే 4 : పర్చూరు నియోజకవర్గానికి గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పనిచేశారు. కానీ 2014 సాధారణ ఎన్నికల్లో మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేగా ఏలూరి ఎన్నికయ్యారు. పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ఎంతో మందికి సంక్షేమ ఫలాలు అందించిన సాంబన్నకు మా మద్దతు అని మార్టూరు బలరాం కాలనీకి చెందిన ముదిరాజులు, యాదవులు, కాపులు, అంబేడ్కర్ కాలనీకి చెందిన ఎస్సీ మాదిగలు కారంచేడు గ్రామానికి చెందిన యానాదులు, రజకులు ఏలూరి సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించిన ప్రభుత్వం తెలుగుదేశం మాత్రమేనన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని లేని రాష్ట్రంగా చేసిందన్నారు. అభివృద్ధిలో ఏపీని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకుపోయిన చేతగాని వ్యక్తి జగన్ అన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి 13న జరిగే ఎన్నికలో సైకిల్ గుర్తు బటన్‌పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి, జగన్ పాలన నుంచి విముక్తి చేయాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేస్తూ సంతకం చేస్తారన్నారు.

మార్టూరు బలరాం కాలనీకి చెందిన బోడంగుంట్ల కల్యాణ్, వల్లభనేని రాజేష్, చల్లా ఆదినారాయణ, బెజ్జల నాగశివశంకర్, మేకల పూర్ణ, నరసింహారావు, ఉప్పుటూరి పోతురాజు. అదేవిధంగా మార్టూరులోని అంబేడ్కర్ కాలనీకి చెందిన మురికిపూడి రవి, అట్లూరి ప్రసాద్, మురికిపూడి కిరణ్, కిన్నెర కిరణ్, పోలిపోగు దేవదానం, కమ్మంపాటి ఏసోబు, పల్లెపోగు ఇజ్రాయెల్, మురళి పార్టీలో చేరారు.

కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు షేక్ జిలానీ, అదేవిధంగా యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బత్తుల శ్రీనివాసరెడ్డి, యర్రం శ్రీనివాసరెడ్డి పార్టీలోకి చేరారు.

పరదాల చాటున పాలన : ఏలూరి

దేశ చరిత్రలో పరదాల చాటున పాలించే వ్యక్తి జగన్‌రెడ్డి ఒక్కరేనని, ఇది ఏపీకి మాయని మచ్చని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎన్నికల శంకారావంలో భాగంగా కారంచేడు మండలం కేశవరప్పాడు, కొడవలివారిపాలెం, స్వర్ణ, స్వర్ణపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ వచ్చిన జగన్‌రెడ్డి ఏకంగా రైతుల భూములు కబ్జా చేసేందుకు ల్యాండ్ టైటిల్ చట్టాన్ని తెచ్చారన్నారు. దీంతో మన భూమిని ఎవరైనా లాగేసుకోవచ్చన్నారు. టీడీపీ కూటమి రాగానే ఆ కుట్ర పూరిత చట్టాన్ని రద్దు చేస్తామని ఏలూరి స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే అన్ని పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మహిళా శక్తి పథకాలను ఒకొక్కటిగా ఏలూరి వివరించారు. పేదలను ఆర్థిక ఇబ్బందులు లేకుండా పాలించడమే చంద్రబాబు ధ్యేయమన్నారు. అన్నివర్గాల ప్రజలు విధ్వంస పాలకుడు జగన్‌ను గద్దె దింపి, అభివృద్ధి ప్రదాత చంద్రబాబును సీఎంగా గెలిపించాలని ఏలూరి విజ్ఞప్తి చేశారు. అనంతరం జనసేన నియోజకవర్గ కార్యదర్శి పెద్దపూడి విజేయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల మనిషి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఏలూరి సాంబశివరావును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఏలూరికి స్వాగతం పలుకుతున్న మహిళలు

అడుగడుగునా నీరాజనం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరికి శనివారం కారంచేడు ప్రజలు నీరాజనాలు పలికారు. ప్రచారంలో ఆయనకు అడుగడుగునా బ్రహ్మారథం పట్టారు. ఏలూరికి మహిళలు హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. మహిళలు, వృద్ధులు, యువకులు తరలివచ్చి ఏలూరికి జైకొట్టారు. అనంతరం కరపత్రాలను పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రేణులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచారాన్ని నమ్మొద్దు

టీడీపీతోనే ముస్లింలకు రక్షణ, సంక్షేమం : ఏలూరి

ఇంకొల్లు : ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, మైనారిటీలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని టీడీపీ కూటమి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భరోసా ఇచ్చారు. శనివారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మీట్ విత్ ఏలూరితో ఇంకొల్లుకు చెందిన ముస్లిం మైనారిటీలు సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింల 4శాతం రిజర్వేషన్ ఎత్తివేస్తారని, మసీద్‌లు, ఈద్గాలపై దాడులు చేస్తారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై మండిపడ్డారు. అలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని, అందరూ ఐక్యంగా తిప్పికొట్టి కూటమిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముస్లిం రిజర్వేషన్‌పై ఢిల్లీలో చంద్రబాబు పోరాడిన విషయాన్ని ఏలూరి గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే మసీద్‌లు, శ్మశానవాటికలను అభివృద్ధి చేస్తామన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అమలు చేసిన పథకాలను ముస్లింలు గుర్తుంచుకోవాలన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింలు ఏలూరికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎంపీటీసీ సభ్యుడు అయోషాబుడే, మస్తాన్‌బాబా, ఆరిఫా, మాబాషా, బాబర్, సూరజ్, బాబు, బార్‌సైదా, కాజా, సూరజ్, జనసేన కార్యకర్తలు ఇంతియాజ్, గోపి, కరిముల్లా, ఫైయాజ్, రఫీ పాల్గొన్నారు.



ఏలూరికి మద్దతు తెలుపుతున్న ఇంకొల్లు ముస్లిం మైనారిటీలు



టీడీపీలో చేరిన మార్టూరు అంబేడ్కర్ కాలనీ వాసులు

రాష్ట్ర పునర్ నిర్మాణానికే పొత్తు

- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని క్రిస్టియన్లు నమ్మొద్దు
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

అద్దంకి, మే 4 : రాష్ట్ర పునర్‌నిర్మాణం కోసమే బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకోవడం జరిగిందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అద్దంకి పట్టణంలోని 6వ వార్డులో గొట్టిపాటి ఇంటింటికీ తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే ముస్లింలకు, క్రిస్టియన్లకు రక్షణ ఉండదని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. జగన్‌రెడ్డి మాటలను ఎవరూ నమ్మవద్దని కోరారు. అన్నివర్గాల ప్రజలకు రక్షణ, ఆనందకరమైన పాలన టీడీపీ కూటమితోనే లభిస్తుందన్నారు. రాష్ట్రం కోసం, పిల్లల భవిష్యత్ కోసం కూటమి అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. గతంలో బీజేపీతో టీడీపీ ఉన్నప్పుడు క్రిస్టియన్లకు ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. చంద్రబాబు పాలనలో క్రిస్మస్ కానుకలు, పాస్టర్లకు గౌరవ వేతనం, చర్చిల అభివృద్ధికి నిధులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కులం, మతం అనే భేదాలు లేకుండా ప్రజల శ్రేయస్సే టీడీపీకి ముఖ్యమన్నారు. ఈ విషయంలో చంద్రబాబు ఎక్కడా రాజీపడరని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలను దళితులు తిప్పికొట్టాలన్నారు. మేనిఫెస్టోలో కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. జగన్‌రెడ్డి ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తే పదింతలు లాక్కున్నారన్నారు. అధికారంలోకి రాగానే డ్రైవర్లకు రూ.15వేల సాయం ఇవ్వడంతోపాటు జీవో 21ని రద్దు చేసి, జరిమానాల భారాన్ని తగ్గిస్తామన్నారు. వైసీపీ పెంచిన గ్రీన్‌ట్యాక్స్‌ను తగ్గిస్తామన్నారు. అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమాతో అదుకుంటామ న్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. 5 శాతం రిజర్వేషన్‌లు కాపులకు కేటాయించామన్నారు. జగన్‌రెడ్డి వచ్చాక వాటిని తొలగించారన్నారు. సచివాలయ ఉద్యోగాలలో సుమారు 13వేల ఉద్యోగాలు కాపు యువత కోల్పోయారన్నారు. రాజకీయంగా, విద్యాపరంగా ఆర్థికంగా కాపులు ఎదగడం జగన్‌రెడ్డికి ఇష్టం లేదన్నారు. కౌన్సిలర్‌లు కంపా రజనీ, రంగిశెట్టి సుభాషిణి, అత్తులూరి రమేష్, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కుందారపు రామారావు, చిన్ని శ్రీనివాసరావు, మన్నెం ఏడుకొండలు, గోరంట్ల సాయి, న ర్రావుల కొండలు, పూనూరి నరేంద్ర, హనుమంతరావు, కమ్మిశెట్టి శ్రీధర్, చిన్నా, హజరత్తయ్య, చీమలదిన్నె రమణయ్య పాల్గొన్నారు.

కూటమి గెలిస్తేనే యువతకు ఉపాధి

ఇంటింటి ప్రచారంలో బాబీ

పంగులూరు, మే 4 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని గొట్టిపాటి కమల్ కిషోర్ (బాబీ) అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన గొట్టిపాటి, కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం ముప్పవరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నేతలతో కలసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. తల్లికి వందనం, ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం, దీపం పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుకు ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయంగా అందిస్తారన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటువేసి కూటమి అభ్యర్థులైన గొట్టిపాటి రవికుమార్, కృష్ణప్రసాద్‌లను మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పపాల్గొన్నారు.



రామ్‌నగర్‌లో టీ దుకాణం వద్ద ప్రచారం చేస్తున్న గొట్టిపాటి



ప్రచారం నిర్వహిస్తున్న బాబీ

మహిళలు, రైతుల సంక్షేమానికే ప్రాధాన్యం

కోటపాడులో హర్షవర్ధన్ ప్రచారం

పంగులూరు : మహిళలు, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిచ్చిందని, అందులో భాగంగానే సూపర్‌సిక్స్ పథకాలను రూపొందినట్లు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. మండలంలోని కోటపాడు గ్రామంలో శనివారం రాత్రి సాథనిక నేతలతో కలసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్‌ను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 50 ఏళ్లకే పించన్‌తోపాటు సామాజిక పింఛన్‌ను రూ.4వేలకు పెంచినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఆడ పిల్లల చదువుకు రూ.15వేలు అందిస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్లు నిండిన 59 ఏళ్ల వయస్సు మహిళలందరికీ నెలకు రూ.1500 సాయం అందజేస్తారన్నారు. సూప ర్‌సిక్స్ పథకాలన్నీ అమలు కావాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటువేసి గొట్టిపాటి రవికుమార్, తూనేటి కృష్ణప్రసాద్‌లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్



మట్టి రోడ్డుగా మారిన బల్లికురవ - మార్టూరు తారు రోడ్డు వాహనాలు వెళితే లేస్తున్న మట్టి

వైసీపీ పాలనలో రోడ్లు గుల్ల

- టీడీపీ హయాంలో డబుల్ రోడ్డుగా అభివృద్ధి
- వారి హయాంలో వేసిన టెండర్ రద్దు
- బల్లికురవ-మార్టూరు ప్రయాణమంటే నరకమే

బల్లికురవ, మే 5 : బల్లికురవ మార్టురు అర్‌అండ్‌బీ రోడ్డు ప్రయాణం అంటేనే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డు మొత్తం 10 కిలోమీటర్లు ఉండగా టీడీపీ ప్రభుత్వం 2019కి ముందు సుమారు ఆరు కోట్ల నిధులు మంజురు చేసి డబుల్ రోడ్డుగా అభివృద్ధి పరిచింది. అప్పట్లో మిగిలిపోయిన నాలుగు కిలోమీటర్ల రోడ్డుకు నిధులు మంజురు చేసి టెండర్ కూడా వేయగా వైసీపీ వచ్చాక టెండర్లను రద్దు చేసింది. దీంతో గత అయిదేళ్ల నుంచి నాలుగు కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పూర్తిగా నిలిచి పోయింది. తారు రోడ్డు మొత్తం మట్టి రోడ్డుగా మారిపోయింది. ఎన్ని మార్లు అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లిన ఎవరు పట్టించుకోలేదు. దీంతో ఈ రోడ్డులో ప్రయాణం నరక ప్రాయంగా మారింది. నిత్యం పలు గ్రామాల ప్ర జలు, రైతులు ప్రయాణించే రోడ్డు గురించి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదని దీంతో బారీ వాహనాల తాకిడికి లేస్తున్న దుమ్ము వలన తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. గ్రానైట్ లారీల యజమానులు పెద్ద పెద్ద గోతులకు మట్టిని తోలించారని వర్షం పడితే ఈ రోడ్డున ప్రయాణం కష్టమని వారు తెలిపారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేశామని చెప్తున్న మాటలు ఉత్తి మాటలే అని ఈ రోడ్డు అభివృద్ధి కనిపించలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు సైతం ఈ రోడ్డు గురించి అసలు పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గోతులు పెద్దవి కావడంతో ఇటీవల టీడీపీ మద్దతుదారు అయిన నక్కబొక్కలపాడు సర్పంచ్ దూళిపాళ్ల బుల్లిరామయ్య తన సొంత నిధులతో రోడ్డును చదును చేయించినా దుమ్ముధూళి లేస్తుండటంతో ప్ర యాణం చేయాలంటేనే భయమేస్తుందని తెలిపారు. ఈ ఎన్నికలలో టీడీపీ గెలి స్తే తిరిగి మిగిలి పోయిన నాలుగు కిలోమీటర్ల డబుల్ రోడ్డును అభివృద్ధి చే యాలని ప్రజలు కోరుతున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఇంకొల్లు, మే 4 : శ్రీ మాతా మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో బస్టాండు ఎదురుగా లావణ్య కాంప్లెక్స్ ముందు శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసినట్లు సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఇంటూరి రమణమ్మ, కె.అనంతలక్ష్మి, కె.శ్రీహరి, కందిమళ్ల బిందుమాధవి, బీరేణుక, రావిపాటి సంధ్య, డాక్టర్ శ్యాం, వీరగంధం, కొల్లూరి శివాజీ, రామకృష్ణ, బాబర్, బుడే, ఆరీఫా, మీరావలి పాల్గొన్నారు.

కొమ్మినేనివారిపాలెంలో..

బల్లికురవ : వేసవిలో ప్రజల తాగునీటి ఇబ్బందులు గమనించి మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ఎస్ఎంఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వేసవి కాలం ముగిసే వరకు ప్రతి రోజు నీటి సౌకర్యం కల్పిస్తామని, ఎండలు మండితే మజ్జిగను పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కకోరారు. కార్యక్రమంలో సభ్యులు సూరిబాబు, సురేష్, సూర్యం, వెంకటేష్, బాషా పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభంలో పాల్గొన్న నాయకులు



సోపిరాల గ్రామంలో ప్రచారం చేస్తున్న కూటమి నాయకులు

ప్రజల ఆకాంక్ష మేరకే మేనిఫెస్టో

చినగంజాం, మే 4 : ప్రజల ఆకాంక్ష మేరకే టీడీపీ కూటమి మేనిఫెస్టో రూపొందించారని, ఇది పేద ప్రజలకు వరం లాంటిదని టీడీపీ జిల్లా యాదవ సాధికార సమితి కన్వీనర్ నక్కల వీరరాఘవులు అన్నారు. మండలంలోని పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం, నగంజాం, సోపిరాల, కడవకుదురు, సంతరావూరు తదితర గ్రామాల్లో టీడీపీ కూటమి అభ్యర్థి ఏలూరి, ఎంపీ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బ్యాలెట్ సమునా చూపిస్తూ నాయకులు ఓట్లను అభ్యర్థించారు. మేనిఫెస్టోలోని పథకాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రాయని ఆత్మారావు, చెరుకూరి రాఘవయ్య, అబ్దుల్ కలాం ఆజాద్, టి.జయరావు, సందు శ్రీనివాసరావు, బెల్లంకొండ రమేష్‌బాబు, పల్లపోలు లక్ష్మీనారాయణ, నరహరి శ్రీనివాసరావు, నబీషా, ఖాదర్‌బాషా, ఎం.పద్మావతి, రవణమ్మ, జీ చెన్నయ్య, టి.చిన్నా, ఏసునారాయణ, సూరిబాబు, దండుప్రోలు తిరుపతిరావు, జి.నరసింహారావు, ఎం.రామాంజనేయులు, వెంకటరావు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్‌తో ఎన్నో ప్రయోజనాలు

పంగులూరు, మే 4 : సూపర్‌సిక్స్ పథకాలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరపర్ల సుబ్బారావు, టీడీపీ మండలాధ్యక్షుడు రావూరి రమేష్ అన్నారు. పంగులూరులోని ఎస్సీ కానీలో శనివారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటిని, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 27 పథకాలను రద్దు చేసి వైసీపీ దళితులను మోసగించిందన్నారు. వాటన్నింటినీ టీడీపీ కూటమి రాగానే అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగరకొండలో భక్తుల రద్దీ

లక్ష తమలపాకుల పూజ చేయించిన మాగుంట మామ



ప్రసన్నాంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ

అద్దంకి, మే 4 : శింగరకొండలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఏకాదశి, శనివారంతో పాటు పూర్వాభాద్ర నక్షత్రం కూడా కలిసి రావడంతో భక్తులు పెద్ద సం ఖ్యలో శింగరకొండలో ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆకు పూజలు, వాహన పూజలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అద్దంకి పట్టణంలోని బత్తులవారిపాలెం కు చెందిన ఓ రైతు కుటుంబం తమ ఎడ్ల బండిపై కుటుంబ సమేతంగా చిన్న ప్రభను ఏర్పాటు చేసుకొని శింగరకొండకు చేరుకొని పొంగలి పెట్టుకొని మొక్కు తీర్చుకున్నారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి మామ లక్ష్మీనారాయణరెడ్డి లక్ష తమలపాకుల పూజ చేయించారు. లక్ష తమలపాకుల పూజ అనంతరం ప్రసన్నాంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు.



శింగరకొండకు కుటుంబ సమేతంగా ఎడ్ల బండిపై వస్తున్న రైతు

సంపదను పెంచుతాం.. ప్రజలకు పంచుతాం

టీడీపీ కూటమి కొండయ్య

చీరాల, మే 4 : తింటూ కూర్చుంటే కొండలయినా తరుగుతాయి. అప్పులపాలవుతాం. అలా కాకుండా వనరులను ఉపయోగించుకుని సంపదను సృష్టిస్తాం. దాన్ని ప్రజలకు పంచుతాం. ఇదే టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, కూటమి పార్టీల నినాదం. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధితో రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరు పునరింకితం కావాలని అందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు సైకిల్ గుర్తులుపై ఓట్లువేసి గెలిపించాలని టీడీపీ కూటమి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో శనివారం చీరాల ఐటీసీ కార్మికులను కొండయ్య కలిశారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరున పలకరిస్తూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు. ఆ తరువాత అన్ని సమస్యలనూ ప్రాధాన్యతక్రమంలో పరిష్కరిస్తామని ఆయన వారికి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాడరేవు మత్స్యకారులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొండయ్య

టీడీపీలోకి భారీగా చేరికలు

మండల పరిధిలోని వాడరేవుకు చెందిన పలువురు మత్స్యకారులు శనివారం పార్టీ కార్యాలయంలో టీడీపీ కూటమి అభ్యర్థి కొండయ్య సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువాలువేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి డాక్టర్ పాలేటి ముఖ్య అనుచరుల్లో ఒకరైన పిక్కి నారాయణ, నర్రా బ్రహ్మయ్య, మారుబోయిన ప్రేమ్‌చంద్ రెడ్డి, వడ్లమూడి సుబ్బారావు, మారుబోయిన ఏడుకొండలరెడ్డి, పిక్కి రాంబాబుల ఆధ్వర్యంలో సుమారు 50 ఆటోలలో వచ్చిన మత్స్యకారులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తాము వైసీపీలో ఉన్నామని, టీడీపీకి మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. కొండయ్య మాట్లాడుతూ ఎన్నికలలో వారు అనుసరించాల్సిన విధానాన్ని, కర్తవ్యాలపై దిశానిర్దేశం చేశారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు చైతన్యవంతులు కావాలి

మండల పరిధిలోని ఈపురుపాలెం గాంధీ పార్కులో శనివారం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మహిళా సదస్సు జరిగింది. డాక్టర్ సజ్జా హేమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తెన్నేట కృష్ణప్రసాద్ సతీమణి శిరీష, కుమార్తె రమ్య, ఎమ్మెల్యే అభ్యర్థి కొం డయ్య కుమార్తె శివనారాయణదేవిలు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతంగా ఆలోచించాలన్నారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. లేదంటే రాష్ట్రం అధోగతి పాలవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి మ్యానిఫెస్టోలో పొందు పరిచిన అంశాలు, బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరించండి .. అండగా ఉంటా

వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని గెలిపించాలని, అన్ని విధాలా అండగా ఉంటానని మాలకొండయ్య అన్నారు. మండల పరిధిలోని గవినివారిపాలెంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో, బీసీ డిక్లరేషన్ ప్రతులను పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. గెలిచాక కూటమి ప్రభుత్వంలో అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళా సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనూరాధ

పోలింగ్ బూత్‌ల పరిశీలన

బల్లికురవ, మే 4 : 13న జరిగే ఎన్నిక సందర్భంగా తీసుకోవాల్సిన చర్యల పై శనివారం సంతమాగులూరు సర్కిల్ సీఐ నరసింహారావు పలు గ్రామాలలో ఉన్న పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు ఆరు రూట్లను ఏర్పాటు చేశామని అన్ని రూట్లలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ప్రజలందరూ ప్రశాంతంగా ఓటు హక్కు వినియెగించుకోనేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంటుందని తెలిపారు. ఈ పరిశీలనలో ఏఎస్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న సీఐ

కనక నాగవరపమ్మ శిడి మహోత్సవానికి ముహూర్తం

13 నుంచి 21వ తేదీ వరకూ తిరునాళ్ల

చినగంజాం, మే 4 : మేటపాలెం మండలం రావూరిపేటలోని కనకనాగవరపమ్మ అమ్మవారి శిడి మహోత్సం, తిరునాళ్లకు ముహూర్తాన్ని నిర్ణయించారు. మండలంలోని సంతరావూరు గ్రామంలోని కనకనాగవరపమ్మ గిలకల మం దిరం ఆవరణలో దేవదాయశాఖ ఈవో బీ శ్రీనివాసరావు సమక్షంలో ఆస్థాన పండితులు డీకే మాస్టార్ శనివారం ముహూర్తాన్ని నిర్ణయించారు. జూన్ 13వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అమ్మవారి తిరునాళ్ల, శిడి మహోత్సవం జరుగుతందని ఈవో తెలిపారు. తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా సంతరావూరు గ్రామంలో ఆరు రోజులు, రెండు రోజులు వేటపాలెం పరిసర ప్రాంతాల్లో, చివరి రోజు అమ్మవారి దేవస్థానం వద్ద శిడి మహోత్సవం, తిరునాళ్ల జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈవో నుంచి ఆచారం ప్రకారం మీసాల శ్రీనివాసరావు ప్రథమ తాంబూలం అందుకున్నారు. అమ్మవారి గిలకల మందిరంలో పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేవీ సుబ్బారావు చౌదరి, కొత్తగర్ల నాగరాజు, అతిన సురేష్, పాలేటి ఆంజనేయులు పాల్గొన్నారు.



ఈవో నుంచి తాంబూలం అందుకుంటున్న మీసాల



పింఛన్ల కోసం బ్యాంకుల ముందు పడిగాపులు కాస్తున్న వృద్ధులు

పింఛన్ కోసం పండుటాకుల పాట్లు

● మండుటెండలో బ్యాంకులచుట్టూ ప్రదక్షిణాలు

● ఏ బ్యాంకులో పడిందో తెలియక ఇబ్బందులు

పర్చూరు, మే 4 : పింఛన్ల కోసం పండుటాకులు నానా పాట్లు పడుతున్నారు. అసలు తమకు ఏ బ్యాంక్‌లో, ఏ ఖాతాలో నగదు జమ అయిందో తెలియక బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఒక పక్క మండుటెండలో మరో పక్క వడగాల్పులతో నిరుపేద వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారింది. బ్యాంక్‌ల ద్వారా పడికాపులు కాస్తున్నారు. మరో పక్క వందలాది మంది బ్యాంకులకు వెళ్లడంతో సిబ్బంది సైతం పింఛన్ల సొమ్ము అందించేందుకు కొంత ఇబ్బందికి గురవుతున్నారు. ఎండ తీవ్రతకు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని అష్టకష్టాల మీద బ్యాంకు వద్దకు చేరుకున్న కొంత మంది వృద్ధులకు తమకు బ్యాంక్‌లో నగదు జమ కాలేదని, గ్రామ సచివాలయాలకు వెళ్లి కనుక్కోండి అని చెప్పడంతో ఏమిచేయాలో పాలుపోని స్థితిలో వృద్ధులు విలపిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటికే పింఛన్ అందించే అవకాశం ఉన్నా మమ్మల్ని ఇలా మండుటెండలో ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగన్ రాజకీయ కుట్రకు తాము బలయ్యామని వృద్ధులు, వితంతువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి కోసం ఇలా ప్రతిపక్షం మీద బురద జల్లేందుకు ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు.



సాధునగర్ వద్ద రోడ్డు పక్కకి పడిపోయిన బస్సు

ట్రావెల్స్ బస్సు బోల్తా

● ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు

అద్దంకి, మే 4 : ట్రావెల్స్ బస్ రోడ్డు మార్జిన్‌లోకి దూసుకు పోయి పడిపోయింది. దీంతో ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న ట్రావెల్స్ బస్ శనివారం వేకువజామున అద్దంకి మండలం సాధునగర్ సమీపంలోకి వచ్చే సరికి రోడ్డు మార్జిన్‌లోకి దూసుకుపోయింది. బస్ ప్రమాదం జరిగిన సమయంలో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. అందులో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్వల్ప గాయాలు అయిన వారితో పాటు మిగిలిన ప్రయాణికులు వేరే వాహనాలలో వెళ్లిపోయారు. సంఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించారు. డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకోవడంతో ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.



ఎంపీడీవో నగేష్‌కుమారికి రాజీనామాలు అందజేస్తున్న వలంటీర్లు

వలంటీర్ల రాజీనామాల పరంపర

● ఎంపీడీవోకి 88 మంది సమర్పణ

సింగరాయకొండ, మే 4 : సింగరాయకొండ మండలంలో వైసీపీ నేతల ఒత్తిడితో వలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతోంది. శనివారం పలు గ్రామాలకు చెందిన 88 మంది వలంటీర్లు ఎంపీడీవో నగేష్‌కుమారికి రాజీనామా పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు మండలంలో 148 మంది వలంటీర్ల రాజీనామాలు అందాయని ఎంపీడీవో తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వాడుకోవడానికి వైసీపీ నేతలు వలంటీర్లను ప్రలోభపెట్టి, బెదిరింపులకు గురిచేసి వారిచేత రాజీనామాలను చేయిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా చివరకు ప్రజాక్షేత్రంలో వైసీపీకి భంగపాటు తప్పదని హెచ్చరిస్తున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

● పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కరువు

● పీవోలు, ఏపీవోలు ఇక్కట్లు

● అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

● ఒంగోలులో మూడు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్

ఒంగోలు (కలెక్టరేట్), మే 4 : జిల్లావ్యాప్తంగా శనివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తొలిరోజు ఎన్నికల విధులకు నియమితులైన పీవోలు, ఏపీవోలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఆది, సోమవారాల్లో ఇతర పోలింగ్ అధికారులు (ఓపీవోలకు) ఓటింగ్ జరుగుతుంది. మరోవైపు 80 ఏళ్లపైబడిన వృద్ధులు, 40శాతానికిపైన వైకల్యం ఉన్న దివ్యాంగులకు హోం ఓటింగ్ కొనసాగుతోంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం సంతనూతలపాడుకు సంబంధించిన ఫెసిలిటేషన్ సెంటర్ (పోలింగ్ కేంద్రం)ను చీమకుర్తిలో, మిగిలిన ఏడు అసెంబ్లీ స్థానాలకు ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేశారు.

ఆలస్యంగా ప్రారంభమైన ఓటింగ్

జిల్లావ్యాప్తంగా శనివారం ఉదయం 7గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ ప్రక్రియ కొన్ని ప్రాంతాల్లో 9గంటలకు మొదలైంది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో 10 గంటల తర్వాత ప్రారంభమైంది. ఓటింగ్‌కు అవసరమైన బ్యాలెట్ పత్రాల పంపిణీలో జాప్యం కారణంగా ఈపరిస్థితి ఏర్పడింది. ఉదయం 11 గంటల ప్రాంతంలో నగరంలోని డీఆర్‌ఆర్ఎం హైస్కూల్‌లో జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. అక్కడ కనీస సౌకర్యాలు లేకపోవాన్ని గుర్తించిన ఆయన సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్వో సుబ్బారెడ్డి, మునిసిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు తదితరులు ఉన్నారు.

కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కరువు

ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్లు వేసేందుకు వచ్చే ఉద్యోగులకు కనీస సౌకర్యాలు కల్పించే విషయం లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న విమర్శలు వ్యక్తమవుతున్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధి కంగా ఉన్నా మంచినీటితోపాటు, ఉద్యోగులకు నీడ కోసం కనీసం టెంట్లు కూడా వేయలేదు. దీంతో ఉద యం 7 గంటలకు కేంద్రాలకు చేరుకున్న పీవోలు, ఏపీ వోలు ఇబ్బంది పడ్డారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆల స్యంగా ప్రారంభమవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

హోరెత్తిన ప్రజాగళం

దర్శిలో బాబు సభ సూపర్ సక్సెస్

వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు

మండుటెండలోనూ కిక్కిరిసిన పట్టణ వీధులు

ఉత్సాహంతో కేరింతలు కొట్టిన యువత

దర్శిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

రాలిపోతున్న నవరత్నాలు

జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు

టీడీపీ అధినేత చంద్రబాబు

ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్శిలో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్న ప్రజాగళం ప్రచార యాత్ర సభ సూపర్ సక్సెస్ అయింది. నియోజకవర్గం నలుమూలల నుంచి శ్రేణులు వేలాదిమంది ఉత్సాహంగా తరలివచ్చాయి. మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళలు, చిన్నారులు, వృద్ధులు అధికసంఖ్యలో సభకు హాజరుకావటం విశేషం. స్వచ్ఛందంగా వేలాదిమంది సభకు హాజరుకావటంతో కేడర్‌లో ఉత్సాహం పొంగిపోయింది. అధినేత చంద్రబాబు ప్రసంగాన్ని ఆసక్తిగా వినటంతోపాటు విక్టరీ చూపుతూ కేరింతలు కొట్టారు. వైసీపీ పాలకులను విమర్శించినప్పుడు, సీఎం జగన్ అవినీతి అక్రమాల గూర్చి ప్రస్తావించినప్పుడు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది. బాబు ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ అవునా కాదా? అంటూ ప్రజల నుంచే సమాధానాలు రాబట్టారు. టీడీపీ సభ విజయవంతం కావటంతో వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించటం ఖాయమని శ్రేణులు భావిస్తున్నాయి.



దర్శిలో జరిగిన సభకు వేలాదిగా హాజరైన జనం (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న చంద్రబాబు

దర్శి, మే 4 : దర్శి నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని టీడీపీ అధినేత చంద్రబాబు భరోసా ఇచ్చారు. దర్శిలో శనివారం మధ్యాహ్నం జరిగిన ప్రజాగళం బహిరంగసభలో ఆయన మాట్లాడారు. నిలిచిపోయిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ శిక్షణ పరిశోధన కేంద్రం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. జాబు రావాలంటే బాబు రావాలి.. గంజాయి వద్దు జాబు ముద్దు అని ప్రజల చేతనే చెప్పించారు. గోదావరి నీళ్లను నాగార్జునసాగర్‌లో కలిపి సాగునీరు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. తాళ్ళూరులో మొగిలిగుండాల రిజర్వాయర్ టీడీపీ హయాంలో శంకుస్థాపన చేసినప్పటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రిజర్వాయర్ నిర్మాణం చేస్తామన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేసి హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు దర్శి ప్రాంత ప్రజలు సులభంగా వెళ్లేలా రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. మూసీ నదిపై పెదఉయ్యాలవాడ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేస్తామన్నారు. చందవరం వద్ద ఓవర్‌బ్రిడ్జికి అప్రోచ్‌రోడ్డు లేకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాము అధికారంలోకి రాగానే అప్రోచ్‌రోడ్డు వేస్తామని దర్శికి మహర్దశ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఒంగోలుకు మంచి ఎంపీ, బ్రాండ్ అంబాసిడర్, అజాతశత్రువు, నిజాయితీకి మారుపేరైన మాగుంట శ్రీనివాసరెడ్డి కావాలా, ఎర్రచందనం స్మగ్లర్ వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కావాలా అని ప్రశ్నించారు. సుదీర్ఘ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వైద్య వృత్తిలోనే కాక ప్రజా జీవితంలో కూడా హీరోగా సేవలందిస్తారని చెప్పారు. గొట్టిపాటి లక్ష్మి తండ్రి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేశారని, ఆమె బాబాయి గొట్టిపాటి రవి సమర్థవంత నాయకుడిగా కొనసాగుతున్నారని చెప్పారు. ఎన్నికల క్యాంపెయిన్‌లో ఉండి కూడా గర్భిణి పురిటినొప్పులతో ఉన్న సమాచారం తెలియటంతో ఆపరేషన్ చేసి తల్లి బిడ్డను కాపాడిన గొట్టిపాటి లక్ష్మి సమర్థవంతమైన డాక్టరే కాక ప్రజా నాయకురాలని ప్రశంసించారు. జనసేనాని పవన్‌కల్యాణ్ ఒక పవర్ స్టార్, ప్రజా జీవితంలో నిజమైన హీరో అని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా సైకోను ఇంటికి పంపాలనేది లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారని ప్రశంసించారు. దేశాన్ని 2047కు నెంబర్-1 గా చేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ ముందుకు సాగుతున్నారన్నారు. తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్-1 గా ఉంచాలనేదే మాసంకల్పమన్నారు. ఐదేళ్ళు జగన్ పరదాలు కట్టుకొని తిరిగారు.. చెట్లు నరికారు.. ఎన్నికల ముందు ప్రజల దెగ్గరకు వచ్చి మళ్లీ తలపై చేయి వేసి, బుగ్గలు నిమిరి ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఆ మోసాల మాయలో పడొద్దని సూచించారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే కూటమిని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



సభలో చంద్రబాబు ప్రసంగానికి మహిళల నుంచి కేరింతలు, ఈలలు

ఓట్ల కోసం శవరాజకీయాలు

ఓట్ల కోసం ముసలి వాళ్లతో సీఎం వైఎస్ జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజలను అన్నిరకాలుగా ముంచిన జగన్‌కు ఓటు అడిగే హక్కులేదని చెప్పారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మలు ఎందుకని ప్రశ్నించారు. ట్రాక్టర్ ఇసుక రూ.వెయ్యి నుంచి రూ.5వేలకు పెంచారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఇసుక మాఫియాను తుంగలో తొక్కేసి ప్రజలకు ఉచితంగా ఇసుకను అందిస్తామన్నారు. నాడు క్వార్టర్ బాటిల్ రూ.60 ఉంటే, నేడు రూ.200కు పెంచారన్నారు. నాసిరకం మద్యం తాగటం వల్ల ప్రజల ఆరోగ్యాలు చెడిపోయి అకారణంగా మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జే బ్రాండ్లతో ఆడబిడ్డల తాళిబొట్లు తెంచుతున్నారన్నారు. మద్యం నిషేధం విధించి ఓట్లు అడుగుతానన్న జగన్ మాట తప్పి మహిళలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్ హత్యా రాజకీయాలు చేస్తూ ప్రజలపై తప్పుడు కేసులు పెడుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. 2014లో తండ్రి లేని బిడ్డను అని చెప్పారు.. రిలయన్స్‌పై దాడులు చేయించారు.. 2019లో జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు బాధ్యులు ఎవరని ఆయన గట్టిగా ప్రశ్నించారు. హూకిల్డ్ బాబాయి అని ప్రజలను అడిగి సమాధానం రాబట్టారు. 2019లో కోడికత్తి డ్రామా ఆడి ప్రజలను మోసం చేసిన జగన్ ఇప్పుడు గులక రాయి డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. శవ రాజకీయాలు చేయటం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని ధ్వజమెత్తారు.

సూపర్ సిక్స్‌తో అద్భుతమైన మేనిఫెస్టో తెచ్చాం

సూపర్ సిక్స్ పథకాలతోపాటు అద్భుతమైన మేనిఫెస్టోను తెచ్చామని చంద్రబాబు చెప్పారు. కేంద్రంలో మోదీ గ్యారెంటీతో పాటు కూటమి మేనిఫెస్టో విడుదల చేయటం జరిగిందన్నారు. మన మేనిఫెస్టో ప్రజల్లో విపరీతమైన ఆదరణ పొంది గలగలలాడుతుంటే జగన్ మేనిఫెస్టో వెలవెలబోయిందన్నారు. వృద్ధులకు రూ.200 నుంచి రూ.2 వేలకు పెంచింది ఎవరనే విషయాన్ని ప్రజలకు వివరించి సైకోకు గూబ తగిలేటట్లు సమాధానం చెప్పాలని కోరారు. ప్రజలకు సేవ చేయాల్సిన వలంటీర్లను రాజకీయ ఏజంట్లుగా వాడుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు పింఛన్ రూ.4వేలకు పెంచి జూన్ నెలలో పంపిణీ చేస్తామన్నారు. ఒక వ్యక్తి లక్షల కోట్లు దోచుకొని ప్రజలను బానిసలుగా పెట్టుకొని పాలించాలని చూస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పేదరికం లేని సమాజం నిర్మాణం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు తీర్చుతామన్నారు. సభలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ దర్శి ఇన్‌చార్జ్ గోరంట్ల రవికుమార్, జనసేన దర్శి ఇన్‌చార్జ్ గరికపాటి వెంకట్ పాల్గొన్నారు.

డబ్బుతో ఎర.. ఉద్యోగి ససేమిరా!

ఓటుకు రూ.3 నుంచి 5వేలతో కొనుగోలుకు ప్రయత్నం

ఆరంభంలోనే వైసీపీకి చేదు అనుభవాలు

ప్రలోభాలకు లొంగమని తేల్చిచెబుతున్న ఉద్యోగులు

ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



ఓటు వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

వైసీపీ ప్రభుత్వంపై ప్రభుత్వ ఉద్యోగుల్లో నెలకొన్న వ్యతిరేకత ఆరంభంలోనే బట్టబయలైంది. వారి ఓట్ల కోసం సామదాన దండోపాయాలు ఉపయోగించిన వైసీపీ చివరికి డబ్బుతో కొనుగోలుకు విఫలయత్నం చేసింది. అయినా అధిక శాతం ఉద్యోగులు ప్రలోభాలకు తాము లొంగమని పలుచోట్ల బహిరంగంగా వ్యాఖ్యానించటం కనిపించింది. గతం కన్నా ఈ పర్యాయం ఒక్కొక ఉద్యోగి ఓటుకి రూ.3వేల నుంచి రూ.5వేలు వరకు ఆయా ప్రాంతాలను బట్టి కొనుగోళ్లకు ప్రయత్నించారు. ఆ స్థాయిలో కాకపోయినా అడపాదడపా కొనుగోళ్లకు ప్రత్యర్థి పక్షాలు ప్రయత్నించాయి. అయితే గతం కన్నా భిన్నంగా ఎక్కువశాతం మంది ఉద్యోగులు వైసీపీ నేతలు ఇచ్చే డబ్బులను తిరస్కరించటం విశేషం. అంతేగాక టీడీపీ నుంచి కూడా డబ్బులు అందే ప్రతిపాదనను ఎక్కువమంది తిరస్కరించటం కూడా ఈసారి ప్రత్యేకత. మొత్తంగా జిల్లాలో శనివారం ప్రారంభమైన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్ సందర్భంగా ఉద్యోగ వర్గాలలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత బహిరంగంగానే కనిపించింది.

పోలింగ్ విధానం మార్పుతో..

గత పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని మార్చివేసి ఉద్యోగులు నేరుగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి అక్కడే ఓటు వేసి వెళ్లాలని ఈ పర్యాయం ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. గతంలో ఉద్యోగులు ఇంటి వద్ద ఓటువేసి దాన్ని సంబంధిత అధికారులకు నేరుగా కానీ, పోస్టల్‌లో కానీ ఇతరత్రా ద్వారా కానీ పంపించే అవకాశం ఉండేది. ఈ పర్యాయం కేటాయించిన పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లి బ్యాలెట్ పేపరు తీసుకుని అక్కడే ఓటు వేసి బాక్సులో వేయాల్సి ఉంది. దీంతో శనివారం నుంచి నాలుగురోజుల పాటు ముందుగా ఓటు వేసుకోవాలనుకున్న ఉద్యోగులకు ఈ అవకాశాన్ని కల్పించారు. అందులోభాగంగా పోలింగ్ కేంద్రాల అధికారులు (పీవో), సహాయ పోలింగ్ అధికారులు (ఏపీవో)లుగా డ్యూటీలు పడ్డవారికి శుక్రవారం ఓటు వేసుకునే అవకాశం కల్పించారు. మిగిలిన వారికి రేపటి నుంచి ఆయా విభాగాల వారీ సమయాన్ని కేటాయించారు.

ఒంగోలులోనే అత్యధికం

కొత్త ప్రకాశం జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 24,631 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అత్యధికంగా ఒంగోలు అసెంబ్లీలో 5,884 మంది, గిద్దలూరులో 3,772 మంది, కనిగిరిలో 3,003 మంది, మార్కాపురంలో 3,100 మంది ఉన్నారు. ప్రతి నియోజకవర్గంలోను 2వేలకుపైబడి ఈ ఉద్యోగులు ఉన్నారు. ఆయా కేంద్రాలలో ఈ రోజు వారికి ఓటు వేసుకునే అవకాశం కల్పించటంతో వారి ఓట్ల కోసం ప్రధాన రాజకీయపార్టీలు తీవ్రంగా పోటీపడ్డాయి. ఉద్యోగుల్లో ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను గుర్తించి కాబోలు వైసీపీ తరఫున ప్రలోభాలపర్వం భారీగా పెంచారు. ఒంగోలు, దర్శిలాంటి నియోజకవర్గాలలో ఒక్కొక్కరికి రూ.5వేలు ప్రకారం ఇచ్చేందుకు వైసీపీ మద్దతుదారులు ప్రయత్నించారు. మిగిలినచోట్ల 3వేల ప్రకారం పంపిణీ చేసే ప్రయత్నం చేశారు. అయితే వైసీపీ నాయకులు ఆశించిన రీతిలో ఉద్యోగులు ముందుకొచ్చి డబ్బులు తీసుకోకపోవటం విశేషం. ఒంగోలులో వైసీపీకి మద్దతుగా ప్రతి ఎన్నికల్లో రమారమి 150 మంది ఉద్యోగుల బ్యాలెట్ పత్రాలను సేకరించే ఒకరు ఈసారి విశ్వప్రయత్నం చేసినా 15మందే వైసీపీ తరఫు నుంచి డబ్బులు తీసుకునేందుకు సిద్ధపడినట్లు సమాచారం. ఇదే పరిస్థితి దాదాపు అన్నిచోట్ల కనిపించింది. మార్కాపురంలోను ఒక పోలింగ్ కేంద్రానికి ఆమడదూరంలో డబ్బు పంపిణీకి ప్రయత్నించిన కొందరికి చేదు అనుభవం ఎదురైంది. అక్కడ పరిస్థితిని గమనిస్తే 60శాతం మంది మేము డబ్బులు తీసుకోం, ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకున్నామంటూ బహిరంగంగానే చెప్పటం విశేషం.

ఆ డబ్బు అనాథ శరణాలయానికి ఇస్తా

గిద్దలూరులో ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఉద్యోగి తమ మనోభావాలను ఈ ప్రభుత్వం దెబ్బతీసింది. డబ్బుకన్నా ఆత్మగౌరవం ముఖ్యం అంటూ ఒక ఉద్యోగి భావోద్వేగంతో వ్యాఖ్యానించటం విశేషం. దర్శిలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద డబ్బు తీసుకున్న ఒక ఉద్యోగిని 'డబ్బు సరే, ఓటు ఎవరికి వేస్తున్నారు' అని ప్రశ్నించగా 'అది మా ఇష్టం.. మా జీవితాలకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు, పాలనా తీరుకు అనుగుణంగా ఎవరికి ఓటు వేయాలనేది నిర్ణయించుకుంటాం. డబ్బు తీసుకోవటం తప్పే ఈ పర్యాయం ఈ డబ్బును ఓ అనాథ శరణాలయానికి పంపిస్తా' అని బహిరంగంగానే చెప్పారు. మార్కాపురంలో ఒక పోలింగ్ కేంద్రం వద్ద కొందరు ఉద్యోగులు అవతలి పార్టీ వాళ్లు ఏమీ ఇవ్వలేదు, మీరేమైనా ఇస్తారా.. అంటూ విచ్చలవిడిగా డబ్బులు పంచుతున్న పార్టీ వారిని అడగటం వారు హుటాహుటిన సుమారు 14మంది ఉద్యోగులకు డబ్బులు పంపినట్లు తెలిసింది. ఆ తర్వాత ఏమీ తెలియదన్నట్లుగా ఆ ఉద్యోగులను ఓటు ఎవరికి వేస్తున్నారంటూ ప్రశ్నిస్తే వెయ్యాలనుకున్న వారికే వేస్తామంటూ సరైన సమాధానం ఇచ్చారు. మొత్తమ్మీద ఉద్యోగుల ఓట్ల కోసం వైసీపీ దర్శి, ఒంగోలు లాంటి ప్రాంతాల్లో ఒక్కో ఓటుకు 5వేలు చెల్లించే ప్రయత్నాలు చేయగా మార్కాపురం, కొండపిలాంటి నియోజకవర్గాలలో రూ.3వేలు, ఇతర నియోజకవర్గాలలో రూ.2వేలుకు మించి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. కొన్ని నియోజకవర్గాలలో టీడీపీ మద్దతుదారులు కూడా డీ అంటే డీ అనే విధంగా డబ్బులు ఇచ్చే ప్రయత్నం చేశారు. మొత్తం పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి సమీక్షిస్తే గత ఎన్నికల సమయంలో వలే ఉద్యోగులు డబ్బులు తీసుకునేందుకు ఆరాటపడిన దాఖలాలు కనిపించలేదు. ప్రత్యేకించి అధికార పార్టీ వారి నుంచి డబ్బులు తీసుకునేందుకు వెనుకడుగు వేశారు. తొలిరోజు ఎదురైన ఈ అనుభవంతో రానున్న నాలుగురోజుల్లో ఉద్యోగుల ఓట్లకోసం ఎలాంటి అధికారపార్టీ అభ్యర్థులు ఎన్ని కుయుక్తులు పన్నుతారో వేచిచూడాల్సి ఉంది.

అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియ పరిశీలన

ఒంగోలు(కలెక్టరేట్), మే 4 : ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల్లో ఉపయోగించే అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను శనివారం జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్‌కుమార్ పరిశీలించారు. స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోడౌన్‌ను దినేష్‌కుమార్ సందర్శించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొత్తం 2,408 బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీని రాత్రికి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి అధికారులు తెచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఈవీఎంల కమిషనింగ్ పూర్తి అవుతున్నందన సోమవారం నుంచి లోక్‌సభ ఎన్నికలలో వినియోగించే ఈవీఎంల కమిషనింగ్‌చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో కమిషనింగ్‌ను దినేష్‌కుమార్ పరిశీలించి పలు సూచనలు చేశారు.

నూరుశాతం సర్వే నిర్వహించాలి

ఒంగోలు(కలెక్టరేట్), మే 4 : జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో లార్వాపై సర్వేను నూరుశాతం చేసేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక మలేరియాఅధికారి కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశాలు, వలంటీర్లు సెక్రటేరియల్ సిబ్బంది నూరుశాతం హాజరు కావాలన్నారు. గ్రామ, పట్టణాల్లో ప్రతిగృహంలో సర్వే చేసి ఏమైనా లార్వాలను గుర్తిస్తే వాటినింటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగుకాలువల్లో ఉన్న చెత్తను తొలగింపుతో పాటు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులలు ల్యాబ్ దగ్గరకు మర్యాదపూర్వకంగా సిబ్బంది నడుచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మానస, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సురేష్‌కుమార్

శునకాల దాడిలో 33 గొర్రె పిల్లలు మృతి

ముండ్లమూరు, మే 4: మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామం లో శనివారం మధ్యాహ్నం కుక్కల దాడిలో ఇండ్ల మల్లయ్యకు చెందిన 33 గొర్రె పిల్లలు మృతి చెందాయి. గొర్రె పిల్లలను మల్లయ్య దొడ్లో తోలి మేత కోసం పొలం వెళ్ళాడు. భార్య బంధువులు చనిపోతే చూడటానికి వెళ్ళింది. సాయంత్రం భార్య ఇంటికి వచ్చి గొర్రెల వద్దకు వెళ్ళి చూడగా 33 గొర్రె పిల్లలు చనిపోయి ఉన్నాయి. దీంతో ఒక్కసారిగా ఆమె కుప్ప కూలి పోయింది. మందలో కుక్కలు జొరబడి గొర్రె పిల్లలను చంపటంతో బోరున విలపించారు. వీటి విలువ రూ. 2 లక్షలకు పైగా ఉంటుంది.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Nellore | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు సిటీ

జడ్పీ సమావేశం వాయిదా

నెల్లూరు (జడ్పీ), మే 4: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయి దా పడింది. శనివారం జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జడ్పీ సమావేశ మందిరంలో సమావేశం జరిగేలా నిర్వహించారు. అయితే, కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్‌పర్సన్‌ప్రకటించారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి మూడు నెలలకోమారు జడ్పీ సమావేశం నిర్వహించాల్సి ఉంది. దీంతో సీఈవో కన్నమ నాయుడు సమావేశం ఏర్పాటు చేశారు. అయితే కేవలం నలుగురు జడ్పీటీసీలు, ఒక కో-ఆప్షన్ సభ్యుడు మాత్రమే హాజరయ్యారు. దీంతో సంఖ్యా బలం లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది.

నేడు వైఎస్ షర్మిల పర్యటన

- కోవూరులో బహిరంగ సభ



నెల్లూరు (వైద్యం): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదివారం జిల్లాలో పర్య టించనున్నారు. కోవూరు నియోజక వర్గం కోవూరు బజారు సెంటర్‌లో జరిగే న్యాయయాత్ర బహిరంగ సభలో ఆమె పాల్గొననున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు షర్మిల జిల్లాలో ప్రచారానికి వస్తున్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు, ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొననున్నారు.

తుస్సుమన్న సిద్ధం!

ఆకట్టుకోని సీఎం జగన్ ప్రసంగం ● ఏం చేశారో చెప్పుకోలేని దుస్థితి ● బలవంతంగా దుకాణాల మూత ● మధ్యలోనే జనం జంప్!



నెల్లూరు, మే 4 (ఆంధ్రజ్యోతి): సిద్ధం సభ తుస్సుమంది.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభ జనాల్ని ఆకట్టుకోలేకపోయింది. నెల్లూరుకు ఏం చేశారో సీఎం స్పష్టంగా చెప్పలేకపోయారు. ఇక గతంలో ఇచ్చిన హామీల ఊసే ఎత్తలేదు. ప్రతిపక్షాలు మాయమాటలు, అబద్ధాలు చెబుతున్నాయని మాట్లాడుతూ జగన్ అబద్ధాలు చెప్పడంపై అక్కడున్న వారు ఆశ్చర్యపోయారు. సిద్ధం ఎన్నికల ప్రచార సభను శనివారం నెల్లూరు నగరంలో ఏర్పాటు చేశారు. అనుకున్న సమయం ప్రకారం మధ్యాహ్నం మూడు గంటలకు జగన్ నెల్లూరుకు రావాల్సి ఉన్నా గంటన్నర ఆలస్యంగా 4:30 గంటలకు చేరుకున్నారు. వీఆర్సీ మైదానం నుంచి గాంధీబొమ్మ వరకు రోడ్‌షో ఉంటుందని చెప్పినా, కారు దిగకుండా నేరుగా సభా వేదిక వద్దకు వెళ్లారు. దాదాపు 40 నిముషాలకుపైగా ప్రసంగించిన జగన్మోహన్‌రెడ్డి.. నెల్లూరు జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేస్తారో మాత్రం చెప్పలేదు. గత ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చామని జగన్ ప్రకటించగా, ఆ సమావేశానికి వచ్చిన పలువురు మహిళలు మద్య పాన నిషేధం ఎందుకు చేయలేదో నని మాట్లాడుకోవడం కనిపించింది. మరికొందరైతే 'అవునవును.. సీపీఎస్ రద్దు చేశారు, రాజధాని నిర్మించారు, ఉచిత ఇసుక ఇచ్చారు, డీఎస్సీ ఇచ్చారు, పోలవ రం పూర్తి చేశారు, రోడ్లను సుందరంగా తీర్చిదిద్దారు'... అంటూ కామెంట్లు చేశారు. కాగా సభ జరుగు తుండగానే పలువురు వెనుదిరిగారు. సభ ముగిసే సమయానికి సభా ప్రాంతంలోని రోడ్లన్నీ వెలవెలబో యాయి. నెల్లూరు సభకు చుట్టుపక్కల నియోజకవర్గాల నుంచి కూడా జనాల్ని తీసుకొచ్చారు. ఒక్కొక్కరికి రూ.300 ఇచ్చినట్లు అక్కడ చెప్పుకోవడం గమనార్హం.



బారికేడ్లు ఉన్నా పోలీస్ పహారా ఉండాల్సిందేనట!

● హామీల ఊసేది..?

జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి.. గతంలో జిల్లాకు ఇచ్చిన హామీల గురించి మాత్రం మాట్లాడలేదు. కనీసం జిల్లాలోని సమస్యలను కూడా ప్రస్తావించలేదు. ఆఖరుకు రేపు మళ్లీ అధికారంలోకి వస్తే ఏ విధంగా అభివృద్ధి చేస్తామో కూడా చెప్పలేదు. దీనిపై రకరకాల కామెంట్లు వినిపించాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎయిర్‌పోర్టుల ను విస్తరించినట్లు జగన్ చెప్పారు కానీ, జిల్లాలోని దగదర్తి వద్ద ఎయిర్‌పోర్టు పనులను ఎందుకు ఆపేశారో మాత్రం చెప్పలేదు. మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల పనులు జరుగుతున్నాయన్నారు. మరి జిల్లాలో ఆ పనులు ఎక్కడ జరుగుతున్నాయో ఎవరికీ తెలియలేదు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చామని జగన్ ప్రకటించారు.. కానీ నెల్లూరు జిల్లాలో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారు.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు.. అన్నది మాత్రం చెప్పలేదు. అధికారుల లెక్కల ప్రకారం రూ.1300 కోట్ల భారీ పరిశ్రమలు మాత్రమే వైసీపీ హయాంలో జిల్లాలో ఏర్పాటైనట్లు చెబుతుండడం గమనా ర్హం. రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు జగన్ ప్రకటించారు.. మరి గత ప్రభుత్వం నిర్మించిన వేల టిడ్కో ఇళ్లను ఎం దుకు పేదలకు అప్పగించలేదన్నది మాత్రం స్పష్టం చేయలేదు.నెల్లూరులో భూగర్భ డ్రైనే జీ, తాగునీటి పథకాల పనులను ఐదేళ్లుగా ఎందుకు ఆపేశారో కూడా ఆయన సమాధా నం చెప్పలేదు. పెన్నా పొర్లుకట్లను ఏడాదిలో పు నిర్మించి వరద ముంపు నుంచి నగరవాసు లను కాపాడుతామని రెండేళ్ల కింద హామీ ఇచ్చిన జగన్.. ఇప్పుడు దాని ఊసే ఎత్తలేదు. సోమశిల జలాశయం అత్యంత ప్రమాదంలో ఉందని నిపుణుల కమిటీ హెచ్చరించినా దాన్ని గురించి అసలు మాట్లాడ లేదు. జిల్లాకు తలమానిక మైన కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌లో ఆప రేషన్స్ నిలిచిపోతే దాని గురించే ప్రస్తావనే లేదు.

● ప్రజలకు నరకం

జగన్ పర్యటన నేప థ్యంలో వీఆర్సీ నుంచి గాంధీబొమ్మ వరకు డివైడర్ ఎవరూ దాటకుండా బారి కేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో పొగతోటలోని ఆసుపత్రు లకు వచ్చిన రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలానే ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న వీధులకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎవరూ కూడా ఆ వీధుల నుంచి రాకుండా అడ్డుకున్నారు. ఇక మధ్యాహ్నం నుంచి వీఆర్సీ-గాంధీబొమ్మ మధ్యన రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణాలను బలవంతంగా మూసివేయించారు. సాయంత్రం ఆరు గంటలకు జగన్ తిరుగుపయనమయ్యే వరకు దుకాణాలను తెరవనీయలేదు.



బారికేడ్ల ఏర్పాటుతో తప్పనిపాట్లు

నీట్ రూల్స్.. వెరీ టఫ్

- జిల్లాలో నేటి మధ్యాహ్నం పరీక్ష
- కఠిన ఆంక్షల మధ్య నిర్వహణ
- 4,500 మందికిపైగా విద్యార్థుల హాజరు
- 6 కేంద్రాల్లో నిర్వహణ



నెల్లూరు (విద్య), మే 4 : ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్-అండర్ గ్రాడ్యు యేట్(నీట్-యూజీ) ప్రవేశ పరీక్ష ఆది వారం జరగనుంది. జిల్లాలోని ఆరు కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తు న్నారు. 4,500 మందికిపైగా విద్యార్థులు హాజరవు తున్నట్లు వివిధ కళాశాలల యాజమాన్యాలు తెలిపాయి. జిల్లాలోని అక్షర విద్యాలయం, వీఆర్ ఐపీఎస్, గీతాంజలి ఇంజనీరింగ్, కావలి ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, తడలోని పద్మావతి సీబీఎస్ఈ, గూడూరు శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన నిబంధనల నడుమ నీట్ నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. విద్యార్థులు నిర్ణీత సమయం కంటే ముందుగానే పరీక్ష కేంద్రా లకు చేరుకోవాల్సి ఉంటుంది. వారిని పూర్తిగా పరిశీలించిన తర్వాతే పరీక్ష హాలులోకి అనుమతిస్తారు. ఆఫ్‌లైన్ పద్ధతిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. అయితే వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 11 గంటల నుంచే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తున్నట్లు నిర్వాహకు లు తెలిపారు. 1.30 గంటల తరువాత వచ్చిన విద్యార్థులను ఎట్టి పరిస్థి తుల్లోనూ అనుమతించరు. విద్యార్థులు నిబంధనలపై అవగాహన కలిగి ఉండి ఒత్తిడి లేకుండా పరీక్ష రాసి విజయం సాధించాలని నిపుణులు సూచిస్తున్నారు.



నెల్లూరు : పొదలకూరు రోడ్డులోని బాలుర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్

నెల్లూరు(హరనాథపురం), మే 4: జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం నుంచి ప్రారంభం కానున్నది. మంగళవారం వరకు ఈ ప్రక్రియను నిర్వహించనున్నారు. దీంతో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభం అయినట్లే. జిల్లావ్యాప్తంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు, అత్యవసర సేవల సిబ్బందికి అన్నీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటును ఈనెల 5,6,7 తేదీల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల లోగా వినియోగించు కోవచ్చు. సుమారుగా 20వేల మందికిపైగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్నారు.

● ఓట్ల కోసం వేట

ఈ ఎన్నికల్లో ఏదో రకం గా గెలి చేం దుకు, పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను ప్రలోభ పెట్టేం దుకు ప్రధాన రాజకీయ పార్టీల నేతలు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల ఫోన్ నెంబర్లను వారు సేకరిం చారు. వారికి ఫోన్లు చేసి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

● ఒక రోజు క్యాజువల్ లీవ్ : కలెక్టర్

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవడానికి ఈసీ ఒక రోజు క్యాజువల్ లీవ్ మంజూరు చేసిందని కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆది, సోమ, మంగళవారాల్లో ఏదో ఒకరోజు వారు సెలవు తీసుకుని పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించు కోవాలన్నారు. అలాగే సర్వీసు ఓటర్లు కూడా నియోజక వర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని వివరించారు. కాగా, నగరంలోని దర్గామిట్ట జడ్పీ హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. ఈ స్కూల్లో గదుల ఏర్పాట్లు, వెబ్‌కాస్టింగ్ తదితర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీఓ, ఏపీఓ, ఓపీఓలకు పోస్టల్ బ్యాలెట్‌పై నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు.

జిల్లాలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు

అసెంబ్లీ నియోజకవర్గం	ఫెసిలిటేషన్ ఏర్పాటు చేసిన ప్రాంతం
కందుకూరు	జడ్పీ బాలికల హైస్కూల్, ఓవీ రోడ్డు
కావలి	జడ్పీ బాలుర హైస్కూల్
ఆత్మకూరు	ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ,
కోవూరు	పీఆర్ఎస్ ప్రభుత్వ బాలికల హైస్కూల్
నెల్లూరు సిటీ	డీకేడబ్ల్యూ కాలేజీ, నెల్లూరు
నెల్లూరు రూరల్	వీఆర్ లా కాలేజీ, నెల్లూరు
ఉదయగిరి	ప్రభుత్వ జూనియర్ కాలేజీ
తిరుపతి పార్లమెంట్ పరిధి - సర్వేపల్లి	క్యూబా ఇంజనీరింగ్ కాలేజీ
ఇతర జిల్లాల వారు	జడ్పీ బాలుర హైస్కూల్, దర్గామిట్ట, నెల్లూరు



బొల్లినేనితో మాట్లాడుతున్న సోమిరెడ్డి, బీద

మర్యాద ఇచ్చినా, ఇవ్వకున్నా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తా!

- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని

ఉదయగిరి రూరల్, మే 4: అవతలి వ్యక్తి మర్యాద ఇచ్చినా ఇవ్వకున్నా టీడీపీ ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని, తనకు టికెట్ రాకపోవడంపై మనస్తాపానికి గురైన మాట వాస్తవమేనని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు అన్నారు. శనివారం రాత్రి ఉదయగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 14 ఏళ్లు పార్టీకి సేవ చేసిన తాను పార్టీని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పార్టీకి ద్రోహం చేసే మనస్తత్వం తనది కాదన్నారు. అవతలి వ్యక్తి గౌరవంగా పని చేయించుకోవాలని, కనీసం తనను నామినేషన్‌కు కూడా గౌరవంగా పిలవలేదన్నారు. మర్యాద ఇచ్చినా ఇవ్వకపోయినా అధినేత నిర్ణయానికి కట్టుబడి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు. నెల్లూరు పార్ల మెంట్, ఉదయగిరి అభ్యర్థుల విజయానికి ప్రతి మండల కేంద్రాల్లో ప్రచారం చేస్తానని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయి తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నేతలు పొన్నెబోయిన చెంచ లబాబుయాదవ్, మేకపాటి శాంతకుమారి రియాజ్, బొజ్జా నరసిం హులు తదితరులు పాల్గొన్నారు.

● సోమిరెడ్డి, బీదలతో భేటీ

నెల్లూరులోని వేదాయపాళెంలోని టీడీపీ నేతలు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, బీద రవిచంద్రలతో బొల్లినేని రామారావు శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులపై వా రు సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన చర్యలపై మంతనాలు సాగించారు.



గ్రావెల్‌పై ప్రతాపం!

- మండలానికో నేత.. మట్టి మేత!
- చెరువులను గుల్లచేస్తున్న మాఫియా
- కొండలు, ప్రభుత్వ, విమానాశ్రయ భూములనూ వదలని వైనం
- చేష్టలుడిగిన అధికార యంత్రాంగం
- అధికార పార్టీని వ్యతిరేకిస్తే వేధింపులు

కావలి, మే 4 : కంచె చేను మేసినట్లుగా ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన అధికారులే చేతులెత్తేసి అధికార పార్టీకి దాసోహం అంటున్నారు. కావలి నియోజకవర్గంలోని మండలా నికో నేతకు గ్రావెల్ అక్రమ దందాను వారు అప్పనంగా కట్టబె ట్టారు. ఆ నేత కనుసన్నల్లోనే గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగు తున్నాయి. అందులో వచ్చే ఆదాయాన్ని ముఖ్యనేతకు ముట్ట చెప్పాలి. ఆదాయం సరిగా ఇవ్వకపోతే మరోనేతకు అక్రమ దందాను అప్పగిస్తారు.

మౌనం వెనుక ఆంతర్యమేమిటి ?

కొండలు, చెరువులు, ఎయిర్‌పోర్ట్ భూములు, ప్రభుత్వ భూములు.. ఇలా వేటినీ వదలకుండా గ్రావెల్‌ను అధికార పార్టీ నేతలు అమ్ముకుంటున్నారు. ఈ విష యంలో అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటో అంతు పట్టడం లేదు. మామూళ్ల మత్తులో ఉన్నారా.. లేదా అధికార పార్టీ అంటే భయప డ్డారో... తెలియడంలేదు. గ్రావెల్ అక్ర మ దందాపై ప్రతిపక్షాలు ప్రశ్నించినా, పత్రికలు ఘోషించినా, ప్రజలు ఆందోళన చేపట్టినా స్థానిక అధికారు ల్లో మాత్రం స్పందనలేదు. ఒకవేళ స్థానికులు అడ్డుకుంటే వారిపై కేసులు నమోదు చేసి ముప్పతిప్పలు పెడుతున్నారు.

వ్యతిరేకిస్తే బెదిరింపులు

గ్రావెల్ తవ్వుతున్న అధికార పార్టీ నేతలకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లా డితే క్షణాల్లో వివిధ శాఖల అధికారులు అక్క డకు వాలిపోతారు. వారిని బెది రించి అధికారపార్టీకి అండగా ఉం డేలా చేస్తున్నారు. ఓ వైసీపీ నాయకుడు గ్రావెల్ అక్రమ వ్యాపారం చేస్తూ టీడీపీ లోకి వెళ్లేందుకు సిద్ధపడ్డాడు. విషయం తెలుసుకున్న అధికారపార్టీ నేతలు కావలిలో ఆ నేత మట్టి డంప్ వద్ద వాలిపోయి లెక్కలు తీశారు. భారీ స్థాయిలో అపరాధ రుసుము చెల్లించాలని అధికారుల చేత బెదిరించారు. ఇంకేముంది.. భయపడి పోయిన ఆ నేత కావలి ఎమ్మెల్యే వద్దకు వచ్చి తాను వైసీపీలోనే కొనసాగుతానని చెప్పాడు. దీంతో అయన్ను వదిలేశారు.



వెంగాయిగారిపాలెం రోడ్డులో దుమ్ము రేపుకుంటూ వెళుతున్న గ్రావెల్ ట్రిప్పర్

అక్రమ తవ్వకాలివిగో...

కావలి రూరల్ మండలం రుద్రకోట వద్ద ఉన్న పెద్ద తిప్పను కొల్లగొట్టి గ్రావెల్‌ను అక్రమంగా తరలించారు. గ్రామస్థులు అడ్డుకోగా వారిపై కేసులు పెట్టారు. ప్రతిపక్షాలు వెళ్లి గగ్గోలు పెట్టినా వారినీ లెక్కచేయ లేదు. అలాగే కావలి జగనన్న కాలనీల వద్ద ఉన్న పెద్దతిప్పను కూడా వైసీపీ నేతలు తొలిచి, ఆ గ్రావెల్‌తో బొంతరాయి గుంతలను పూడ్చారు. అలాగే దగర్తి విమానాశ్రయ భూములను సైతం వదలకుండా, అక్కడ పెద్ద పెద్ద గుంతలు తవ్వి గ్రావెల్‌ను నెల్లూరు రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకున్నారనే ప్రచారం సాగింది. కావలి నుంచి జిల్లాస్థాయి వరకు టీడీపీ నేతలు వెళ్లి ఆందోళనలు చేసి నా, అధికారులకు ఫిర్యాదులు చేసినా గ్రావెల్ అక్రమ రవాణా ఆగనేలేదు. దీంతో ఆభూములు భవిష్యత్తులో విమానాశ్రయానికి పనికిరావని భావించిన టీడీపీ నేతలు హైకోర్టును ఆశ్రయించగా, అప్పటికిగాని గ్రావెల్ తవ్వకాలు నిలిపివేయాలేదు.

చెరువులు గుల్ల

ఇకపోతే కావలి పెద్దచెరువు, ముసునూరు పెద్దచెరువు, రుద్రకోట, సిరిపురం, కొత్తపల్లి, ఆర్సీపాలెం ఇలా గ్రావెల్ ఉన్న ఏ చెరువును వదలకుండా భారీగా గోతులు తీసి గుల్ల చేశారు. అలాగే బోగోలు మండలం కప్పరాళతిప్ప, అల్లూరు మండలం ఆములూరు, దగదర్తి మండలం కేకేగుంట.. ఇలా ఒకటేమిటీ ఎక్కడ గ్రావెల్ కనిపించినా అక్రమంగా తరలించి రూ. కోట్లు గడిస్తున్నారు. బిట్రగుంట తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ట్రైబల్ శిక్షణ కేంద్రం కార్యాలయం వద్దచూస్తే దాని గోడ అంచున ఎంత లోతులో గ్రావెల్ తవ్వారో తెలుస్తుంది. ఇది ప్రతి అధికారికి తెలుసు. కాని ఎవరూ దానిపై చర్యలు చేపట్టలేదు. కాగా ఐదేళ్ల కిందట గూగుల్ మ్యాప్‌లు, ఇప్పుడి గూగుల్ మ్యాప్‌లను పరిశీలిస్తే ఎంత గ్రావెల్ అక్రమంగా తరలించారో ఇట్టే తెలిసిపోతుంది.

రహదారి విస్తరణలో బస్‌షెల్టర్ మాయం!

● ఎండలో ప్రయాణికుల పడిగాపులు



బస్సుల కోసం ఎండలో నిరీక్షిస్తున్నప్రయాణికులు

కలిగిరి, మే 4: కావలి-దుత్తలూరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కలిగిరిలోని తహసీల్దారు కార్యాలయ కూడలిలో ఉన్న బస్‌షెల్టర్ కూల్చివేశారు. ఈ క్రమంలో ఐదు నెలలుగా ఈ ప్రాంతం నుంచి ప్రయాణించే ప్రయాణికులు కనీసం తలదాచుకోవడానికి కూడా నీడలేకపోవడంతో ఎండలోనే నిలబడి బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు. తహసీల్దారు కార్యాలయ కూడలి నుంచి కావలి, నెల్లూరు, ఉదయగిరి, కొండాపురం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు స్థానికంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు నిత్యం వందలాదిమంది ప్రయాణాలు సాగిస్తుంటారు. గతంలో ఈ కూడలి ప్రాంతంలో బస్ షెల్టర్‌తోపాటు పెద్ద పెద్ద చెట్లు ఉండటంతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండేవికాదు. రహదారి విస్తరణ పుణ్యమా అని ఇళ్లు, చెట్లు, బస్ షెల్టర్ తదితర అన్ని కూల్చివేయడంతో ఈ ప్రాంతం ఎడారిగా మారింది. ప్రస్తుతం ఎండలు ఠారెత్తిస్తున్న సమయంలో కనీసం ఈ ప్రాంతంలో నిలబడటానికి కాసింత నీడలేకపోయేసరికి ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పనులు చేసే కాంట్రాక్టర్లు బస్‌షెల్టర్ ఉన్న ప్రాంతంలో తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌తోనే జగన్‌కు షాక్ ఇవ్వాలి : వంటేరు



సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు

కావలి, మే 4: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎన్ని ఇబ్బందులు పెట్టారో వాటిని గుర్తించుకుని 5, 6, 7 తేదీలలో కావలిలో జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఉద్యోగులు జగన్‌కు తమ ఓటు ద్వారా షాక్ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని జండా చెట్టు ప్రాంతంలో ఉన్న టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులు లేక పోతే ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, అలాంటి ఉద్యోగులనే జగన్ తన పాలనలో ఎలా హింసించారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతేనే జగన్‌కు మైండ్ బ్లాక్ అయ్యేలా తీర్పు ఇవ్వాలన్నారు. ఎన్నికల డ్యూటీకి వెళ్లని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు మే 13న జరిగే పోలింగ్‌లో తమ ఓటు ద్వారా జగన్‌కు తగిన బుద్ధి చెప్పి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. జగన్ వైసీపీ మేనిఫెస్టోలో ఉద్యోగులకు అనుకూలంగా ఒక్క అంశం చేర్చలేదంటే మీ పట్ల ఆయన కక్ష సాధింపు ఎలా ఉందో అర్థం చేసుకుని ఓటు వేయాలన్నారు. కరోనా సమయంలో ప్రజలను తాము కాపాడామని వైసీపీ ప్రభుత్వం చెపుతోందని అక్కడ ఉద్యోగస్థులే వారి ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల కు సేవలందించారన్నారు. ఆరోగ్యశాఖ ఉద్యోగులైతే ప్రాణాలపై ఆశలు వదులుకుని ప్రజలకు సేవలందించారన్నారు. ఇలాంటి ఉద్యోగులను జగన్ ముప్పతిప్పలు పెట్టిన విష యం మరచిపోరాదన్నారు. అంగన్ వాడీలు 43 రోజులు ఆం దోళన చేస్తే వారిని పట్టించుకోలేదన్న విషయాన్ని గుర్తు పెట్టుకుని ఓటు వేయాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కే.బ్రహ్మానందం, టీడీపీ నేతలు అశోక్‌రెడ్డి, చేవూరు అజయ్‌కుమార్ రెడ్డి, కుట్టుబోయిన రాజా పాల్గొన్నారు.

కూటమితోనే యువత భవిష్యత్‌కు గ్యారెంటీ



కరపత్రాలు అందజేస్తున్న బినీత్‌రెడ్డి, చరణ్‌రెడ్డి

అల్లూరు, మే 4 : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపుతోనే యువత భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందని కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అల్లుడు వాకాటి బినీత్‌రెడ్డి అన్నారు. అల్లూరు 10వ వార్డులో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మేనల్లుడు చరణ్‌రెడ్డితో కలసి శనివారం ఆయన ఇంటిం టా ప్రచారం నిర్వహించారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్, మేనిఫెస్టోలని పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, మేడా శ్రీనివాసులు రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, రాచూరు శ్రీనివాసులు, సామంతుల పరంధామరెడ్డి, పాపాల విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.8,95,963

వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తుల నుంచి రూ. 8,95,963 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్‌లకు రూ.5,850, కుంకుమార్చనకు రూ.22,680, వివాహముల ద్వారా రూ.1,000, తలనీలాలు సమర్పణకు రూ.52,575, వాహన పూజలకు రూ.2,500, ప్రత్యేక దర్శనానికి రూ. 2,46,600, స్థలపురాణం పుస్తకాలకు రూ.700, రూము అద్దెలు రూ.33,120, కవర్లు విక్రయానికి రూ.6,600, లడ్డూ ప్రసాదానికి రూ.2,12,890, అన్నదానం ద్వారా రూ.3,01216, విరాళములు రూ.10,232 వచ్చినట్లు తెలిపారు.

రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రాగా మార్చిన ఘనుడు జగన్

● కందుకూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ● పలు గ్రామాల నుంచి భారీగా టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



లింగసముద్రం : టీడీపీలో చేరిన వైసీపీ నాయకులతో ఇంటూరి



కందుకూరు : ఇంటూరి సమక్షంలో టీడీపీలోకి వైసీపీ నాయకులు

లింగసముద్రం, మే 4 : ఒక్క చాన్సంటూ అధికారంలోని వచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రాగా మార్చిన ఘనుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి అని, మరో చాన్సిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తాడని కందుకూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని గంగపాలెంలో శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు త్రోవగుంట వెంగళరావు అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమి అభ్యర్థులైన తనకు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన బీరంశెట్టి పీరయ్య, చిరుమామిళ్ల శింగయ్య, రాపూరి శ్రీను, రాపూరి సుబ్బారావు, సాదినేని మాలకొండయ్య, స్వర్ణ ముసలయ్య, చిన్నయ్య, మరో 20 మందికి పైగా ఇంటూరి సమక్షంలో టీడీపీలో చేరారు. నాగేశ్వరరావు వీరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అత్తంటి వెంకట్రావు, రంగయ్య, గనిపినేని బ్రహ్మయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసులు, కిలారి కొండయ్య, చిరుమామిళ్ల బ్రహ్మయ్య, గొర్రెపాటి పెద చెంచురామయ్య, కంచర్ల మాలకొండయ్య, చిరుమామిళ్ల రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● రాక్షస పాలనను సాగనంపండి

రాష్ట్రంలో రాక్షస పాలనను సాగనంపేందుకు రాబో యే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎన్డీఏ కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాంలు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి మండలంలోని వీఆర్ కోటలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతూ, రాజ్యాంగ బద్ధంగా పాలన సాగించే ఎన్డీయే కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైసీపీ నాయకుడు ముప్పరాజు అంజయ్య, సొసైటీ అధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు, మన్నం శివరామయ్య, వింజం నరసయ్య, పాటిబండ్ల మాలకొండయ్య మరో 65 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి నాగేశ్వరరావు, శివరాంలు పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంకాయల పాటి మాల్యాద్రి, మాజీ సర్పంచు ముప్పరాజు లక్ష్మీనరసింహం, బోయిళ్ల కొండపనాయుడు, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● మాలకొండరాయునిపాలెంలో...

మండలంలోని మాలకొండరాయునిపాలెంలో కందుకూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గ్రామంలోని వైసీపీకి చెందిన చావా నరసయ్య, తిరుపతయ్య, రమణయ్య, వెంకటసుబ్బయ్య, అభిలాష్‌తో పాటు మరికొందరు టీడీపీలో చేరగా నాగేశ్వరరావు వీరికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి, మాధవరపు రమణయ్య, బొల్లినేని నాగేశ్వర రావు, పొంకం బ్రహ్మయ్య, ఎం నరసింగరావు, చేబ్రోలు మాలకొండయ్య, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

టీడీపీ గూటికి వైసీపీ శ్రేణులు

కందుకూరు : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో చేరేందుకు వైసీపీ కార్యకర్తలు, నాయకులు క్యూ కడుతున్నారు. శనివారం కందుకూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో వైసీపీ శ్రేణులు ఆపార్టీని వీడి టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని గుర్రంవారిపాలెంకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు దామా వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి సుబ్బారావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉప్పుటూరి సుబ్బారావు(మిల్క్), రమేష్, అంజయ్య, తదితర కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఇంటూరి నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని పలుకూరులో టీడీపీ బలం రోజురోజుకి పుంజుకుంటోంది. ఇప్పటికే ఆ గ్రామంలో పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరగా శనివారం మరికొందరు వైసీపీ కార్యకర్తలు టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈదర సింగయ్య, వెంకటరావు, వెంకటేశ్వర్లు, శ్రీధర్, షేక్ రహంతుల్లా తదితరులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం

ఉలవపాడు : మహిళల గౌరవించే టీడీపీని గెలిపించుకుందామని కందుకూరు నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి సౌజన్య మహి ళా ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఉలవపాడు పంచాయతీ పరిధిలోని కొల్లూరుపాడు, ఎస్సీ, బీసీ యాదవ కాలనీ, ఉలవపాడు ఎస్సీ మాదిగపాలెం, అంబేద్కర్ నగర్‌లలో సుడిగాలి పర్యటన చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కందుకూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇం టూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆమె వెంట నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.



కందుకూరు : టీడీపీలో చేరిన పలుకూరు వాసులు

లక్షలు వెచ్చించారు...
అసంపూర్తిగా వదిలేశారు..!

● కందుకూరులో శిథిలమవుతున్న ఇండోర్ స్టేడియం
● నెరవేరని లక్ష్యం, క్రీడలకు దూరంగా యువత

కందుకూరు, మే 4: వైసీపీ విధ్వంసక పాలనకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది కందుకూరులోని ఇండోర్ స్టేడియం. లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ఇండోర్ స్టేడియంను రాష్ట్ర ప్రభుత్వ తిరోగమన చర్యలలో భాగంగా అసంపూర్తిగా వదిలేయడంతో ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరుతోంది. సగానికి పైగా పనులు పూర్తయినప్పటికీ పనులు జరగని జాబితాలో రద్దు చేయడంతో అది శిథిలభవనంగా మారిపోయింది. భవనం లోపల మొక్కలు మొలిచి ఈ ఐదేళ్లలో అవి వృక్షాలుగా మారాయి. అలాగే వదిలేస్తే కొంతకాలం గడిస్తే భవనం ఆనవాళ్లు కూడా దెబ్బతినిపోయే ప్రమాదం కనిపిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వం కందుకూరు మున్సిపాలిటీకి 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇండోర్ స్టేడియంను మంజూరు చేసింది. వివిధ రకాల



అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండోర్ స్టేడియం

ఇండోర్ క్రీడలతో పాటు జిమ్, ఇతర వ్యాయామాలకు అనుకూలంగా ఉండేవిధంగా స్టేడియం నిర్మాణానికి సంకల్పించి నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో పట్టణంలోని ఉన్నత పాఠశాలల క్రీడాప్రాంగణంలో దీని నిర్మాణానికి స్థలం కేటాయించారు. ఎన్నికలకు ముందే సగానికి పైగా పనులు పూర్తయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 25 శాతం లోపు జరిగిన పనులన్నింటినీ ఒక్క జీవోతో రద్దు చేయడంతో అందులో ఇండోర్ స్టేడియం కూడా రద్దయిపోయింది. అప్పటికే 50 శాతం పనులు జరిగినప్పటికీ 25 శాతం లోపు పనులు జరిగినట్లు చూయించి రద్దు చేసేశారు. దీంతో ఆ పనులు చేసిన కాంట్రాక్టరు బిల్లులు రాక ఇబ్బందిపడటమే గాక ఇండోర్ స్టేడియం అసంపూర్తిగా మిగిలిపోయింది. ఈ క్రమంలో యవతను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం నెరవేరకపోగా యువత క్రీడలకు దూరంగా మిగిలిపోయారు. రానున్న పాలకులైనా ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పూర్తిచేయించి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని ప్రజలకు క్రీడాప్రాంగణాన్ని అందుబాటులోకి తేవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

కూటమిది దమ్మున్న మేనిఫెస్టో

కందుకూరు, మే 4: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో పేదలకు ఎంతో మేలుచేసే దమ్మున్న మ్యానిఫెస్టోగా సామాన్యులు సైతం గుర్తించారని, ఇదే సమయంలో వైసీపీ మ్యానిఫెస్టోలో పసలేదని పెదవి విరుస్తున్నారని టీడీపీ ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో దోపిడీనే లక్ష్యంగా జగన్ అవినీతి పాలన సాగించి రాష్ట్ర ఖజానాను దివాళా తీయించాడని, రానున్న టీడీపీ ప్రభుత్వంలో అవినీతిని అరికట్టడం ద్వారా మేనిఫెస్టోలో పేర్కొన్న సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయటంతో పాటు అభివృద్ధిలోను ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబునాయుడు అగ్రస్థానంలో నిలుపుతాడని ఆకాంక్షించారు. టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నాగేశ్వరరావులను గెలిపించేందుకు ప్రజలంతా మానసికంగా సంసిద్ధులై ఉన్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

జలదంకి, మే 4: మాజీమంత్రి దివంగత కలికి యానాదిరెడ్డి ప్రియ శిష్యుడు, విద్యావేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జలదంకికి చెందిన వేలమూరి శివశేఖర్‌రెడ్డి శనివారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. గత 30 ఏళ్ల నుంచి పార్టీలో ఉంటూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, జిల్లా సభ్యుడి పదవుల్లో పార్టీ సంక్షోభకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉంటూ వచ్చిన శేఖర్‌రెడ్డి ఎన్నికల ససమయంలో పార్టీకి దూరమవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వ్యక్తిగత కారణాలతో పార్టీని వీడినట్లు ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటేయండి

● ఒక్క అవకాశంతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం ● ఎమ్మెల్యే అరాచకాలకు అడ్డుకట్ట వేద్దాం ● కావలిలో కావ్య, బీద రవిచంద్ర ప్రచారం



క్రిష్ణారెడ్డి, రవిచంద్రలను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



28వ వార్డులో పర్యటిస్తున్న క్రిష్ణారెడ్డి, టీడీపీ నాయకులు

కావలి, మే 4: సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దగుమాటి వెంకట(కావ్య) క్రిష్ణారెడ్డి తెలిపారు. బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులతో కలిసి శనివారం ఉదయం కావలి పట్టణంలోని 27, 28, 30, 32వ వార్డులలో, సాయంత్రం టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రతో కలిసి 33, 34, 37, 40వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇస్తూ కూటమి మేనిఫెస్టోతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలిలో ఉన్న అరాచకస్థితి తొలగాలన్నా, శాంతియుత వాతావరణం ఉండాలన్నా, ప్రజలు స్వేచ్ఛగా జీవించాలన్నా, కమీషన్ల సంస్కృతి పోయి ప్రభుత్వ కార్యాలయాలలో సమయపాలనతో పనులు జరగాలన్నా తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. అప్పుడు ఎమ్మెల్యే అరాచకపాలనకు అడ్డుకట్ట వేద్దామన్నారు. వెంగళరావునగర్ 100 అడుగుల రోడ్డుతో ఫైర్ ఆఫీస్‌రోడ్డును అనుసంధానం చేసి కచ్చేరిమిట్ట ప్రాంతాన్ని వ్యాపారకేంద్రంగా మారుస్తానన్నారు. పట్టణంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి సీసీరోడ్లు, డ్రైన్లు నిర్మాణం తదితర మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి సరైన నిర్వచనం చెపుతానన్నారు.



33వ వార్డులో చైతన్యరథంపై ప్రజలకు అభివాదం చేస్తున్న క్రిష్ణారెడ్డి, పక్కన బీద రవిచంద్ర

● ఒక్క అవకాశంతో వ్యవస్థలను నిర్వీర్యం చేశారు : బీద

ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి అరాచకపాలన అందించిన ఘనత జగన్‌దే నన్నారు. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇదే ఆఖరి ఘట్టమన్నారు. సంక్షేమాన్ని తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీయేనని, అందుకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారంటూ ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను, సంస్కరణలను ప్రస్తావించారు. అదే ఒరవడిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే తొలిసంతకం మెగా డీఎస్సీపైనే పెడతారని, రెండో సంతకం ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుపై పెడతారన్నారు. కూటమి మేనిఫెస్టో హామీలు పాశుపతాస్త్రాలుగా అభివర్ణిస్తూ కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ క్రిషోర్, మన్నవ రవిచంద్ర, జ్యోతి బాబూరావు, మొగిలి కల్లయ్య, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, బీజేపీ నేతలు సీవీసీ సత్యం, జీ. భరత్‌కుమార్, అంచిపాక కమల, కే. బ్రహ్మానందం, పూనూరు మాదవి, మందా కిరణ్, జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, సమ్మన వెంకటసుబ్బయ్య, ఆలా శ్రీనాథ్, ఆయా వార్డుల టీడీపీ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

కావ్య సోదరుడి ప్రచారం

బిట్రగుంట : బోగోలు మండలంలో తెలుగుతమ్ముళ్లు ఇంటింటి ఎన్నికల ప్రచారం శనివారం వేర్వేరుగా నిర్వహించారు. కావలి టీడీపీ అభ్యర్థి దగుమాటి క్రిష్ణారెడ్డి సోదరుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బోగోలు కుమ్మరవీధి, ఎస్టీకాలనీ, అరవపాలెం, బృందావనం తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచార నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు, భోగిరిప్రభాకర్‌లు చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వారితో పాటు గనిపినేని నాగరాజు, ప్యాట్రిక్, మేకల వేంకటేశ్వర్లు, పోతల శ్రీనివాసులు, అర్పత్‌రాజ్, పుచ్చకాయల రమేష్, గుర్రంకొండ వాసు, ఉన్నారు. అల్లిమడుగు పంచాయతీ కడనూతలలో టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎల్.సుధీర్‌బాబు, పైడిహర్ష, దాసరి శ్రీనివాసులు ఉన్నారు. కాగా కొందరు వేణుగోపాల్‌రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

● దగదర్తి మండలం పెద్దపుత్తేడు, దళితవాడలో శనివారం ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు ఇంటింటి ప్రచారం నిర్వహిచారు. చంద్రబాబు నాయుడు పేదల కోసం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాష్ట్ర భవిష్యతును దృష్టిలో పెట్టుకుని టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి క్రిష్ణారెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



బిట్రగుంట : టీడీపీలోకి చేర్చుకుంటున్న వేణుగోపాల్‌రెడ్డి

డ్రమ్ము కొడుతూ ప్రత్యేక ఆకర్షణగా..

కావలి, మే 4: కావలి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి శనివారం పట్టణంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేత తిరువీధి ప్రసాద్ డ్రమ్ము కొడుతూ.. డ్యాన్స్ వేస్తూ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. డప్పు వా యిద్యాలతో ప్రచారం సాగుతుండగా కళాకారుల వద్ద ఉన్న డ్రమ్ము తీసుకుని ఆయన వాయి స్తూ డ్యాన్స్ వేయడం ఆకట్టుకుంది.



డ్రమ్ము కొడుతున్న తిరువీధి ప్రసాద్

'కూటమి'కి మద్దతుగా బీజేపీ ప్రచారం

కందుకూరు, మే 4: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా శనివారం పట్టణంలోని నందావారి వీధి, కనుమళ్ల వారి వీధులలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి తరపున నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులకు సైకిల్ గుర్తుపై ఓటువేసి విజయంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాదరావు, సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య, నవులూరి రాజేష్, మహిళా నాయకురాలు దార్ల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కాకర్ల గెలుపు కోసం ముమ్మర ప్రచారం

కొండాపురం, మే 4: ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం మండలంలో టీడీపీ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. శనివారం సాయిపేట పంచాయతీలోని వెల్లటూరివారిపాలెంలో కావలి ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ గంటా లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో, నేకునాంపేట పంచాయతీలో బూతు కన్వీనర్లు మామిళ్లపల్లి ప్రభాకర్, పల్లపోతు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేషను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు జాగర్లమూడి రామారావు, మామిళ్లపల్లి వెంకటరమణయ్య, కొమ్మి ప్రభాకర్, ఓరుగంటి సుమన్, మాల్యాద్రి, ఉదయగిరి మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

విట్స్ అధ్యాపకురాలు సురేఖ కుమారికి డాక్టరేట్



కావలిటౌన్, మే 4: విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ అధ్యాపకురాలు సురేఖకుమారికి ఎస్వీ యూనివర్శిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. కామర్స్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ సురేఖ కుమారి ఫైనాన్షియల్ పర్‌ఫార్మెన్స్ ఆఫ్ పబ్లిక్ సెక్టార్ ప్రైవేట్ బ్యాంక్స్ అనే అంశంపై ప్రొఫెసర్ రామకృష్ణయ్య పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. విట్స్ చైర్మన్ దొడ్ల విద్యాదర్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ దత్తాత్రేయ శర్మ, అధ్యాపకులు తదితరులు సురేఖను అభినందించారు.


7న సినీ హీరో నారా రోహిత్ రాక

కందుకూరు, మే 4: సినీ హీరో నారా రోహిత్ టీడీపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఈనెల 7న కందుకూరు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఆరోజు సాయంత్రం కందుకూరులో [illegible] పాల్గొంటారని, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, నందమూరి, నారా అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

లోవోల్టేజీతో తిరగని ఫ్యాన్లు

● ఉక్కపోతతో అల్లాడుతున్న జనం

జలదంకి, మే 4: మండ ఎండలకు తోడు లోవోల్టేజీ జలదంకి ప్రజలను ఉక్కపోతకు గురిచేస్తోంది. గ్రామంలోని [illegible] గత కొన్ని రోజులుగా లోవోల్టేజీ సమస్య తలెత్తుతున్నా ఫ్యాన్లు కూడా తిరగక ఉక్కపోతతో అల్లాడుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సమస్యను ట్రాన్స్‌కో సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. [illegible] లోవోల్టేజీ సమస్య తీర్చి ప్రజలను ఉక్కపోత నుంచి కాపాడాలని కోరుతున్నారు.



అన్నీ ఫోన్లో వద్దులే.. వాట్సప్ కాల్ చేస్తా !

ఫోన్ ట్యాపింగ్ ఎఫెక్ట్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చాలామంది తమ స్నేహితులు, బంధువులు, సన్నిహితులతో మనసువిప్పి ప్రశాంతంగా మాట్లాడలేని పరిస్థితి నెలకొంది. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల వ్యవహారంలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం ఆ రాష్ట్రాన్ని కుదిపేసింది. ఐపీఎస్ అధికారులు సైతం జైలుకు వెళ్లేలా చేసింది. అదే ఫీవర్ ఇక్కడా పట్టుకుంది. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు అనేక ఇతర సంఘాల నాయకులు ఫోన్లో మాట్లాడేందుకు భయపడుతున్నారు. ఎవరు ఫోన్ ట్యాపింగ్‌లో ఉందో.... ఎవరి ఫోన్‌కాల్ రికార్డ్ అవుతుందో.. మరెవరి ఫోన్‌స్పీకర్ ఆన్‌లో ఉందో నంటూ భయాభ్రాంతులకు గురవుతున్నారు. ఫోన్‌కాల్ కంటే వాట్సప్ కాల్ ఉత్తమమని భావించిన అనేకమంది ఈ విధానాన్నే పాటిస్తున్నారు. ప్రస్తుతం రాజకీయంగా పలుకుబడి ఉన్నవారు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వాట్సప్ కాల్స్‌లోనే ఎక్కువ మాట్లాడుకుంటున్నారు.

- నెల్లూరు రూరల్

సైరా జోడెడ్ల బండి!



ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ జలదంకి మండలం కమ్మపాలెంలో ఎడ్లబండిపై హల్‌చల్ చేశారు. తన తనయుడు సంహిత్‌ను వెంటబెట్టుకుని ఎడ్లను అదిలిస్తూ సురేష్ ముందుకు సాగారు. ఇది ఓటర్లను ఎంతగానో ఆకట్టుకుంది.

- జలదంకి

అవ్వా పెన్షన్ వస్తోందా!?



అవ్వా పెన్షన్ వస్తోందా!? సమస్యలేమైనా ఉన్నాయా!? అంటూ కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తనయ సంహితారెడ్డి వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తన తండ్రిని గెలిపించాలని కోరుతూ శనివారం కావలి 15వ వార్డులో ఆమె ప్రచారం చేశారు.

- కావలి టౌన్

పెరిగిన జంప్ జిలానీలు



సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు జంప్ చేస్తున్నారు. తమ పార్టీలో చేరేవారికి నిత్యం కండువాలు కప్పడానికే అభ్యర్థులకు సగం సమయం సరిపోతుంది. ప్రధాన పార్టీలకు చెందిన కొందరు స్థానిక నాయకులు అవతలి పార్టీ కార్యకర్తలను, ఓటర్లను తమ పార్టీ అభ్యర్థుల వద్దకు తీసుకెళ్లి, వారి గురించి గొప్పలు చెప్పి పార్టీ కండువాలు వేయిస్తున్నారు. మరోవైపు వీరంతా కోవర్టులే అన్న భయం కూడా వారిని వెంటాడుతుంది.ఈ జంప్ జిలానీలపై ఓ కన్నేసి ఉండాలని విశ్లేషకులు అంటున్నారు.

- వలేటివారిపాలెం

ఎన్నికల ప్రచారంతో ఉపాధి

పని దొరికిందోచ్



ఎన్నికల ప్రచారం కొందరికి ఉపాధినిస్తోంది. రెండు గంటల ప్రచారానికి వస్తే రూ. 200 ఇస్తామని ప్రధాన పార్టీల నేతలు పల్లెజనాలను తీసుకు వెళుతున్నారు. ఎండాకాలం కాబట్టి సాయంత్రం రెండు గంటలు వచ్చి మాతో తిరగండి.. మీరు చేయా ల్సింది ఏం లేదు.ఓట్లు అభ్యర్థించడానికి వెళుతున్న అభ్యర్థి వెంట ఉండడమేనని ... ఖాళీగా ఉన్న జనానికి చెప్పి తీసుకెళుతున్నారు. తనకు అంగబలం ఉన్నట్లు చూపించుకునేందుకే అభ్యర్థులు వారిని అలా తీసుకు వెళుతున్నారు. ఏదైతేనేం అలా రెండు గంటలు వెళితే రూ.200 వస్తాయి కదా..? అని ఇంట్లో భార్య, భర్త, పిల్లలు సైతం ప్రచారానికి వెళ్లడం, ఆ పూటకు ఆ నేతకు జై కొట్టడం, రూ. 200 తెచ్చుకోవడం తాత్కాలికంగా ఉపాధి మార్గంగా ఉంది. గ్రామాల్లో రబీ సీజన్ పూర్తి కావడంతో వ్యవసాయ పనులు లేక, ఎండలో ఉపాధి పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇదో అవకాశం. దీంతో ఈరోజు ఎవరు పిలుస్తారా ? అని ఎదురుచూస్తున్నారు.

- సీతారామపురం


ఓ సారి వచ్చిపో మామా..!

అడ్వాన్స్ మండుగు



ఏం మామా బాగున్నావా.. మీరంతా ఓటేయడానికి రావాలా. వచ్చి పోయే చార్జీలు, ఖర్చులు ఇస్తా. నీతోపాటు అక్కను కూడా తీసుకురా. అలాగే మనవాళ్లందరితో కూడా మాట్లాడతా. నువ్వు కూడా ఓసారి చెప్పు. అందరూ ఒకేసారి వస్తామంటే రిజర్వేషన్ చేస్తా. లేదంటే ఇక్కడ నుంచి బండి పంపుతా. ఎన్నికల రోజున విందు, మందు కూడా సిద్ధం చేస్తా. సరేనా.. మామా...! ఇదీ ప్రస్తుతం వలస ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు చేస్తున్న ప్రయత్నాలు.. మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో వలస ఓటర్లు అధికం. అభ్యర్థుల గెలుపోటముల్లో వీరే కీలకం. నియోజకవర్గంలో 2,41,861 ఓటర్లు ఉండగా అందులో సుమారు 40 శాతం మంది వలస ఓటర్లే ఉన్నారు. వారిని ఎన్నికల రోజున పిలిపించేందుకు నాయకులు, అభ్యర్థులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు వలసవాసులతో ఆత్మీయ సమావేశాలు సైతం నిర్వహించారు. ఓటుకు, రవాణా ఖర్చులకు వారి ఖాతాల్లో నగదు జమ చేశారు. మిగతా ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

- ఉదయగిరి రూరల్/ వలేటివారిపాలెం



'పెట్రో' మోత..

- పెట్రోలు, డిజిల్ ధరపై పన్నుపోటు
- పొరుగు రాష్ట్రాలతో పోల్చితే 6 శాతం ఎక్కువ
- పైగా రోడ్ల అభివృద్ధికంటూ లీటరుపై ఒక శాతం పన్ను.
- కర్ణాటక ధరలతో పోల్చితే నెలకు రూ.45.55 కోట్ల వ్యత్యాసం
- తమిళనాడుతో పోల్చితే రూ.19.70 కోట్ల భారం
- వాహనదారుల నడ్డి విరుస్తున్న జగనన్న ప్రభుత్వం

ప్రాంతం	డీజిల్	పెట్రోలు
కర్ణాటక	86.32	98.07
తమిళనాడు	92.34	106.07
నెల్లూరు	97.86	110.07

'వ్యాట్'తో వాత!

'రక్తంతో నడుపుతాను రిక్షాను. నా రక్తమే నా రిక్షకు పెట్రోలు. పెట్రోల్ ధర పెరిగింది. డీజిల్‌ధర పెరిగింది." అంటూ ప్రజా గాయకుడు, దివంగత గద్దర్ ఆలపించిన ఈ సినీ గీతం అప్పట్లో ఓ సంచలనమైంది. ఇపుడు బండి తాకిన ప్రతిసారీ ప్రతి ఒక్కరికి ఈ పాట గుర్తుకు వస్తోంది. గద్దర్ ఆలపించిన కాలంలో ప్రయాణానికి ప్రత్యామ్నాయం ఉండేది. పెట్రోలు, డీజిల్‌తో పనిలేకుండా శరీర కష్టంతో నడిచే రిక్షాలైనా ఉండేవి. ఇప్పుడు ప్రజలకు ప్రత్యామ్నాయమే లేదు. అన్నీ ఇంధనంతో నడిచే మోటారు రిక్షాలే. ప్రజల విధిలేని పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం బాగానే క్యాష్ చేసుకొంటోంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా పన్ను రూపంలో ప్రజల నెత్తురు తాగేస్తోంది. మన రాష్ట్రంలో పెట్రో ధరలకు, పక్కనున్న తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల ధరలకు నేలకు ఆకాశానికి ఉన్నంత తేడా కనిపిస్తోంది. లీటరుపై పది పైసలు పెరిగితేనే తల్లడిల్లిపోయే సామాన్యులు గత ఐదేళ్లుగా లీటరుపై 5 నుంచి 11 రూపాయల ధర పెరిగినా, దానికి కారణమైన ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం లేక మౌనంగా రోదిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల ధరలతో పోల్చితే మన జిల్లా ప్రజలు నెలకు రూ.20 కోట్ల నుంచి 45 కోట్ల అదనపు భారం మోస్తున్నారు.

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి): మన పొరుగు రాష్ట్రమైన కర్టాటకలో పెట్రోలు ధర లీటరు రూ.98.07. మన జిల్లాలో 110.07 పైసలు. అంటే 12 రూపాయలు అదనం. జిల్లాలో రోజుకు 4లక్షల లీటర్ల పెట్రోల్ వినియోగిస్తున్నారు. కర్టాటక ధరతో పోల్చితే ఒక రోజుకు రూ.48 లక్షలు (దాదాపుగా అర కోటి) జిల్లావాసులు అదనంగా చెల్లిస్తున్నారు. ఈ లెక్కన నెలకు 14.40 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ముక్కుపిండి వసూలు చేస్తోంది. ఇక డీజిల్ విషయానికి వస్తే కర్టాటకలో లీటరు రూ.86.32. మన జిల్లాలో రూ. 97.86. అంటే లీటరుపై రూ.11.54 అదనం. జిల్లాలో ఒకరోజుకు 9 లక్షల లీటర్ల డీజిల్ వినియోగం జరుగుతోంది. ఈ లెక్కన రోజుకు సుమారు రూ.1.03 కోట్లు. నెలకు రూ.31.15 కోట్లు అదనంగా చెల్లిస్తున్నాము. కర్టాటకతో పోల్చితే జిల్లా వినియోగదారులు పెట్రోలు, డీజిల్ రెండింటి ద్వారా నెలకు 45.55 కోట్ల రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు.

● తమిళనాడుతో పోల్చితే..

తమిళనాడులో పెట్రోలు లీటరు రూ.106.07. మన జిల్లాలో రూ.110.07. వ్యత్యాసం లీటరుకు 4రూపాయలు. మన వినియోగం రోజుకు 4 లక్షల లీటర్లు. ఈ లెక్కన ఒక రోజుకు మనం అదనంగా చెల్లించే మొత్తం రూ. 16 లక్షలు. నెలకు రూ.4.80 కోట్లు.

ఇక తమిళనాడులో డీజిల్ ధర లీటరు రూ.92.34. మన జిల్లాలో రూ.97.86. వ్యత్యాసం రూ.5.52. రోజుకు మన వినియోగం 9లక్షల లీటర్లు. అంటే రోజుకు జిల్లావాహనదారులు చెల్లించే అదనపు ధర రూ.49.68 లక్షలు. నెలకు రూ.14.90 కోట్లు. పెట్రోలు, డీజిల్ రెండింటిపై తమిళనాడు రేట్లతో పోల్చితే మనం అదనంగా చెల్లించే మొత్తం నెలకు రూ.19.70 కోట్లు.

● పన్ను పోటే అసలు కారణం

పొరుగు రాష్ట్రాలకు, మన రాష్ట్రంలో పెట్రో ధరకు ఇంత భారీగా వ్యత్యాసం ఉండటానికి కారణం కేవలం రాష్ట్ర ప్రభుత్వమే. పక్క రాష్ట్రాల కన్నా ఎక్కువ శాతం పన్ను వేయ డంతో ఇక్కడ ధరలు ఇంత భారీగా పెరిగాయి. కర్నాటకలో 25.92 శాతం వ్యాట్ (పన్ను) వసూలు చేస్తున్నారు. తమిళనాడులో 13శాతం వ్యాట్‌తో పాటు ఒక లీటరుకు రూ11.52 అదనంగా వసూళ్లు చేస్తున్నారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా భారీగా పన్ను వసూళ్లు చేస్తోంది. 31 శాతం వ్యాట్‌తోపాటు ప్రతి లీట రుపై అదనంగా 5 రూపాయలు వసూళ్లు చేస్తోంది. ఈ ఐదు రూపాయల్లో ఒక రూపాయి రోడ్ల అభివృద్ధి కోసం అన్నట్లు చూపిస్తోంది. ఇంత భారీ స్థాయిలో వ్యాట్ పెంచిన కారణంగానే పొరుగు రాష్ట్రాలతో పోల్చితే మన దగ్గరే భారీ వ్యత్యాసం వస్తోంది.

నా సంపాదనలో సగం పెట్రోల్‌కే!



15 సంవత్సరాలుగా నేను ఎలక్ట్రిషన్‌గా పని చేస్తున్నా. గతే డాది ఏప్రిల్‌లో ముడి చమురు ధరలు జీవితకాల కనిష్ఠానికి చేరినా మన దేశంలో మాత్రం తగ్గలేదు. పైగా పెరుగుతూ వస్తున్నాయి. నా సంపాదన సగం పెట్రోల్ ఖర్చులకే సరిపోతోంది. ఎన్నికల హడావిడి ప్రారంభమవడంతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధర కాస్త తగ్గించినా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను తగ్గించక పోవడంతో ముడి సరుకు, కూరగాయల రవాణా చార్జీలు పెరిగిపోయాయి. మా లాంటి పేద, మధ్య తరగతి కుటుంబాలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి.

- పాలిశెట్టి శ్రీనివాసులు, సీతారామపురం

టాక్సుల భారమే ఎక్కువ



ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ధరలు ఉన్నాయి. వ్యాట్ పేరుతో అధికంగా వసూలు చేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో వ్యాట్ తక్కువగా ఉండి మనకంటే 12 రూపాయలకు తక్కువగా ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ తగ్గించి పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలి.

- రావిళ్ల శ్రీనివాస్ నాయుడు, నెల్లూరు

పెట్టుబడులు పెరిగిపోయాయి!



పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ ఖర్చులు పెరిగి పెట్టుబడులు అధికమవుతున్నాయి. దిగుబడులు రవాణా చేయాలన్న, వ్యవసాయ ఉత్పత్తులు తెప్పించుకోవాలన్న అవస్థలు తప్పడం లేదు.

- రమణయ్య, అనంతసాగరం

అన్ని విధాలుగా లాగేశారు!

పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే లీటరుకు పది రూపాయలకుపైగా మనరాష్ట్రంలో వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేస్తున్నారు. కనీసం ఎన్నికల సమయంలోనైనా ఈ భారం తగ్గిస్తారని ఆశించాం. అయితే అందుకు విరుద్ధంగా ధరలు పెంచడం దుర్మార్గం. బటను నొక్కుడు అంటూ ఊరిస్తూ ఎన్నివిధాలుగా జేబుకు చిల్లుపెట్టి లాక్కోవాలో అన్నివిధాలుగా లాక్కుంటున్న దయనీయ పరిస్థితి రాష్ట్రంలో ఉంది.

- మంగపాటి శ్రీను, వరపర్లవారిపాలెం, కందుకూరు

టెక్నాలజీతో వలస ఓటర్లకు వల

వలస ఓటర్లకు ఎరవేయటంలో అభ్యర్థులు టెక్నాలజీని ఎంతో బాగా వినియోగించుకుంటున్నారు. వలస ఓటర్లు అధికంగా ఉండే కందుకూరులో ఎన్నికల రోజున వారిని గ్రామాలకు రప్పించుకుని మిస్‌కాకుండా ఓట్లు వేయించుకునేందుకు వారు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. నియోజకవర్గంలో 60వేలకుపైగా వలస ఓటర్లు ఉన్నట్లు అంచనా. గతంలో వలస ఓటర్లు అంటే బేల్దారి పని, ఇతరత్రా శ్రమజీవులు మాత్రమే ఉండేవారు. ప్రస్తుతం వీరితోపాటు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బిల్డర్లు, వివిధ వ్యాపారాల కోసం నగరాల్లో స్థిరపడినవారు ఉన్నారు. కందుకూరు ప్రాంతానికి చెందిన వారు బెంగళూరు, హైదరా బాద్, చెన్నైలలో ఎక్కువగా స్థిరపడి ఉన్నారు. ఇక దేశంలోని అనేక నగరాలలో కూడా ఈప్రాంత వాసులు స్థిరపడ్డారు. గతంలో వారందరినీ సమీకరించుకుని ఓ బస్సో, ప్రత్యేక వాహనమో ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవటంతో నేతలు టెక్నాలజీని వాడుతున్నారు. వారి ఫోన్‌నెంబర్లు తీసుకోవటం, వారితో నేరుగా మాట్లాడడం చేస్తున్నారు. ఓటేసేందుకు సుముఖత వ్యక్తంచేసేవారికి రానుపోను ఛార్జీలు కూడా ఫోన్‌పే, గూగుల్‌పే, అకౌంట్ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇందుకోసం పార్టీ కార్యాలయాల్లో టెక్నాలజీ తెలిసిన యువతను ప్రత్యేకంగా నియమించుకున్నారు. ఎన్నికల రోజు బస్సులు, ఇతర వాహనాలు దొరికే పరిస్థితి ఉండదని, ముందస్తు ప్రణాళిక లేకుంటే రైళ్లు, బస్సుల్లో కూడా టికెట్లు దొరికే పరిస్థితి ఉండదని గుర్తించి ముందస్తుగానే డబ్బు పంపుతున్నారు. మీ ఏర్పాట్లు మీరు చేసుకోవాలని వలసఓటర్లకు సూచిస్తున్నారు.

● తెలంగాణపై ప్రత్యేక దృష్టి

తెలంగాణలో స్థిరపడిన వలస ఓటర్లపై ఇరుపార్టీల నేతలు ప్రత్యేక దృష్టి సారించారు. మే 13న రాష్ట్రంతో పాటు తెలంగాణలోనూ ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ, ఇక్కడ ఓటు ఉన్నవారు ఇక్కడ ఓటుకు రాకపోవచ్చన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్కడ కేవలం పార్లమెంటు ఎన్నికలే అయినా ఓటుకు నోటు వ్యవహారం దండిగానే జరుగుతున్నందున ఇంత ప్రయాస పడి ఇక్కడికి వచ్చి ఓటు వేసేందుకు ఆసక్తి చూపరేమోనని అనుమానిస్తున్న నేతలు వారితో ప్రత్యేకంగా మాట్లాడుతు న్నారు. ఆంధ్రాలో అసెంబ్లీ ఎన్నికలు అయినందున మీరు తప్పకుండా రావాలని అభ్యర్థిస్తున్నారు. అలాంటివారికి అదనంగా కొంతమొత్తం చెల్లించేందుకైనా సిద్ధపడుతున్నారు.

- కందుకూరు



ముఖచిత్రం



ఉద్యమాల పురిటిగడ్డ కావలి

కావలి, మే 4 : చరిత్రలో కావలి నియోజకవర్గానికి ఓ విశిష్టస్థానం ఉంది. పట్టణంలో జవహర్ భారతి (జేబీ) కళాశాల ఏర్పాటుతో విద్యా కేంద్రంగా పేరొందింది. జేబీలో విద్యను అభ్యసించిన వారిలో అనేకమంది మేధావులు ఉన్నారు. ఇక్కడ చదివిన వారు అనేక ప్రాంతాల్లో ఉన్నతస్థాయిలో ఉన్నారు. ప్రజాసంఘాలు, కమ్యూనిస్టు పార్టీ లాంటి వామపక్షభావాలు ఉన్నవారు కూడా కావలిలో ఎక్కువే. ఇక్కడ చైతన్యవంతులు ఎక్కువగా ఉండటంతో ఉద్యమాలకు పురిటిగడ్డగా పేరొందింది. ఎలాంటి ఉద్యమాలైనా తొలుత కావలిలోనే ప్రారంభమవుతాయి. సారా ఉద్యమం కూడా తొలుత కావలి నియోజకవర్గ పరిధి దూబగుంటలోనే పుట్టింది. సారా ఉద్యమం ద్వారా దూబగుంట రోశమ్మ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ ఉద్య మంతో దేశవ్యాప్తంగా కావలికి గుర్తింపు వచ్చింది. అలాగే వస్త్రవ్యాపారంలో రెండో ముంబాయిగా కావలి గుర్తింపు పొందింది. తద్వారా ఎంతోమందికి ఉపాధి కలిగింది. ఇన్ని ప్రత్యేక తలు ఉన్న కావలి రాజకీయాల్లోనూ తనకంటూ ప్రత్యేకతను కలిగిఉంది.

● ఎక్కువసార్లు కాంగ్రెస్‌దే విజయం

కావలి నియోజకవర్గం 1952లో ఏర్పడగా, ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో 6 పర్యాయాలు కాంగ్రెస్, 3 పర్యాయాలు టీడీపీ, 2 పర్యాయాలు ప్రజాపార్టీ, 2 సార్లు వైసీపీ, 2 సార్లు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కలికి యానాదిరెడ్డి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గంలో సహకార శాఖ, దేవదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పటివరకు 10 మంది ఎమ్మెల్యేగా పనిచేయగా, వారిలో కలికి యానాదిరెడ్డికి మాత్రమే మంత్రి పదవి లభించింది. 2009లో నియోజకవర్గ పునర్విభజన జరిగింది.



2009 వరకు కావలి పట్టణం, కావలి రూరల్, జలదంకి, కలిగిరి, కొండాపురం, దగదర్తిలో కొంతభాగం కావలి నియోజకవర్గ పరిధిలో ఉండేవి. 2009లో పునర్విభజన అనంతరం కావలి పట్టణం, కావలి రూరల్, బోగోలు, అల్లూరు, దగదర్తి మండలాలు కావలి నియోజకవర్గ పరిధిలో చేరాయి.

ఇప్పటి వరకు కావలిలో గెలిచిన వారు

సంవత్సరం	గెలిచిన వారు	పార్టీ
1952	బత్తిన రామకృష్ణారెడ్డి	ప్రజాపార్టీ
1955	బత్తిన రామకృష్ణారెడ్డి	ప్రజాపార్టీ
1962	ఎల్లంపల్లి పెంచలయ్య	కాంగ్రెస్
1967	గొట్టిపాటి సుబ్బులునాయుడు	స్వతంత్ర
1972	గొట్టిపాటి కొండపనాయుడు	స్వతంత్ర
1978	కలికి యానాదిరెడ్డి	కాంగ్రెస్
1983	పాతాళపల్లి వెంగళరావు	టీడీపీ
1985	కలికి యానాదిరెడ్డి	కాంగ్రెస్
1989	కలికి యానాదిరెడ్డి	కాంగ్రెస్
1994	కలికి యానాదిరెడ్డి	కాంగ్రెస్
1999	వంటేరు వేణుగోపాల్ రెడ్డి	టీడీపీ
2004	మాగుంట పార్వతమ్మ	కాంగ్రెస్
2009	బీద మస్తాన్‌రావు	టీడీపీ
2014	రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడి	వైసీపీ
2019	రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి	వైసీపీ